# ది బిట్స్



సంపూర్ణ జీవనసారం - విజయాల కూడికల,
వెతల తీసివేతల, స్ఫూర్తి భావాల సుమహారం

శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి

# THE BITS

## A Bit about "**THE BITS**"

పదార్థ స్థూల సూక్ష్మత కేంద్ర స్థానాలలో విశ్వశక్తి చేతనం చలనం/ప్రాణం రూపంలో నిండి వున్నట్లుగానే - భాషా సాహిత్య వ్యక్తీకరణలో సవ్యత- సత్యత - సంస్కృతి - సంస్కారం వాస్తవికత రూపంలో సంలీనమై వుండాలి.

భావ వ్యక్తతకు భాషలెన్నో వున్నట్లే, వాటి రచనా వ్యాసంగ విన్యాస విధానాలు పలురీతులుగా ప్రభవిస్తూ ఉంటాయి. అయినా వ్యక్తతలో విషయ ప్రాధాన్యత, భావ శుద్ధి ముఖ్యం. అందుకే రచనా ప్రక్రియలో ఒకటిగా - సంక్షిప్తాల ప్రమాణం కంటే కొంచెం ఎక్కువగా - పేజి మేటర్ కంటె ఎంతో కొంత తక్కువగా 'ది బిట్స్' వ్రాయడం జరిగింది; విషయ క్లుప్తతలో!

Pertaining to literature, the word bit may either be a little précis of a narration or the gist of a page matter. It may also be the little comprehension of a passage. Generally the worth or the value of something else does not depend on its stuff only. The quality with a little quantity is more effective than that of a large quantity with little quality.

It would be pleased with your commendable criticism bearing no bias.

- ***Sri Sri Sri Guru Viswa Sphoorthi***

# THE BITS

పురాణపండ రంగనాథ్

భావానికి, దేశ, కాలాల అవధులు, పరిమితులు లేవు. అవి సార్వ కాలీనం, సార్వ దేశీకర, సార్వ జనీనం. ఈ మూడు లక్షణాలు ఉన్న మహోన్నత భావాలు చెప్పగలవారు గురువులు మాత్రమే. **‘జీవిత స్ఫూర్తి’, ‘ది వ్యూస్’, ‘ది చాట్’** పుస్తకాల ద్వారా అనన్య సామాన్యమైన భావాలను పాఠకలోకానికి ముఖ్యంగా జిజ్ఞాసువులకు, సాధకులకు అందించిన ‘శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి’ వారు తాజాగా పంచి పెడుతున్న ఆలోచనా శకలాల సమాహారం ఈ **‘ది బిట్స్’** పుస్తకం.

* * * * *

పిపీలికాది బ్రహ్మపర్యంతం విస్తరించిన చరాచర సృష్టిలో మానవుడు ఒక్కడే సంకల్ప వికల్పాలు గల జీవి. అంతే కాదు విచక్షణా శక్తి ఉన్న విలక్షణ ప్రాణి అతడు. అందుకే ‘మనిషిని నిర్మించుకొన్న తర్వాత సృష్టి పరిణామం అతడిని చూచి విస్తుపోతుంది’ అనే నానుడి వచ్చింది. మనిషి తర్వాత ఏ జీవిని కల్పించి వదలాలనే ఆలోచనలోనే యిన్ని లక్షల సంవత్సరములు గడిచిపోయినా పరిణామం మానవాతీతుడైన మరో ప్రాణిని కల్పించలేకపోయింది అంటారు పరిణామవేత్తలు. ఇది నిజం !

* * * * *

దేవ, దానవ తత్వాలకు కూడలి, మనిషి. తలచుకొంటే మనిషి దేవ లక్షణాలు పొందగలడు. విపర్యయ ఆలోచనలు చేసి రాక్షసుడు కాగలడు. అతడిలో రాక్షస, అతిలోక విపరీత భావాలు పేరుకొనకుండ మంచి ఆలోచనలు క్రమశిక్షణ, ఉన్నత విలువల గురించి స్ఫురణ కలిగించే పరశువేది స్వభావం గల అక్షర శకలాలు ఈ ‘ది బిట్స్’ లో చదవండి.

* * * * *

# THE BITS

‘ఆత్మ’ ఉనికిపై మీమాంస నుంచి ‘ఆకలి’ విస్తృత విచిత్ర స్వభావం వరకు 157 ఖండికలుగా సాగిన ఈ ఆలోచన ప్రవచన శకలాలు నిత్యం మన అనుభవంలోనివే. అప్పుడప్పుడయినా మనకు స్ఫురించేవే. అయితే మనం దానిని గురించి పట్టించుకోము. భావ శకలాల్ని అక్షర స్ఫటికంగా మనకు అందించిన శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి ఉపదేశ సారం మనలో నిద్రాణంగా ఉన్న చైతన్య శక్తిని ఉద్దీపింపచేస్తుంది, అంతర్ముఖుల్ని చేస్తుంది, అన్వేషణాపరుల్ని అనుభవ, అనుభూతి పధగాములుగా నిర్దేశిస్తుంది. మనలోని మూర్ఖత్వాన్ని విరిచేస్తుంది. మూఢ నమ్మకాలపై వేటు వేస్తుంది. మనస్సుకు అయస్కాంత తత్వాన్ని అలుముతుంది. పేరుకు ‘ది బిట్స్’, కాని వీటి పరిధి, ప్రభావం చాలా పెద్దది, తీవ్రమైనది, నిశితమైనది.

* * * * *

శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి గురించి, వేరుగా చెప్పవలసిన పనిలేదు. జిజ్ఞాసువులకు ఆయన సుపరిచితులు. ఆలోచనా పరులకు ఆయన ఒక సూటి ప్రశ్న. ఆయన గ్రంధాలు ఉపదేశాలు, వేటిని స్పర్శించినా ఒక విలక్షణ భావ నిశితి మెదడును పెళ్ళగిస్తుంది. ఆలోచనను నిలబెడుతుంది, మరింత అన్వేషణకు, సాధనకు ప్రేరేపిస్తుంది. ఆలోచించండి ! చదవండి !

అధాతో జ్ఞాన జిజ్ఞాసా !

అధాతో సత్య జిజ్ఞాసా !

పురాణపండ రంగనాథ్

రచయిత - జర్నలిస్టు

THE BITS

వోలేటి పార్వతీశం

# దీపం చిన్నదే, కానీ . . . ?

ప్రతి వ్యక్తికి, రెండు రకాల గుణాలను ప్రసాదించిన, ఈ ప్రకృతి వైచిత్రి మనకు విచిత్రంగా అనిపిస్తుంది. గోచరించే వస్తువులు కోసం లోచనాలు, దృగ్గోచరమైన విషయాల కోసం ఆలోచనలు ప్రసాదించిన ఆ భగవంతుడు నిజంగా చాలా గొప్పవాడు.

భౌతికంగా ఉన్న మన కంటికి, దృష్టి అంటూ ఉంటే, కళ్ళ ముందు కనిపించే అనేకమైన విషయాలను, విశేషాలను మనం దర్శించవచ్చు. కానీ ఆ రకమైన దర్శనం మనకి పదార్ధ జ్ఞానాన్ని కలిగిస్తుందే తప్ప, పరమార్ధ జ్ఞానాన్ని కలిగించలేదు. అందుకే మనిషికి లోచనాలతో పాటు, ఆలోచనలు అవసరం. అంటారు. ఇదే మాటను మనం స్వేచ్ఛానువాదం చేసుకొంటే, 'చూపు వరం - చూడటం కళ' అని మనం అన్వయార్ధం చెప్పకొందాం. అంటే మనిషి చూడగలిగే విధానాన్ని అలవరచుకోవాలి. ఈ విధానం భౌతికమైనది కాదు, మానసికమైనది. అందుకే అంటుంటారు 'దృష్టి ఒక్కటే దృక్పథాన్ని ఏర్పరచలేదు' అని. సృష్టి పట్ల మనిషికి కలిగే అవగాహనే దానిని ఏర్పరుస్తుంది.

మనిషి అవగాహనను, ఆలోచనలను ఉన్నత స్థితికి చేర్చే సోపానాలే గురువు చేసే బోధలు. సమాజాన్ని ఉన్నత స్థితికి చేర్చే సోపాన నిర్మాణమే ఏ సద్గురువుకైనా పరమ లక్ష్యం. ఆ లక్ష్యంలో భాగంగానే శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు అందించిన ఆలోచనా

# THE BITS

లోచనాల సంపుటి 'ది బిట్స్', సంక్షిప్తత ప్రాతిపదికగా ఈ 'ది బిట్స్' పరిమాణాన్ని మాత్రం కొలుస్తాయి. సంక్లిష్టతను వివరించడంలో మాత్రం ఇవి ప్రమాణాలుగా నిలుస్తాయి. ఇవి ఏర్చి, కూర్చి మాటల్ని పేర్చుకొన్న 'బిట్స్' మాత్రం కాదు. మనిషి ఆలోచనలకు ప్రేరణ కలిగించే 'హిట్స్'. ఒక్కొక్క బిట్టు, మనిషి ఆలోచనపై కొట్టే ఒక్కొక్క హిట్టు, సరిక్రొత్త అవగాహనా వైశిష్ట్యానికి ఒక్కొక్క మెట్టు.

ఈ సంపుటి లోని ప్రతి బిట్, ఒక క్రొత్త అవగాహనకు తెరతీస్తుంది.'నేను చెప్పే మాటలకు, చేసే చర్యలకు, నేనే విమర్శకుడ్ని, సాధ్యమైనంతవరకు, మరొకరికి అవకాశం రానీయను' అని అంటారు ఒక చోట గురూజీ. నిజానికి ఈ మాటలు ప్రతి వ్యక్తికి ప్రాత:స్మరణీయాలు, ప్రతి నిత్యం ఆచరణీయాలు. 'పోటెత్తిన పొటెన్సీ - పోగయిన కరెన్సీ, మనసును, శరీరాన్ని వాహనంగా మార్చుకొంటాయి' అని, శారీరకమైన ఆసక్తి, మానసికమైన కోరికల సంగమ స్థితి కామకేళి గురించి, రెండు మాటల్లో అపూర్వంగా ఆవిష్కరించారు.

'అవసరాల నియంత్రణలో, అలవాట్లు ఒదిగి ఉండాలి. అప్పుడే వ్యక్తికి వేదన తగ్గుతుంది. విచక్షణ పెరుగుతుంది' ఎంతటి జీవిత సత్యం ఇది. లౌకిక ప్రపంచంలో అవసరాల సాలెగూట్లో కొట్టుమిట్టాడే మనిషి ఈ మాటల్ని పాటించగలిగితే; అతడు అచ్చంగా మహనీయుడవుతాడు, మాననీయుడవుతాడు.

'బుద్ధికి, మనసుకు గల సంబంధం ఏమిటోగాని, ఈ రెండూ తోడు దొంగల్లా వ్యవహరిస్తాయి. అనుకూలంగా ఉంటే తమ తెలివంటాయి, ప్రతికూలమైతే, పొరపాటో, గ్రహపాటో అని

తప్పించుకొంటాయి'. అమృత బిందువులాంటి జీవిత సత్యం ఇది. నిజానికి ఈ సత్యం మనకి తెలిసినట్టే ఉంటుంది. ఈ సత్యాన్ని ఆకళింపు చేసుకోగలిగితే, ఎంతటి మానసిక ప్రశాంతత. సామాన్యుడైన వ్యక్తి కూడా, ధీమాన్యుడై వెలుగుతాడు.

ఇలా వైలక్షణం కలిగిన ఎన్నో ఆలోచనల్ని, ఒక్కచోట చేర్చి సంపుటిగా పేర్చి అందించారు శ్రీ విశ్వస్ఫూర్తి గురూజీ. ఈ గ్రంథంలో ప్రవేశించడానికి, ఏ మనిషికీ పాండిత్యం, కవిత్వంలాంటి అర్హతా పత్రాలు అక్కరలేదు. చదివినది ఆకళింపు చేసుకొనే గుణం ఉంటే చాలు, అతనికి తన సంక్లిష్ట జీవన విధానంలో ప్రస్థాన మార్గం దొరుకుతుంది.

శ్రీ విశ్వస్ఫూర్తి గురూజీ అందిస్తున్న ఈ పుస్తకం, సాటి మానవాళికి అందిస్తున్న జ్ఞాన జ్యోతుల మందసం.

పరిమాణంలో చిన్నవైన ఈ జ్యోతులు. ప్రమాణాలను ఆవిష్కరించడంలో బృహదాకృతులు.

వోలేటి పార్వతీశం

దూరదర్శన్,

విజయవాడ

THE BITS

# మా మనవి

‘ది బిట్స్’ లోని బిట్స్ ఎంతో నిశితమైనవి, ఆలోచిస్తే వాటి పరిధి, ప్రభావం అనంతం, నిశితం. అలాంటి బిట్స్‌ను, ఎన్నో భౌతిక, ప్రతికూల పరిస్థితులలో ఉండి కూడా, అడిగినంతనే, కేవలం మూడు రోజుల వ్యవధిలో విరచించి, మాకు ఈ అమూల్య భావ మాలను ముద్రించే అవకాశాన్ని కలిగించి, ధన్యుల్ని గావించిన శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారికి మా శత సహస్ర వినమ్ర నమస్సులు.

అందమైన ముఖానికి సైతం తగు మోతాదులో మేకప్ అందాన్ని ఇనుమడింప చేస్తుంది. అలాగే ఎంతో భావగర్భితమైన బిట్స్‌కు చివరలో శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు ప్రవచించిన స్ఫూర్తి సంక్షిప్తాలలోని కొటేషన్స్‌ను భావోచితంగా మీ ముందుంచినాము. అందుకు అనుమతించిన సైన్సు యూనివర్స్ అధినేత శ్రీ సంక్రాంతి రాజేంద్ర గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు.

మంచి ఆలోచనలు, ఉన్నత విలువలు గురించి స్ఫురణ కలిగించే పరశువేది స్వభావం కల అక్షర శకలాలుగా ‘ది బిట్స్’ను ఆవిష్కరించిన శ్రీ పురాణపండ రంగనాథ్ గారికి మరియు ‘ది బిట్స్‘ ఏర్చి, కూర్చి మాటల్ని పేర్చుకొన్న ‘బిట్స్‘ మాత్రమే కాదు, మనిషి ఆలోచనలకు ప్రేరణ కలిగించే ‘హిట్స్’ గా భాష్యించిన శ్రీ వోలేటి పార్వతీశం గారికి. అలాగే పుస్తక ప్రచురణలో తన సలహా, సహకారాల్ని అందించిన మిత్రుడు శ్రీ సాయి ప్రసాద్ ఆల్వా గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు.

స్ఫూర్తి పబ్లికేషన్స్, విజయవాడ

# THE BITS

## 1

ఆత్మ, ఉంది/లేదు; అలాగే, దేవుడిని గురించి, వాద ప్రతివాదాల కంటె, ఆ పవిత్రతను, ప్రత్యేకతను, మనసుకు మార్చి, జీవిత విధానాన్ని, మంచిగ వుంచుకోవడం, మనిషికి, ఎంతో వుపయోగం. విషయ సేకరణ, విజ్ఞానార్జన, వుత్తమ లక్షణమే అయినా, దాన్ని కేవలం, తర్కతంటాలకే, అంటు కట్టడం ద్వారా, మేలు కంటే, కీడే అధికం. లౌకిక అనుభవంతో కేవలం వస్తువును అమ్మగలగడమే, వ్యాపారి లక్ష్యం కారాదు. తద్వారా పొందిన 'లాభం' ముఖ్యం. అలాగే, జీవించడం ఒక్కటే, మనిషికి ధ్యేయం కాదు; అది ఎలాగైనా, జరగక తప్పదు. జీవి ప్రాధమిక అవసరం కూడా అది! అయితే, అనుకరణ అలవాట్లతో, ఆలోచన, మేధస్సు, కలిగిన మానవజీవితం, ఏదో ఒక ప్రత్యేకతను సాధించుకోవాలి. అప్పుడే, మానవ జన్మ, సార్ధకమవుతుంది.

'పుట్టాం – ఎందుకో తెలియదు
అయినా బ్రతకాలి మరి,
జీవితం . . . దు:ఖం,
కారాదు దాని లక్ష్యం'

## THE BITS
2

భగవంతుని ఉనికిని, పూజించినా, ప్రశ్నించినా, కలిగే ఫలితం, 'ఊహో'జనితమే! అంతకంటె, మనిషి వునికిని, గుర్తించి, దానికి ఒక ప్రత్యేకతను ఆరోపించి, దానిని ఋజువు చేయడానికి, జీవిత కాలాన్ని, శక్తి సామర్థ్యాలను, వినియోగిస్తే, వ్యక్తిగతంగా, మనిషికి, అలాగే సమాజానికి, శాంతి, శ్రేయస్సులు లభిస్తాయి. కార్యనిర్వహణకు, శరీరం; మనసు, సాధనాలు కనుక వాటిని సక్రమ మార్గంలో, పూర్తి సద్వినియోగం చేయడం మనిషి 'ధర్మం'!

'ఊహల్లో దేవుడిని – దేవురించే కంటే
ఆచార అలవాటుగా – మోహరింపు కంటే
మానవ కర్తవ్యానికి – కర్తగా మారి
మానవ విలువలకు – ధర్మకర్త అని అనుకొంటే
దివ్యత్వ సత్యం – మానవత్వ అగత్యం
అవుతుంది అవగతం . . .'

‘తోటి మనిషి, తప్పు చేస్తుంటె, తానుగా చేయవలసింది ఏమి? సాటివారిగా, తమ బాధ్యత ఏమిటి?’, అని ప్రతిమనిషి తనకు తాను ప్రశ్నించుకుంటె, వచ్చే సమాధానం, చాలా విధాలుగ వుంటుంది.

ఏ విషయంలోనైనా, తాను చేయవలసినది ఏమిటి, అని అనుకోవడంతోపాటు, తాను చేయగలిగింది ఏమిటి, అని కూడ, ప్రశ్నించుకుని, పరిశీలించుకోవడం, ఉభయతారకం. అతిగా స్పందించిన, వాస్తవం, మంచితనం, ఒక్కోసారి, విపరీతంగా, ప్రతిస్పందించి, ప్రతీప ఫలితాన్నిస్తుంది.

‘నిజాన్నైనా – నిత్యం చెబుతుంటే
వాస్తవమైనా – పదే పదే అంటుంటే
అవుతుంది అలవాటు – వినటం, వదిలేయటం
మారుతుంది మంచి మాటైనా
ఊసుపోక ఊతపదము’

ప్రాణ వాయువు ఒక్కటే, ప్రాణాధారం కాదు; దానితో పాటు, నీరు, ఆహారం, ఆరోగ్యం (ఆయువు), ఇవి కూడ అవసరమే! అత్యవసరం కూడా! మనిషితో సహా, ప్రతిజీవికి, ఆకలి, నిద్ర, కోరిక, పునరుత్పత్తి, యివి, జీవిత గమనంలో, తప్పనిసరిగా వుండాలి; వుంటాయి.

అయితే, వాటితోపాటే, మనిషికి, మరో ప్రత్యేకమైనది, అతిముఖ్యమైనది, కూడ వుండాలి; అదే, ఉహాజ్ఞానం, విచక్షణాజ్ఞానం, వాస్తవజ్ఞానం; మానవత్వం.

'మదన తాపం మామూలే – జీవులకు
అదుపులోనే ఉంది – మానవ ప్రత్యేకత
మనిషికి అవసరం – గాలీ, నీరు, ఆహారం
మనసుకు కావాలి – తెలివి, జ్ఞానం, ధ్యానం'

మానవ జన్మ, ఉత్తమం; ఉత్తమోత్తమని అనుకున్నప్పుడు, దాని, జీవిత కాలాన్ని, వృధా చేయడం, క్షమించరాని తప్పు అవుతుంది. దాని ఫలితం, వ్యక్తిగతమైనా, దాని ప్రభావం, ఆ వ్యక్తికే పరిమితం కాదు; అది, ఆ వ్యక్తి పేర, అనేక అనవసర ఫలితాలకు, కారణం కావచ్చు.

నిన్నటిని, 'నేడు', అనుకోవడం, ఎంత పొరపాటో, నేటిని, రేపనుకోవడమూ, అంతే రాంగ్! ఈ 'అనుకోవడం', అలవాటుగ మారితే, ఆ జీవిత కాలం, అన్ని జీవుల మాదిరిగ, కేవలం, బ్రతకడానికే, పనికొస్తుంది. మనిషి ప్రత్యేకత ఏమి?

'పుట్టుక కొందరికే తెలిసినా
జీవితం ఎందరికో తెలిసే విధంగా
ప్రత్యేకత కలిగి ఉండాలి'

## THE BITS
## 6

తప్పు-పాపం, ఒకటి కాదు. పొరపాటు-నేరం, ఒకటే, కాదు గదా! తప్పు-నేరం, అనేక స్వరూప స్వభావాలతో, జరుగుతూ వుంటాయి.

తప్పు/నేరం, మనసుకులోబడి, శరీరం చేసే దోషం. దానికి 'శిక్ష', ఏదో రూపంలో, ఎంతో కొంత వుంటుంది. ఆ మేరకు, దానిని అనుభవించడంతో, అది పూర్తయినట్లుగనే, భావించవచ్చు. అయితే, 'పాపం' ఆధ్యాత్మిక అధ్యాయానికి, సంబంధించిన, మానసిక ప్రేరణ. వేదన, క్షోభ, పశ్చాత్తాపం, వగైరాలతో, మనస్సు పాప విముక్తిని పొందవచ్చు.

'మిస్టేక్ సర్దుకోవటమే
మెజెస్టిక్‌గా ఉంటుంది'

## THE BITS

7

శరీర నిత్య నిర్వహణకు, అవసరమైన 'సరఫరా'లు అందుతున్నంత కాలం, దాని అవసరాలు, క్రమమైన రీతిలో తీరుతున్నంత కాలం, మనిషికి, మామూలుగ, జీవితం, హాయిగనే వుంటుంది. శరీరమూ, మనసు, సక్రమ రీతిలో సహకరించుకుంటూ వుంటె, జీవితంలో 'శాంతి'ని పొందవచ్చు.

అనంతవిశ్వంలో, 'మిల్కీవే' పేరుగల, గెలాక్సీలో, సూర్యుడు, ఒక నక్షత్రం మాత్రమే! అయినా, అది ఆకాశంలో మెరిసే, నక్షత్రాలలో ఒకటి కాదు సుమా! సౌర కుటుంబంలో, గ్రహాలకు నాయకత్వం వహించిన, కారణంగా, దాని ప్రభావం, గ్రహాలపై తప్పనిసరిగా వుంటుంది. అది సహజం కూడా! మరి, గ్రహాల ప్రభావం.........?

'సుదూర గ్రహాలు శాసిస్తుంటే - మనిషిని
పుట్టించిన భూగోళం చూపదా - ప్రభావం'

'గాలికి పోయేం పేలపిండి, కృష్ణార్పణ', మన్నట్లుగా, మరణానంతర, ఊహాజనిత, భోగానికి, ఉన్నతికి, వాస్తవ శరీర జీవితాన్ని బుద్ధి పూర్వకంగా, బలి చేస్తూ, మానసిక బానిసలుగా, మారిపోయేకంటె, నిత్యజీవితానికి, జీవనానికి, జన్మను, సార్ధకం చేసుకోవడం, తెలివైనపని,

ఉన్నదానితోనే, వున్నతిని పొందే కృషిని, చేయడం, వస్తు వాస్తవికతను, విశ్వసత్యానికి, ఋజువు చేయడం, మనిషి ధర్మం...... వాస్తవాన్ని, ఊహకు బలివ్వడం, అజ్ఞానమే! సత్యాన్ని గుర్తించడమే 'జ్ఞాని' ధర్మం కదా!

'భుక్తి లేని వారికి – ముక్తి దేని కోసం
భక్తి నిండిన వారికి – భయం దేని కోసం
విరక్తి కలవారికి – తీర్ధ యాత్ర దేని కోసం
ప్రేమిస్తే పవిత్రతను – కాంక్షిస్తే క్రమశిక్షణను
శ్రమశక్తితో సాధ్యమే – జీవిత సార్ధకత'

# THE BITS
## 9

జీవికి జన్మనిచ్చేది ‘అమ్మ’! అంటే స్త్రీ/ఆడ. ప్రకృతి-పురుషుడు, కలయిక, సృష్టి కాదు, దాని కార్యనిర్వహణా కాదు; అది కేవలం, పునరుత్పత్తికి, మానసిక, శారీరక ‘చర్య’ మాత్రమే! స్త్రీ-పురుష (ఆడ-మగ) ఉత్పత్తికి, పూర్వస్థితే ‘**సృష్టి**’! (?)........ దరిమిలా జరిగేదంతా, కేవలం, పునరుత్పత్తి చర్య మాత్రమే!

స్త్రీ-పురుష (ఆడ-మగ)లలో, ఒకరు ‘కారణం’, మరోకరు ‘కార్యం’ అవుతారు, కర్మకి! ఎవరు దేనికి, అనేది, తాత్విక మీమాంస!.... గజిబిజిగా వుందా? అది అంతే మరి, వేదాంత వ్యవహారం గదా! చీకటి వెలుగు, ఎంత సహజమో, తెలియడం-తెలియక పోవడం కూడా, అంతే మరి!

ప్రకృతి ద్వైతం. సహజత్వం, దాని లక్షణం; దాని వికారమూ, అంతే మరి! ద్వైత బాహ్య స్వరూపాలు, ప్రయోజనాలు, వేరు వేరుగ కన్పించినా, అన్పించినా, అలా అనుభవంలోకి వచ్చినా, వాటి ‘మూలం’ మాత్రం, అద్వైతమే! ద్వైత, అద్వైతాలు, పరస్పర ఆధారాలు; అయితే, పరిణామ ప్రక్రియలో; ఏది దేనికి కారణం, అనేది, తాత్విక పరిశీలనకు, సంబంధించిందే! ఇది, మరో గజిబిజి.

# THE BITS
10

శరీరం, జడపదార్ధమే! దానిలోని 'జీవశక్తి'తో, అది బ్రతుకుతోంది. ఆ జీవశక్తి, దాన్ని వదిలినప్పుడు, అది చలనరహితమై, 'శవం'గా, భావించబడుతుంది. కనుక, శరీర 'పదార్ధం', జీవ 'శక్తి'కి, ఒక పరికరం లేదా మీడియమ్, మాత్రమే!

అలాగే, శరీర (పదార్ధ) రహితమైన, 'జీవం' కూడ, తన వునికిని, కాపాడుకోలేదు. జీవం లేని శరీరం, శవమైనట్లే, శరీరంలేని జీవం కూడ, **దిక్కు**లేనిదై, స్థానం లేనిదై, తన ఉనికిని, పోగొట్టుకోక తప్పదు. జీవానికి, భౌతిక గుర్తింపు నిచ్చేది, పదార్ధనిర్మిత శరీరమేగదా! కాదామరి?

'నీటి మీద రాతలు నిజమే అయినా నిలవవు
ఇసుక మీద జాడలు ఏమైనా ఆగవు
నిజానికైనా కావాలి కొంతయినా ఆధారం
పదార్ధానికి యదార్ధానికి పట్టి ఉంచేదేదో
కావాలి ఆధారం'

జన్మించడం, జీవించడం, అనుభవ సత్యం లేదా వాస్తవ విషయం! అయితే మరణానంతర వునికికి, సంబంధించిన భావం, కేవలం, మనిషి ఊహ మాత్రమే! అనుభవ నిరూపణకై, దానికి అవకాశం లేదు.

ఊహకు, నమ్మకం తోడైతే, అది మతం పేరుతో, దేవుడు ఆధారంగ ఆధ్యాత్మికంగా ముద్రపడుతుంది. ఇది, మనిషి జన్మతో, ప్రారంభమై, జన్మాంతం వుంటుంది; శవయాత్రతోనైనా అది పూర్తి కాదేమో మరి!

మతాన్ని నమ్మడం, నమ్మకపోవడం, లేదా, తనకి యిష్టమైన దాన్నే, ఎన్నుకునే స్వేచ్ఛ, మనసుకు వుంటె, జన్మే, ఆ హక్కును, హరించకుంటే, మనిషి జీవిత, జీవన విధానం, మరోవిధంగా వుంటుందేమో!

‘మతమంటే సమ్మతి’ అనుకొంటే మనం
ఉంది మనిషికి మతం – ఎప్పుడూ ఏదో ఒకటి
మనిషి మనసే మూలం – మత స్వరూప వికారానికి
తెలియాలి మనిషికి – మత హృదయం ఒకటేనని
మనిషి హృదయంలో అది – మమేకం కావాలని’

# THE BITS
12

నేను చెప్పే మాటలకు, చేసే చర్యలకు, నేనే విమర్శకుణ్ణి! సాధ్యమైనంతవరకు, మరొకరికి, ఆ అవకాశం రానీయను. ఆత్మ పరిశీలనను, అలవాటు చేసుకోవడం, యీ విధానానికి, చాలా వరకు, వుపయోగంగా వుంటుంది.

'ఆత్మ', అనడంలో, నా అవగహానలో, వేదాంతులు చెప్పే, పరమాత్మ అంశ, **సోల్** (Soul) కాదు; కేవలం, సెల్ఫ్ (Self) మాత్రమే! జీవితానికి, యిదే మరింత వుపయోగం. ఆత్మ పరిశీలనకు ఆత్మవిశ్వాసం, కార్యనిర్వహణ పద్ధతికి, చాలా వుపకారి. '**అతి**', అభివృద్ధికి, అవరోధమవుతుంది; 'అహం'భావాన్ని, అధికతరం, చేస్తుంది.

'జీవిత ప్రగతికి – కావాలి జాగృతి
పోగొడుతుంది మతి – అతి'

ప్రకృతి, అనుమతిచ్చినంత వరకు, అనుకూలించనంత వరకు, 'హాయి'గ బ్రతకడం, ప్రతిజీవికి, సహజం. మనిషి కూడ, జీవే కనుక, యిందుకు, మినహాయింపు కాదు.

అయితే, ఆలోచనతో, 'మార్పు'ను, ఆచరణలోకి తేగలిగిన తెగువ, అవకాశం, కేవలం, మనిషికి మాత్రమే, వున్నాయి కనుక, అందుకు వుపయోగపడే, వివేకం, వివేచన, ప్రకృతి విరుద్ధం, కారాదు. అనుకూల పోరాటంతోనే, అనుకున్నది సాధించే ప్రయత్నం, పట్టుదల, మనిషికి మరింత సమర్ధతను తెస్తుంది; శక్తిని యిస్తుంది.

'పోరాటానికి ఆరాటం కంటే
అర్హత – ఆధారం – అవకాశముండాలి'

# THE BITS

14

'రాజసం', జీవనాడిగ గల, రాచరికం, రాజకీయమైంది. నైతిక పతనంతో అది, 'రాజీ' కీయమైంది; స్వార్థంతో, అవినీతితో, షరీకై, వ్యాపారమైంది; ప్రజాధనాన్ని దొంగిలించడం ద్వారా, అది దోపిడీదారయింది. రౌడీల, దాదాల రక్షణలో, వంచన వారసత్వంతో, నిశ్చింతగా అది బ్రతుకు సాగిస్తోంది, రాజ లాంఛనాలతో, దర్బారు మర్యాదలతో (రాచరిక మద్దతు, నా భావం కాదు సుమా!)

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం, ప్రజాసేవ, త్యాగం, వగైరా వగైరాలు, దేవతావస్త్రాల మేలి ముసుగులతో, ప్రజాపాలన జరిగి పోతోంది; నంజుడు, గుంజుడు మంజూరులతో, కుబేర సంతానంతో, కబేళా, భేతాళా 'మంది'తో, తాటకి గుంపుతో, మానవత్వ వేటగాళ్ల మూకలతో, దేదీప్యంగా విరాజిల్లుతోంది, ప్రజాస్వామ్యం, దాని పాలన, అర్ధశతాబ్ద స్వతంత్ర భారత్‌లో!

'పార్టీ రాజకీయమంటే – డర్టీ నాటకీయం
భారత ప్రజాస్వామ్యంలో
ప్రజలంటే ఓట్లు – నోట్లు – పాట్లు
పాలకులంటే సీట్లు – నోట్లు'

## THE BITS

## 15

ఆకాశం వైపు చూపి, అంతా అక్కడే వుంది; అదే మనిషికి శరణ్యం; అని బోధించే కంటె, నేలవైపు చూపించి, 'యిందులో ఏముందో పరిశోధించు, పరిశీలించు, ప్రయత్నించు' అని చెప్పడం, ఒప్పించడం, అందుకు కార్యోన్ముఖులను చేయడం, మనిషికి ఎక్కువ మేలు కలుగుతుంది.

శరీరం లేని స్థితిలో, ఎందులోనో, సర్వం వుందని వూరించి, వూహలతో విహరింపజేయడం, కంటె, సశరీరంతోనే, సాధించవలసింది చాల వుందని, ఉత్తేజ పరచి, కర్మయోగానికి, కార్యశీలురుగా చేసి, మనిషికి, వాస్తవంలో బ్రతికే అవకాశాన్ని కలిగించడం, మేలుకరం.

'బ్రతుకు మెతుకు – వాస్తవం
మనిషి మనసు – వాస్తవం
సమస్తమూ మాయ – కానే కాదు
వాస్తవం తెలిసి – సత్యం గ్రహించాలి'

వ్యక్తిగత విమర్శకంటె, విషయ పరిశీలన, దాని పరామర్శ వుత్తమం. అసూయ, ద్వేషం, తనకులేని స్థితి, వ్యక్తిగత విషయానికి, ఎక్కువుగా పని చేస్తాయి. విషయపరిశీలనకు, ముఖ్యంగా, నిష్పక్షతకు అవి అవరోధాలవుతాయి.

విషయపరిశీలనకు, వాస్తవ పరిస్థితిని తెలుసుకోడానికి, విశాల హృదయతత్వం కావాలి. అందుకే, విమర్శ అనేది, కేవలం విషయ పరిశీలనా దృక్పథంతో, నిర్మాణాత్మకంగా వుండాలి. మనసు, వ్యక్తిగత వికార రహితంగా వుండాలి.

ప్రశ్నలో తృష్ణ ఉండాలి – సంస్కారముండాలి
విరసము నిరసన కాదు
విధానంలో నిదానముండాలి
హేతువు సేతువుగా ఉండాలి’

## THE BITS
## 17

ఆలోచన, ఆచరణ, వీటి నిష్పత్తి శాతానికి, దూరం తగ్గిన కొద్దీ, మనసుకు శాంతి, జీవితానికి హాయి/సుఖం లభిస్తాయి. అందుకు భిన్నంగా వాటి మధ్య దూరం పెరిగిన మేరకు, జీవితం దు:ఖం, వేదన, పాలవుతుంది. మనసుకు సంచలనం, సంచారం మరింత పెరిగిపోతాయి.

అవసరం, అవకాశాలను గుర్తించే విధంగా, ఆలోచనలు హద్దుల్లోవుంటె, మనసు శక్తివంతమవుతుంది. జీవితం, సాఫీగా సాగిపోతూ వుంటుంది.

’మనసుకు మూలం – అవసరం
అవసరానికి హేతువు – శరీరం
శరీరానికి ఆధారం – ప్రకృతి
ప్రకృతి వికారమే – ఆలోచన, ఆచరణ
ఆచరణ లేని ఆలోచన – కాలయాపనే’

'మార్పు', పదార్ధ సహజ ధర్మమైనప్పుడు, హెచ్చు తగ్గులు, తరతమ భేదాలు కూడ, సహజమే మరి! ఏకత్వ-భిన్నత్వాలు, ఒక దానికొకటి, సంబంధాన్ని కలిగి వున్నప్పుడు, 'మార్పు' కూడ, సహజ పరిణామమే! అందుచేత, '**సమానత్వం**' అసహజమవుతుంది.

వ్యక్తిగతంగా, సమాజపరంగా, యీ తరతమ భేదాలు తప్పని సరిగదా! కలిమి లేమిలు - ఆర్థిక పరంగానూ, శారీరక, మానసిక, శక్తి సామర్థ్యాల తేడాలు, వ్యక్తిగతంగానూ, మామూలుగ జరిగిపోతూనే వుంటాయి.

సమాజ సహజ పరిణామాలను, వ్యక్తి మనుగడకు సాగే, విధానాలలోనూ గల దూరాన్ని '**కనిష్ఠ-గరిష్ఠ**', స్థితి గతులను నియంత్రించవలసి వుంటుంది ప్రభుత్వం.

'సమానతకు లేదు సాదృశ్యమేదీ
భిన్నత్వంలో ఉంది ఏకత్వ హృదయం
వాస్తవం ఒకటే – వస్తువులెన్నో
దైవత్వం ఒకటే – దేవుళ్ళెందరో'

'హూ ఆర్ యూ? అండ్ వాటార్ యూ?' అని ప్రశ్నిస్తే నేను 'సో అండ్ సో', అనే వివరణే వస్తుంది, సమాధానంగ. అలా కాక, 'నేను' అంటే ఏమిటి? అని, ప్రశ్నిస్తే, 'నేనంటే నేనే'! అనే ఆన్సర్ కూడా రావచ్చు. ప్రశ్న ఎన్నిసార్లు వేసినా, సమాధానం మారదు.

ఇంతకూ, నేను (ఐ) అంటే ఏమిటనే దానికి, మరో ప్రశ్నకి అవకాశం లేని స్థాయిలో, స్పష్టమైన సమాధానం, కష్టమే కావచ్చు. ఇందుకు, వేదాంత పరిభాష సంగతి, అలా వుంచితే, సహజ భాషకు, అనుభవ పరిమితి వుంటుంది. అనుభూతి, భాషకి అతీతం. మౌన భాష, మరికొంత వేరకే! 'అహంబ్రహ్మాస్మి',లో '**నేను**', '**నా**' అనే వాటికి, సమాధానాలు దొరుకుతాయి.

'మనసుకు స్థానం – మెదడయితే
హృదయానికి కేంద్రం – గుండె అయితే
ప్రాణానికి స్థావరం – కణం అనుకొంటే
'నా', 'నేను' కు – నిలయం ఎక్కడ ?'

# THE BITS

20

జీవ కోటికి, 'జాతి' నిర్ణయం, సహజలక్షణమే! మానవ 'జాతి' కూడా, అందుకు భిన్నం కాదు; అతీతం, అంతకన్నా కాదు. జీవపరిణామం, 'జాతి'ని నిర్ధారిస్తే, జీవన విధానాన్ని, సమాజం. లేదా సంఘం, రూపుదిద్దుతూ వుంటాయి. సమాజ స్వరూప స్వభావాలు, లక్షణాలు, అనేక విధాలు కనుక, మానవ 'జాతి', ఒకటే అయినా, జీవన విధానం, తరతమ భేదాలతో, ఏకత్వభిన్నత్వ మార్పిడులతో, వివిధ రీతులుగ వుంటోంది. మనిషితో పోలిస్తే, మిగతా జీవ జాతుల జీవన విధానపు భిన్నత్వం, మరో విధంగా వుంటుంది; బ్రతుకు 'అవసరం'లో, సారూప్యత వున్నప్పటికీ!

అయితే సమాజ/సంఘు (వ్యవస్థ) స్వరూప స్వభావాలను వాటి 'గతి'ని, నిర్ధారించగల ప్రభావం, ఎవరికుంటుందో, దాని స్థితి, పురోగతి, అలాగే వుంటాయి సుమా!

'జిజ్ఞాసే, జ్ఞానానికి – అజ్ఞాత గురువు'

చదువెందుకంటె-జ్ఞానార్జనకు.....................
చదువుకోవడం ఎందుకంటె.......................!

వచ్చే సమాధానం, ఒకే తీరులో వుండదు. కాలమాన పరిస్థితులను బట్టి, వ్యక్తి ఆలోచన, అవసరాలను అనుసరించి, ఆశించే ప్రయోజనం ఆధారంగా, సమాధానాలు, చాల విధాలుగ వుంటాయి. ఏమైనా, 'బ్రతుకు తెరువు కోసం', అనేది, అతి ముఖ్యమైన ప్రయోజనం. ఆర్జన, అంతస్థ, అధికారం, వగైరాలు ఆ తరువాత ప్రయోజనా క్రమము మాత్రమే!

'చదివే చదువు – సర్టిఫికేట్‌కు
చేసే పని – బ్రతుకు తెరువుకు
జీవనానికి పనికిరాని – చదువు కోసం
చదువుకొనే వారిని ఎందుకో – బాధ పెట్టటం ?'

# THE BITS
22

తర్కానికి స్థానం లేనిది, మతం. అది, కేవలం, నమ్మకం, లేదా యిష్టంమీద, ఆధారపడివుంది. అయితే, యీ 'యిష్టం', వ్యక్తిగతం కంటె, కుటుంబ వారసత్వం; వర్గ, తెగ, ఆనవాయితీగా, వుంటుంది. కనుక, పుట్టుకతోనే, 'కులం', నిర్ణయమైనట్లు, మతం కూడ, అదే తీరులో, ముద్రపడి పోతోంది. వ్యక్తిగ, తన యిష్టానికి, నమ్మకానికి, ఆలోచనకు, తగినట్లుగ మతవిశ్వాసాన్ని యేర్పాటు చేసుకునే అవకాశం, సర్వసాధారణంగ వుండదు.

సూత్రరీత్యా, 'మతం', సమాజ జీవితంలో, వ్యక్తి క్రమశిక్షణకు, ఎంతో అవసరం; అయితే, మతసామరస్యం స్థానంలో, మత ద్వేషం, చోటు చేసుకుంటె, అది ఎంతో చేటుచేస్తుంది, సమాజ మొత్తానికి.

'మానవ రక్తంలోనే ఉంది – దేవుడి (మత) భావం
తరాల వారసత్వం – తరుగులేని బానిసత్వం
తిరుగులేని అలసత్వం – సత్యమనే భ్రమతత్వం'

# THE BITS
## 23

భారతదేశం బంగరుభూమి, రత్నగర్భ! ఎవరికి? కలిమి కలవారికి. అధికారం వున్నవారికి, ఆగర్భ శ్రీమంతులకు. మాతృభూమి మరుభూమి, పరాయి పంచ! ఎవరికి........ గర్భదరిద్రులకు, అర్భక బ్రతుకులకు, 'ఆర్థిక' అంటరానివారికి.

తరాలతరబడి; అంతరాలు పెరుగుతూనే వున్నాయి, ధనిక పేద జనాలమధ్య-పాలకులు, కుబేరులవుతూనే వున్నారు. వారి తాబేదార్లది కూడ, అదే దారి. పేదవాళ్ళు అంటె, అతి సామాన్య జనం, ప్రాచీన కాలంనుండీ, బ్రతుకులు లాగిస్తూనే వున్నారు, యీ 'ఖర్మ' భూమిలో, దారిద్ర్య దేవత ఒడిలో!

'కట్టుకోను కప్పుకోను గుడ్డలేక ఎందరో
మెప్పుకోసం విప్పు'కోక' తప్పదనే నాగరికులు'

ఒంటరితనం, మనిషికి, బాధాకరమే! తీరిక లేని వ్యాపకం, దానిని గుర్తుకు రాకుండా చేసినంతవరకు, ఎలావున్నా, ఏదో సమయంలో, అది అనుభవానికి వస్తుంది. ఫలితంగా, మనసు, నీరసమవుతుంది. దానిని, నిలువరించి, నిగ్రహించడం కోసం, ఏదో ఒక ప్రత్యేక సాధన, మనస్సుకి అవసరమవుతూనే వుంటుంది.

ఏవైనా, వయసు పైబడుతున్నప్పుడు, మనిషి ఒంటరితనంతో, బాధను అనుభవించక తప్పదేమో! అందుకు వయసు ప్రభావం కూడ, అధికంగా, మనసును కృంగదీస్తుంది. గతం గుర్తులతో, జ్ఞాపకాలతో, దేనినో పోగొట్టుకున్న వెలితి, అస్తమానమూ, బాధిస్తూ వుంటుంది; భవిష్యత్ భయపెడుతుంది.

ధ్యానం మనసుకు మరుపునిచ్చి, ఆలోచనలకు, ఆందోళనలకు, దాన్ని దూరం చేస్తుంది. కొంత, తద్వారా ప్రశాంతత కలుగుతుంది.

'కలిగిస్తుంది అధ్యయనం – జ్ఞానాన్ని
తెలువుతుంది ధ్యానం – ఆత్మ జ్ఞానాన్ని'

# THE BITS

## 25

'ఆశ' అధికమైతే, అతి ఆశ, అత్యాశగా, వర్ధిల్లి, అనేక అనర్ధాలకు దారి తీస్తుంది. బాధను, దు:ఖాన్ని కలిగిస్తుంది. అలాగే, అది బాగా తగ్గిపోయి, దాదాపు, బొత్తిగా లేనట్లుగా, అనిపిస్తే, అది 'నిరాశ'గా కుదురుకుని, నిస్త్రాణను, కలిగిస్తుంది. తద్వారా జీవితమే, నిస్సారమైపోతుంది.

అయితే అత్యాశను, నిరాశను నిర్ధారించే, ప్రామాణిక రేఖ '**ఆశ**', మాత్రమే! అసలు, 'ఆశ' అంటూ వుంటేనే గదా, దాని హెచ్చు తగ్గులను, నిర్ణయించడానికి!

కనుక, 'ఆశ', జీవితానికి, అత్యవసరమే! జీవిత మనుగడ కోసం, అవసరాలు, అవకాశాల కొలమానంతో, దాని విస్తృతిని, పెంచుకుంటూ పోవాలి.

'ఆశ కలిగేది – అవసరం నుండే
అత్యాశ పెరిగేది – అనవసరం కోసం
అవసరాన్ని గుర్తించి – వర్తించాలి'

పాపం(?) చేసి, తాపం చెందవచ్చు. పరితాపంతో, పశ్చాత్తాపంతో, (నిజాయితీగా అయితేనే) ఉపశమనం పొందవచ్చు. అలాగే, 'తాపం', చెంది మనసు, పాపం(?) చేయడం కూడా, సహజమే మరి! అది కామం కావచ్చు; కక్షకావచ్చు.

దేనికైనా, మనసు(?) సూత్రధారిగ, వ్యవహరిస్తుంది కనుక, దాన్ని అదుపు మదుపులో వుంచుకోవడం, మంచిది. అది, అలా దానంతట అది, జరిగేది కాదు. అందుకు, కొంత సాధన కావాలి. 'యోగా' ద్వారాగాని, ఆధ్యాత్మిక సాధన ద్వారా గాని, మానసిక క్రమశిక్షణను పొందడం, అందుకు సహకరిస్తుంది.

ప్రవాహానికి 'అడ్డు' కడితే – ఫలసాయానికి ప్రయోజనం
ఆలోచనా ఉరవడికి 'హద్దు' పెట్టగలిగితే – మనోశక్తి సాధ్యం
మనోశక్తి – విశ్వశక్తిని స్పృశించగలదు'

వయస్సు, శరీర దశలను, నిర్ణయిస్తూ పోతూ వుంటుంది. మనసు కూడ, అందుకు సహకరిస్తే, జీవితం, పరిణామ క్రమంలో, నెమ్మదిగా, సాఫీగా సాగిపోతూ వుంటుంది.

అలాకాక, మనసు, శరీరం, పరస్పరం పోరాట మార్గంలో, ఆరాటం చెందుతోంటె, అన్నీ అందుబాట్లోవున్నా, జీవితానికి, 'హాయి' లభించదు. సుఖశాంతులకు, **కరువు** యేర్పడుతుంది. ఆలోచన-ఆచరణ, ఒకదానికొకటి, అందుబాటులో వుండడం, శ్రేయస్కరం.

'లేదన్నా పోదు మనసు
సరేలే అన్నా నిలవదు వయసు
కడలి వరకు నడకే నదికి
తుది వరకు పరుగే జీవితానికి'

మల్లికంటె, ఉల్లివాసననే, సువాసనగ భావించేవారు, ఎందరో వుంటారు. అలాగే, సంగీతం, వినలేని, సాహిత్యం చదవలేని, సంసారులు, సంస్కారులు కూడా, చాల మందే వుంటారు. మసాలా వాసనతో, మనసును రంజింప జేసుకునే, మహానుభావులు, భోజనప్రియులు, కూడా మరెందరో వుంటారు.

అలాగే, హింసను హర్షించేవారు, దాన్ని ఆనందించేవారు కూడా, మానవజన్మ ఎత్తిన వారేగదా! స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్సు కారణంగా, హింస, జీవన విధానంలో భాగమైపోయింది. అహింసకు అర్ధం, దీని ద్వారా లభించదు. హింస ప్రవృత్తి, మనిషి ప్రవృత్తిలోనే వుంటుందా? ఏదోరూపంలో హింసలేని జీవితం, మనసుకు సాధ్యం కాదా?

‘మహిమలెన్ని విన్నా
మతాలేమి బోధించినా
మారలేదు – మృగతత్వం
పోలేదు ఆటవిక న్యాయం
మైటీ రూలు మనిషినుండి’

## THE BITS

## 29

పవిత్ర మతగ్రంధాలన్నీ, దాదాపు ఒకే రీతిగా, ప్రవక్తల ప్రవచనాలు-సూక్తులు, నీతి సూత్రీకరణలు-వీటితోనే నిండివుంటాయి. పాపం-పవిత్రత, మోక్షం-పరలోకం, కర్మ-జన్మ-కర్మ, ధర్మం-అధర్మం, వగైరాలతోనే అవి, ధ్వనిస్తూ వుంటాయ్.

పాపం-పవిత్రతలకు సంబంధించి నిర్వచనాలు, ఒకే తీరుగ, స్థిరత్వాన్ని కలిగి వుండడంలేదు. జీవ పరిణామంలో భాగంగా, మానవ మానసిక, అభివృద్ధి దశలను అనుసరించి, యుగ విభజనకు అనుగుణంగా, భగవంతుని అవతారాలకు, తగినట్లుగా, వాటి స్వరూప స్వభావాలు, తీరుతెన్నులు, మారిపోతూనే వున్నాయి.

మనలోమాట! ఇంతకూ యివన్నీ ఎవరికోసం? ఆకలిలోపుట్టి, ఆకలితో బ్రతకుతూ, దానిని తీర్చుకునే, బ్రతుకు పోరాటంలో, నిత్యం ఓడిపోతూ జీవిత కాలాన్ని, దానికే జమచేసి, 'తీరికే' లేని కోటాను కోట్ల బడుగు అడుగు, అనామక మానవులకు కూడానా?

'అవసరాలే తీర్చని – ఆర్థిక దుస్థితిలో
ఆలకించుట – ఆధ్యాత్మికం
ఆనందించుట – వేదాంతం
సాధ్యమా మనిషికి – సాధారణ స్థాయి వ్యక్తికి ?'

'జీవపరిణామ క్రమంలో-బ్రతుకు పోరాటంలో, బ్రతక గలిగినవి బ్రతుకుతూ, అలా చేయలేనివి నశిస్తాయి', అనే బ్రతుకు సూత్రం, ఆటవిక న్యాయ సూత్రమా? జీవిత, సహజ ప్రకృతి, ధర్మమా? లేక మైటీ రూలు విధానమా? అదీ కాకపోతే, కలిమి, తన బలిమితో, లేమిని, అణచివేయడమా ?

సాధారణ సహజ (ప్రకృతి) ధర్మానికి మానవ న్యాయ, అన్యాయాలతో, సంబంధం వుండదు. అది, సమాజ జీవిత, పరిణామక్రమంలో, యేర్పాటయ్యేది మాత్రమే! అయితే, యితరులకు లేకుండా చేస్తూ తనకొరకే, ప్రకృతి వనరులను, స్వంతం చేసుకోవడం ద్వారా, ఆ సహజధర్మాన్ని, వికృతం కాకుండా చేయగలగడం, మనిషి వివేకానికి సంబంధించిన అంశం. మానవత్వం, మనిషిలో నివసిస్తూ, అది దైవత్వం వైపుచూడాలి.

'మానవత్వం మనిషి తత్వం అయితే
మానవ జాతి మాననీయమవుతుంది
మహనీయమవుతుంది
మనిషి ఉన్నతి శిఖరాలకు చేరుతుంది'

'ఏమిటి'? 'ఎందుకు'? 'ఎలా'? అనే ప్రశ్నలు, మనిషిలో జిజ్ఞాసను రేకెత్తించి, మనోవికాసానికి, జ్ఞానార్జనకు, వుపయోగపడతాయి.

'పాపం' అంటే ఏమిటి? అనేదానికి, వివరణ దొరికితే, ఏది ఎందుకు పాపమో, అది అలా ఎందుకు కాదో, తెలిసే వీలుంది. అలాగే, పుణ్యము, మోక్షము, పరలోకము, కర్మ (ఖర్మ), జన్మ, శాంతి, సుఖము-దు:ఖము, మంచి-చెడు వగైరాల, ద్వంద్వాలకు కూడా, కొంత వరకైనా, వివరణ అర్థం, తెలిస్తే, విచక్షణతో, వాటిని ఆచరించడానికైనా సులువుగా వుంటుంది. అందుకు సంబంధించి, కృషి, సాధనలకు, కొంత అర్థం వుంటుంది; ఫలితంతో, తృప్తి కలుగుతుంది.

'ఉంది' ఇది మొదటి మాట
'లేదు' ఇది తరువాత మాట
ఉండీ లేకపోవటం అప్పటి వాస్తవం
మూలం లేక ఉండటం – మానవ ఊహ మాత్రమే
ఇది తిరకాసు కాదు – మెదడుకు నిగూఢం

స్నేహితుడు దూరమయ్యాడు....... కాని,........ స్నేహాన్ని, నా దగ్గరే, పదిలంగా వుంచాను.... తిరిగి వస్తే......... దానిని, అతనికి, తిరిగి యిచ్చివేయాలని; కాని,.... వస్తాడా, నా సమీపానికి? (నిజానికి), స్నేహితుడు లేడూ, స్నేహమూ లేదు. అది ఒక భావన! ఒంటరి మనసును ఓదార్చుకోడానికి చేసే, విఫలయత్నమేయిది.

ఇప్పటి వరకు, నాకు స్నేహితులు '**ఎవరూ**', లేరు. కొన్ని నిజాలు, కటిక అబద్ధాలుగ ధ్వనిస్తాయ్. కాని,.... ఇది నిజం.

'మనిషికి, మనిషికి బంధం – మనసు వికారమే
ఆకారమూ, అభిలాష – అవసరం, అనుకూలత
వాటి వ్యతిరేకత – నిర్ణయిస్తాయి
అనుబంధాల ఆయువును'

విస్తరించిన, విజ్ఞాన శాస్త్రం ద్వారా నైనా, మనిషికి తెలిసిన ప్రపంచం (లోకం), దాని పరిమితి చాల తక్కువ.

మనిషి, తనను తాను తెలుసుకున్నది కూడ, అత్యంత సూక్ష్మం. 'నేను'ను, ప్రశ్నించుకుంటె, పేరు, విలాసం కుటుంబం హోదా-వృత్తి, వుద్యోగం, వగైరా, వివరాలే వస్తాయిగాని నేను అనేదానికి సరియైన సమాధానం రాదు.

'**నా**' శరీరం, మనసు, ప్రాణం, ఆత్మ కుటుంబం వగైరాలకి గల తన 'స్వంతం' అనే హక్కును చెప్పడమేగాని, 'నా' గురించి వేరుగ తెలియదు. ఇంతకూ, '**నా**' గురించి, మనిషికి తెలిసింది ఎంత?

Is it self or soul?

ఆలోచనకు – మనసు
ఆవేదనకు – హృదయం
ఆచరణకు – శరీరం
మరి నా అనుకొనేది ఏది ?
చేసేది, చేయించేది, అనుభవించేది
ఒకటేనా, మరెన్నోనా !

శరీర సమతుల్యతకు, బాహ్యేంద్రియాలు, అలాగే, అంతరేంద్రియాలు, రెండేసి భాగాలుగా వుంటాయి. లివరు, జీర్ణకోశం, సెక్స్ అవయవాలు కూడ, మరో పద్ధతిలో, అంతర్గత అమరికతో, యిందుకు భిన్నం కాకపోవచ్చు.

అలాగే, ప్రకృతి సమతుల్యత కూడ, జీవి మనుగడకు, అవసరమవుతుంది. అవయవలోపంతో, అనుకూలతకు, యిబ్బంది కలిగినట్లే, ప్రకృతి సమతుల్యత లేమి, జీవి మనుగడను, జీవిత, జీవన విధానాన్ని, క్రమరహితం చేస్తుంది.

కనుక, మనిషి, విజ్ఞాన విస్తరణ, వ్యాప్తి, అభివృద్ధి స్వయంకృతాపరాధమై, వినాశనానికి, హేతువు కారాదు.

'మనస్సంటే ఏమిటి ? వయసు వికారమా ?
వయసంటే ఏమి ? ప్రకృతి ప్రకారమా !
ప్రకృతి అంటే ఏమి ? పదార్ధ పరిణామమా !
పరిణామ విలోమమే విశ్వ రహస్యమా ?'

'ఆత్మ' ప్రమేయం లేకుండా, ఆధ్యాత్మిక వ్యవహారం లేనట్లే, గురుత్వాకర్షణ పరిశీలన, ప్రమేయం లేకుండా, విజ్ఞాన శాస్త్ర ప్రయోగం, ముఖ్యంగా, ఖగోళ సంబంధమైనవి, జరగడం అరుదే.

ఇంతకూ, 'ఆత్మ' అంటే ఏమిటి? దాని ఆరిజిన్ ఎక్కడ? దాని తత్వం ఏమి? జీవికి, ముఖ్యంగా మనిషికి, దాని సంబంధ ప్రాధాన్యత ఏమి? అనే పరిశీలన, జరగనట్లే, గ్రావిటీకి, అయస్కాంత శక్తికిగల, అనుకూల, ప్రతికూలతలకు సంబంధించి, పరిశీలనాత్మక, అన్వేషణ జరగడం లేదు యింతవరకు.

గ్రావిటీ అంటే ఏమిటి? దాని లక్షణాల, పరిమితి యేమిటి? ఇలాటి విషయాలలో, ప్రస్తుత విజ్ఞాన శాస్త్రం, చెబుతున్న విషయాలు, యిస్తున్న వివరణలు, అసంపూర్తి, అసమగ్రత గలవి. గ్రావిటీ ఉనికి, ప్రశ్నార్ధకమే! దీని ప్రారంభం, పూర్తి కూడ, పరిశీలనాంశమే!

'వేదాంతికి తెలియాలి – విశ్వవ్యాప్తత
సిద్ధాంతికి తెలియాలి – శాస్త్రగుప్తత
సన్యాసికి తెలియాలి – సత్యాన్వేషణ విన్యాసం'

కర్మ ద్వారా, శరీరాన్ని, ధ్యానం ద్వారా, మనసును, ధ్యానాతీత స్థాయి (మనసు వునికి లేకపోవడం) ద్వారా, ఆత్మని, '**తృప్తి**' చేయవచ్చు, అంటె, దర్శన స్థితిని, అనుభూతించవచ్చు అని భావం!

అయితే, యిది అందరికీ, సర్వసాధారణంగా, సులభంగా, లభ్యమయ్యేది కాదు; సాధ్యమయ్యేదీ కాదు. దేనికైనా, అర్హత(?) చాలా అవసరం. ఆయా, స్థితిగతులను బట్టి, కొన్ని, కొందరికే, పరిమితం. అర్హత గ్రహించి, స్వీకరణ ప్రయత్నం చేస్తే, అందుకు తగిన సాధన చేస్తే, సరిపోయే ఫలితం వుంటుంది. అలాకాక, మనసులో, కేవలం, కోరికే మిగిలితే, వృధా శ్రమ, వ్యతిరేక ఫలితం, తప్పదు.

'కావాలి అన్నం అందరికీ
కావాలి జ్ఞానం కొందరికి
పొందేది ఎంతమంది పుష్కలంగా ?'

'కనిపించేది'-'అనిపించేది', యిలా, రెండు విధాలుగ పని చేస్తుంది శరీరం. కనిపించేది వుంటేనే, దాని ద్వారా, అనిపించడం జరుగుతుంది. ఏదైనా, అనిపించినంత మాత్రాన, కన్పించాలని లేదు. కాని, కన్పించిన ఫలితంగా, ఏదో ఒకటి, ఏదో రీతిలో, అనిపిస్తుంది సుమా! కనుక, అనిపించడం కోసం, అనుభవించడం కోసమైనా, కనిపించేదే, ముఖ్యం.

కనిపించేది రూపం. అది భౌతికం; పదార్ధం........ అనిపించేది మనస్సు; అది రూప రహితం; కేవలం, భావం, భావన. అయినా, అనిపించేదే, కనిపించేదాని కంటె, ప్రాధాన్యతను కలిగి వున్నట్లు, అనుభవంలో, తెలుస్తోంది; అనుభూతి ద్వారా!

ఆ రెండిటినీ, భరించేది, లేదా ధరించేది, **శరీరం** (ప్రకృతి) అని గ్రహించాలి.

కాంగ్రెస్ పార్టీ, చాలా సీనియర్ కావడంతో, ఎక్కువ కాలం, అది దేశాన్ని ఏలిన సీనియారిటీతో, దేశ వ్యాప్తంగా, దేనికీ మినహాయింపులేని విధంగా, అవినీతిని, అనేక రెట్లు అభివృద్ధి చేసిన ఘనత, దానికే దక్కింది.

భారతీయ జనతా పార్టీ, హిందూత్వ పేరుతో, మతతత్వాన్ని ప్రచార ప్రోద్భలాన్ని కలిగిస్తూ, మత సామరస్యానికి, విఘాతం కలిగిస్తోంది; మత మూఢత్వానికి, కారణమవుతోంది; సహనతత్వం గల, భారత సంస్కృతికి, నష్టం చేస్తోంది.

'రిజర్వేషన్ల, ఏక సూత్రాన్ని ప్రధానంగా తలకెత్తుకుని, సాంఘిక, వర్గతత్వాన్ని, ద్వేషాన్ని పెంచుతుంది; జనతాదళ్.

శాసన సభలలో, పార్లమెంట్‌లో, సీట్ల సాధనే, సిద్ధాంత మనుకుంటూ. అవకాశవాద, 'దోస్తీ' రాజకీయాలతో, సిద్ధాంత వ్రతం చెడుతున్నా, సిగ్గుపోవడమేగాని, ఫలితం లేని తీరులో, నానాటికి, తీసికట్టుగ, గిడసబారిపోతున్నాయి, భారతకమ్యూనిస్టు పార్టీ(లు)?....... ఇదే నేటి భారత్, రాజకీయ పార్టీల, స్వరూప స్వభావాలు.

సిద్ధాంత సిద్ధికి, చిత్త శుద్ధి, చాలా అవసరం. కాని, మనిషిలో, లోపించేది, నటనలో కనిపించేది, అదే సుమా!

పాలనా పరంగా, ప్రజాస్వామ్యం, మేలైన సిద్ధాంతమే! కాని, ఆచరణలో, అది, ఆవిరి అవుతూ, అదృశ్యమైపోతోంది. ప్రజల పేరుతో, ప్రముఖులు, పెత్తందారులు, వారి వారి, 'స్వాన్లు', సంఘద్రోహులు, ప్రజాకంతకులు, ప్రజాప్రతినిధులై, పాలకులై, మహానాయకులై, 'నిధుల' ప్రయోజనం, పొందుతున్నారు.

నేడు, 'ప్రజాపాలన' అనేది, ఒక నినాదం మాత్రమే! దానిని, 'బలవంతులదే రాజ్యం', అని పిలుచుకోవడమే, నేటి పరిస్థితులకు, సరియైన పద్ధతి.

'సంఘం పడి మారాలి – సోషల్ ఇవల్యూషన్‌తో
పొల్యూషన్‌తోనూ – పొలమారిన కేకలతోనూ కాదు'

## THE BITS
40

'ప్రేమ' అంటె, అది మనసుకు సంబంధించిందా లేక, మనస్సంటే, హృదయానికి చెందిందా? హృదయమంటే ఏది, ఆత్మకి, దానికి బంధం లేక అనుబంధం వుందా? ఇంతకూ ఆత్మ, దాని వునికికి సంబంధించిన, 'వివరణ', ఊహాజనితమే! అది, కేవలం ఒక భావన; ఒక నమ్మకం. దాని ఉనికికి, ఆధారం, మూలం, భౌతిక భావంలో, మనసు కోరిక, లేదా ఆలోచన; అయితే, ఆధ్యాత్మికంలో, అది పవిత్రతను చెంది, 'ప్రేమ'గా, మారుతుంది.

స్త్రీ, పురుష భేదాలతో, ప్రేమ వేరువేరుగా వుంటుందా? వయసుల భేదం, దశలు, ప్రేమను, తరగతులుగా నిర్ణయిస్తుందా? 'కావాల'నుకునే, కామానికి, దాని క్షణ అవసరానికి, బాహ్య ఆకర్షణ, అంతర్గత హార్మోన్ల ప్రేరణ, ముఖ్య కారణాలవుతున్నాయి.

ప్రేమంటె, కోరిక లేని, మమకార, ఆప్యాయతల........ ఆత్మీయతా అనుబంధం; మనసా, వాచా-కర్మణా, అది నిర్వికారం!

ఆదాయంపై పన్ను విధించేకంటె, ధన వినియోగంపై తగిన టాక్స్ విధించడం, లాభదాయకంగా, వుపయోగపడుతుంది. 'ఎక్స్‌పెండిచర్', 'కనిష్ఠ, గరిష్ఠ పరిమితులను నిర్ధారించి, అందుకు తగినట్లుగా, సామాన్య-భారీ మొత్తాలపై స్లాబ్‌గా పన్ను రేట్లను నిర్ణయించడం, శ్రేయస్సు.

ధన వినియోగాన్ని, తప్పనిసరి చేయడం, కూడ, ఆలోచన చేయవలసిన విషయమే! స్థిర ఆస్తిపై, పరిమితులను నిర్ణయించడం, మంచి ఫలితాలనిస్తుంది. వ్యక్తిగత మొత్తం ఆస్తి, మదింపు, ఆ పరిమితికి, కొలమానం కావాలి. అలాగే, ప్రభుత్వ మనీ సప్లయి, పారిశ్రామిక మెటీరియల్, వస్తు సేవా సప్లయ్, వర్తకుల క్రయవిక్రయ మార్కెట్టు నియంత్రణ, వినియోగదారుల అవసరాలు, కొనుగోలు శక్తి, ఉపాధి అవకాశాలు, వాటన్నిటికి సంబంధించి, 'ఇన్‌ఫర్‌మేటివ్ ఎకానమీ' అమలు జరగాలి, అవినీతికి దూరంగ.

అంగాల చదరంగం, దేహం. వాటి విన్యాసాల వీరంగం, విచక్షణను, వివేకాన్ని దరి చేరనీయవు. మనసు నాయకత్వంలో, అవి మానవత్వాన్ని, దానవత్వంగా మార్చి, జీవితాన్ని, విలాస కులాసాల నిలయంగా, చేయగలవు.

క్షణికోద్రేకంగా కాక, క్రమశిక్షణకు, విచక్షణకు, వాటిని, అలవాటు చేస్తే, విజ్ఞానార్జనకు కూడా, అవి తోడ్పడగలవు. తద్వారా, సత్యత్వాన్ని చేర్చి నిత్యత్వాని పొందవచ్చు. వాటి ద్వారానే, విశిష్టాద్వైత, మార్గంలో, ద్వైతాన్ని, అద్వైత స్థాయికి, చేర్చవచ్చు. ధ్యానం ద్వారా అవయవాల బాస్ 'భౌతిక మనస్సునే', ఆధ్యాత్మిక, ఆత్మగ ప్రస్థానించవచ్చు కూడా!

'ఇంద్రియాలు రేగితే – పరుగుతీస్తుంది కోరిక
మనసుదేముంది – ఏ పనైనా చేస్తుంది
స్థిరపరచాలి – చంచల మనసును
చేరువ చేయాలి – శాశ్వత ఆత్మకు
ధ్యానమే మార్గం సుమా !'

# THE BITS

43

హృదయ స్పందనే ఆనందం. శరీర స్పర్శే సుఖం........ మనసు మాగాణిలో పండేదే పంచేంద్రియాల పెన్నిధి! అయితే, సుఖాంతం, దు:ఖానికి ప్రారంభం లేకుండా, జాగ్రత్తపడాలి సుమా!

అనుభవం-తృప్తి, వెతుకులాట-వెంపర్లాట,..... ఇవే, మళ్ళీ మళ్ళీ చక్రభ్రమణంగా, చర్విత చరణంగా, చైన్ స్మోకింగ్, అవుతోంటే, అలాగే, రోజుకు మూడు డ్యూటీలవుతోంటె, వాటికి అంతం ఎక్కడ, కనీసం విరామమేది?

జీవిత సమాప్తంతోనైనా యీ సంచార ప్రయాణం, ఆఖరవుతుందా, అంతమవుతుందా? నిజానికి, అక్కడినుండే ఆరంభమవుతాయి, మత ఊరింపులు, వేదాంత వైరాగ్యాలు. వాస్తవానికి దూరంగా, ఊహకి అతి సన్నిహితంగా, నమ్మకానికి సమీపంగా, అవి,.... అలా.... అలా.... సాగిపోతూనే వుంటాయి, కొనసాగిస్తూనే వుంటాయి. స్వర్గ, నరక, మోక్ష పరలోక యాత్రలను, అనంతంలోకి,.... ఇంకా యింకా - ఎక్కడికో మరి! అయినా తెలియదు దేవుడి స్థావరం, దాని తీరం. నదికి వుంది అంతం సాగరంలోకి; సముద్రానికీ వుంది తీరం లోతు. మతం వేదాంతానికి అంతం, అదే సమాప్తం, మోక్షం, ముక్తి పరలోక ప్రవేశమా?

మానవులు, 'మామేలియా' (శిశువులకు పాలిచ్చి పెంచే) జాతికి చెందిన వారు కావడంతో, వారి మనసులో, మాతృ మమకారంతో, మమత, వ్యామోహాలతో నిండి వుంటాయి.

అయితే, అదే తీరు, కొన్ని మానవేతర జీవులలో వున్నప్పటికి, జీవ పరిణామంలో ప్రత్యేక లక్షణాలతో, వృద్ధి చెందిన 'మెదడు'ను కలిగి వుండడంతో, మనిషి మానసిక స్థితి గతులలో అనేక ప్రత్యేకతలుంటాయి.

ఆడ(వారి) రక్తంలో, '**పాలు**' సూక్ష్మత అంతర్లీనమై వుండడంతో, వారిలో, ప్రేమ, వాత్సల్యం స్థిరపడి, అంతరాంతరాలలో ఆత్మీయతగా, జీవితాంతం అణగారి వుంటాయి కాబోలు!

హార్మోన్ల భాషలో, ఈస్ట్రోజన్ లాంటి హార్మోను అనుబంధాలు, ఎక్స్ క్రోమోజోము, జినోమ్ అమరిక, వగైరాల ప్రభావం కూడ ఆడవారి ప్రత్యేకతకు కారణం కావచ్చేమో మరి! 'ఆడవారి మాటలకు అర్థాలు వేరులే; అన్నట్లు, వారి శరీర మానసిక నిర్మాణ కౌశలం కూడ, వేరుగ వుంటుందేమో మరి!

# THE BITS
45

నేతికి గిన్నె ఆధారమా, లేక గిన్నెకు (నేతిగిన్నెగా పిలిపించుకోడానికి) నెయ్యే ఆధారమా? అనే(కు) తర్కానికి తగిన సమాధానం, నేయి గల గిన్నెను బోర్లించెయ్యడమే!

అలాగే, ఆత్మకి (శరీరంలో ఆత్మ ఉనికే ప్రశ్నార్థకం) శరీరం ఆధారమా లేక శరీరానికి ఆత్మే ఆధారమూలమా, అనే దానికి, సమాధానం, శరీరం శవమైనప్పుడుగాని తెలియదు. ఆత్మ స్వరూప స్వభావాలు దాని వునికి, తత్వం గురించి, కొంత తెలుసుననుకునే వారికి గల నమ్మకం ఆధారంగ, చెప్పడమేగాని, స్పష్టత, ఋజువు లేదు. చూస్తే కనిపిస్తుంది, తాకితే తెలుస్తుంది కనుక, శరీరానికి సంబంధించి, అనుమానానికి తావులేదు. ఆత్మ - శరీరం, వీటిలో వాటి ప్రాముఖ్యతకు సంబంధించి ఎడతెగని తర్కం కంటె, వాటి వునికి విశ్లేషణా ప్రాధాన్యత గల పరిశీలన, అన్వేషణ ముఖ్యం.

'ఉంటే మనిషిలో – దేవుడి ఆత్మ
బ్రతకాలిగా మనిషి – దైవానికి చేరువుగా'

# THE BITS
## 46

రాజకీయులు (రాచక్రీడలు) సోషలిజంవైపుకు స్వాములు (రెలీజియస్ బాస్‌లు) స్వర్గ సుఖాలవైపు, ఆశల దేవతా వస్త్రాలు కప్పి, సామాన్య మానవులను అటూయిటూ లాక్కుపోతున్నారు. అయితే యిద్దరూ, చెరో చేయి పట్టుకుని, ఎవరికి వారే ప్రక్కలకు లాగేస్తున్నారు. ఫలితంగా, రెక్కల నొప్పితో, డొక్కలు లోతుకు పోతున్నాయిగాని, అటు స్వర్గం గాని, యిటు సోషలిజంగాని, కనీసం, వాటి జాడ, నీడ, వాసన కూడ కన్పించడం లేదు, పౌరులకు. ఇంతకూ 'అదీ వుత్తదే-యిదీ వుత్తదే' అన్నట్లు, వున్న దాన్ని లేదంటూ, దాన్ని వుందనిపించే వుచ్చులో, వున్నామనే ఎరుక, ఇద్దరి మధ్యలో యాతనపడే, సామాన్యుడికి తెలిసిన రోజున, ఆ బాధకి 'ముక్తి' కలుగుతుంది.

'మతం మత్తులో . . . . మరో లోకాన్ని చూపుతూ
మరణానంతరం అది . . . . నీ సొంతమంటూ
బ్రతికేదే అందుకంటూ . . . .బ్రతుకంతాభ్రమంటూ
మనసుకు మగత కమ్మించే . . . . మహాత్ములు
మహోపన్యాసకులు – దైవాంశ సంభూతులు
మనుషులెందరో – బ్రతుకులు అన్ని రకాలు'

# THE BITS
## 47

ఆత్మస్తుతి అతిగా సాగిపోతూవుంటె, చివరికి అది అపహాస్యమై అభాసుపాలవుతుంది. అలాగే, పరనింద హద్దు మీరినప్పడు, అది అనేక చిక్కులను, ఆపదలను, ప్రమాదాలను తెచ్చిపెడుతుంది.

ఇందులో మొదటిది మోతాదు మించినప్పడు, కలిగే అనర్థాలు చాలా వరకు, వ్యక్తిగతంగానే వుండవచ్చు. కాని, రెండవ 'అతి'తో, ఆ వ్యక్తికేగాక, అందుకు సంబంధం వున్న వారికి చాలా విధాలుగ కీడు జరుగుతుంది. ఒక్కోసారి, సమాజానికే హాని చేస్తుంది, వర్గ వ్యతిరేకత ప్రబలిపోవచ్చు కూడ! ఫలితంగా దారుణ పరిణామాలు అధిక సంఖ్యలో సంభవించవచ్చు.

కనుక, ప్రతివ్యక్తి, తన హద్దు, పరిమితి, గుర్తించి, ఆ మేరకు ఎవరికీ హాని కలగని రీతిలో వ్యవహరించాలి.

'వినయం వివేక రహితం కాకూడదు
అనునయం చేతకానితనం కాకూడదు
మంచితనం వంచనపాలు కాకూడదు
ఆత్మ విశ్వాసం అహంకారం పాలు కాకూడదు'

# THE BITS

48

"జగమే మాయ,.........." అని అనుకోవడం, బాధ్యతలను వదిలేసిన వారిని ఏమీ చేయలేదుగాని, శ్రమ గౌరవం, తెలిసిన వారికి, అది చేటు చేస్తుంది "జగమే హాయి......" (ఈరేయి కాదు), అనుకోవడంతోనే, అంతా అలా జరిగిపోదు. నిక్షేపరాయుళ్లకు, యిది నిజమనిపించునుగాని, వాస్తవం, అలా వుండదు. బాధ్యతలను గుర్తెరిగి, శ్రమశక్తి ద్వారా మాత్రమే జీవితాన్ని హాయిగా, తీయగా గడుపుకోవడం విజ్ఞత. అభిమానవంతులకు యిది ఎంతో అవసరం.

ఆలోచన కోసం, "ఊహ, కొంతవేరకు అవసరమైనా వాస్తవాన్ని మింగేసే స్థాయికి, అది పెరిగి పోకూడదు; క్రియా శూన్యత, సోమరితనమే జీవితమని అది చెప్పకూడదు. కర్మయోగానికి కావలసిన రీతిలో కర్తవ్యాన్ని బోధించి, కార్యోన్ముఖులను చేయించగల 'ఊహ', ఆలోచనా నాణ్యతకు ఎంతో అవసరం.

'శ్రమించే చెమటకు ఉండదు – చెడు వాసన
ఉంటుంది నిలవ నీటికే – కంపు వాసన
సోమరి చెమటకు ఉంటుందా – సెంటు వాసన'

మమతలు, కలతలు, మనిషి జీవితంలో మామూలే! ఈ రెండూ, వెలుగు నీడల్లా, అతి సమీపంగానే వుంటాయి. అయితే, వీటి మధ్య నలిగి, కమిలి, మానసికంగా కుమిలిపోవడం మాత్రం, కోరదగినది కాదు. అయినా, వీటికి అతీతంగా బ్రతకడం, బ్రతకాలనుకోవడం, మామూలు మానవులకు సాధ్యం కాకపోవచ్చు. అయినా ప్రయత్నం, జీవిత ధర్మం కదా!

జీవిత మాధుర్యాన్ని గ్రోలుతూ, మనసును మత్తెక్కించుకోని వ్యక్తి జ్ఞాని కాగలడు. జీవిత సన్యాసమే ఆత్మ(?) విన్యాసమనుకోవడం పూర్తిగ, 'జడ'లక్షణం. చైతన్య పదార్థ, కనీస లక్షణం కూడా కాదు.

'కష్టసుఖాలు – కాదనలేని చుట్టాలు
చీకటి వెలుగులవి – చిరకాల బంధాలు'

నాది ఒంటరి జీవితం! మానవ మమకార వనంలో నేను ఒంటరినే! ఏకాంత సంచార నివాసం! జీవిత జీవన గమనంలో (ఆరాటంలేని) బ్రతుకు పోరాటంలో, ఒంటరి యోధుణ్ణే! అయితే, సహాయం కోరను కనుక, నిస్సహాయుణ్ణి కాదు. ఆశలు, అవసరాల పరిధిలోనే సంచరిస్తాయి కనుక, నిరాశకు తావు లేదు. సమాజ స్పృహ వుంటుంది కనుక, బాధ్యతా రాహిత్యానికి అవకాశం లేదు, 'జీవితం ఓ పవిత్ర కార్యక్రమం', అనే ఎరుక వుంది కనుక క్రియా శూన్యతకు, సోమరితనానికి, వ్యర్ధకాలక్షేపానికి, అసలు, 'చోటే' లేదు......................................

'నీవు లేక నీది లేదు
నీది లేక నీవు లేవు'

చావడం, వ్యక్తిగతంగా అప్పటి సమస్య(ల)కు పరిష్కారమనుకున్నా, జీవికి, అది విధికృతమైనా, దాన్ని, దాని సహజత్వానికే వదిలెయ్యాలి! అంతేగాని, దాన్ని 'ఆత్మహత్య'గా మార్చరాదు.

సమస్యల వెల్లువలో తలమునకలైనా, జీవిత పోరాటంలో, జీవన యుద్ధంలో, చివరి క్షణం వరకూ పోరాడుతూనే, జీవితకాలం సమాప్తమయ్యే అవకాశాన్ని, జీవితానికే వదిలెయ్యాలి.

ఏమైనా, ఆత్మవిశ్వాసం పిరికితనంలో పడిపోయినప్పడు, ఆశను నిరాశ మింగేసినప్పడు, చాలమంది ఆశ్రయించేది ఆత్మహత్యనే!

'జీవించి సాధించు – జన్మ సార్ధకతను
నిలిచి పోరాడు – నీలోని నెగిటివ్‌ను
ఉంటుంది ఫలితం – పరమాత్మ లైన్‌లో'

# THE BITS
## 52

తిండి-బట్ట-వసతి, సగటు మనిషిగా సమాజంలో బ్రతకడానికి యివి కనీస అవసరాలు. వాటిని కావలసిన మేరకైనా, సమకూర్చుకోలేని వారంతా, పేదవారేగదా!

'శ్రమ' చేయని వారికి 'ఫలితం' వుండదు కనుక, సోమరులైన వారికి వీటిని సేకరించుకునే అవకాశం లేదనుకుంటె, సబబుగనే వుంటుంది. అలాకాక, నిత్యం శ్రమించే వారికి కూడా, యివి లభ్యం కావడం లేదంటె.................., వారి శ్రమ ఫలితాన్ని వారికి అందకుండా, సోమరులైన మరెవరో కాజేస్తున్నారన్న భావన కలగడం, సహజమేగదా!

దానినే, 'దోపిడీ' అనుకుంటె, అలా చేసేవారంతా, దోపిడీ దారులేకదామరి ! అలాంటి వారిని శ్రమ దొంగలన్నా ఫర్వాలేదేమోగా!

శ్రమ దోపిడీ – భావ దాస్యం
సమాధి కావాలి – సమూలంగా'

# THE BITS

53

వ్యామోహంలో, ఉద్రేకము, ఉద్వేగము, వ్యధ-బాధ, కలిసే వుంటాయి. ప్రేమ భావంలో, ప్రశాంతత, అక్షరాలలో కూర్చలేని ఆనందం, మిళితమై వుంటుంది. జ్ఞాని, కోరుకోవలసింది, దీన్నే!

అయితే, పంచేంద్రియ ప్రభావితమయ్యే శరీరాన్ని, లొంగి వుండే మనస్సు, లేదా భౌతిక మనసుకు బానిసగా పని చేసే శరీరం, ప్రేమ భావాన్ని దరి చేయనీయవు. ప్రకృతి ప్రేరితమైన మనసు, నిత్యం, కోరికలకు క్రొత్త పుంతలు, గుంతలు (జ్ఞాననేత్రానికి గంతలుకట్టి) చూపుతూ, దాన్ని మోహం, వ్యామోహాల లంపట ప్రవేశం చేయిస్తుంది. దు:ఖం అంటే అదే మరి! సుఖానికి వికృతి! దానికే, మరో పేరు, 'నరకం' అని అనవచ్చునేమో! అది స్లో పాయిజన్ సుమా! నిత్య జాగృతం అవసరం.

'మానలేని అలవాట్లు – మనసును తొలుస్తూనే ఉంటాయి
కాని పనులెన్నో కావాలనే జరిగిస్తాయి
ఇష్టాల రస్టు – పడితే మనసుకు
నష్టాల, కష్టాల భ్రష్టతే జీవితానికి'

భూమి గమన వేగం తగ్గుదల మేరకు, దాని కాల వ్యవధి పెరుగుతూ వుంటుంది. ఇది మామూలే! అయితే, ఆ రేషియోలో, భూమిపైగల 'జీవి' ఆయు:ప్రమాణం పెరుగుతున్నట్లా లేక తగ్గుతున్నట్లా? ఇది శేష ప్రశ్నే సుమా!

అలాగే, భూగురుత్వాకర్షణ శక్తి(?) తగ్గడంకూడ!

అదే విధంగా, యీ 'తగ్గుదల' కారణంగా, భూగోళం, తన కక్ష్యపరిధిని, అతిక్రమిస్తోందా?

నిజంగా, అలాగే జరిగితే, యీ పరిణామ ఫలితం కేవలం భూగోళానికే కాక, సౌరకుటుంబం మొత్తానికి, సంభవిస్తుంది సుమా! సూర్యుడు కూడా, యిందుకు మినహాయింపు కాదు; అతీతం, అంతకన్నా కాబోదు.

ద్రవానికి రూపాన్నిచ్చేది – దాన్ని ధరించేది మాత్రమే
ధరణికి చలనాన్నిచ్చేది – దాని అంతర్గత కేంద్రమే
గ్రహ చలన వేగ పరిమితే – దాని కక్ష్య మార్గాన్ని నిర్ధారించేది'

## THE BITS
55

మగవారి హక్కులు-మహిళల హక్కులుగా, మొత్తం మానవ హక్కులు వేరు వేరుగా వుండవలసిందేనా? ఇంతకూ 'హక్కులు' అంటే ఏమిటి? వాటిని, ఎవరు ఎవరికివ్వాలి? ఎలా యిస్తారు? ఎవరు ఎవరి నుండి, ఎవరికి వాటిని సాధిస్తారు? హక్కులు బాధ్యతలకు లింగభేదం తప్పదా?

బాధ్యతలు కూడా ముఖ్యమైనవే కదా! బాధ్యతలు సక్రమంగా నెరవేర్చగలిగిన మేరకు హక్కుల సాధన వుంటుంది. ఇది సాధారణ సూత్రమే! దీనిని తిరస్కరించడం, నిరాకరించడం పూర్తిగ అన్యాయమే అవుతుంది.

అలాగే, బాధ్యతల జోలికి పోకుండా, హక్కుల పారాయణం, ఆందోళన రామాయణం వరకే పరిమితమయ్యే నాయకులు, పెత్తందార్లు, హక్కులు విషయాన్ని పార్టీ రాజకీయం చేస్తూ, రాస్తారోఖోలతో రచ్చ చేస్తూ వుంటారు. అలా చేయడం కొందరికి అలవాటు వ్యాపకం.

'బాధ్యత లేని హక్కు – నీరు లేని బావి
హక్కు లేని బాధ్యత – తావి లేని పూవు'

స్వార్జితంపై స్వేచ్ఛ, స్వంత హక్కు వుంటాయి వ్యక్తికి. అలాగే 'సెల్ఫ్' ప్రాధాన్యతను గుర్తించి వర్తిస్తూ, కృషి సాగిస్తే, వచ్చే ఫలితం వ్యక్తిత్వాన్ని పెంచి, స్వాతంత్ర్యాన్నిస్తుంది. దానితో, పరాధీనతకు అవకాశం వుండదు.

'ఆధారపడడం' అలవాటుగ మారితే, వ్యక్తిలోని సహజ శక్తి సామర్థ్యాలు వినియోగం లేక వ్యర్థమవుతాయి. 'సెల్ఫ్' ప్రాధాన్యతను స్వయంగా గుర్తించినప్పుడే, వ్యక్తిలోని సమర్థత వెలికివస్తుంది. అంతర్గత ప్రెజర్ (బయోఫోర్స్) కారణంగానే, గింజలోని మొలక, రెమ్మలోని చిగురు వెలికి వస్తాయి.

'స్వతంత్రత లేని వారికేముంటుంది – సొంతం అంతా ఆధారితమే – అంధకారమే'

‘**ఇజం**’ ఏదైనాగాని, దానిలో, మనిషి జీవితాన్ని మంచిగా మార్చగల శక్తి, సత్తువ వున్నాయా అనేవి పరిశీలనాంశాలు. సిద్ధాంత సూత్రీకరణలు, ఎత్తుగడలు, తార్కిక విధానాలు, ఎంత శక్తివంతం, సమర్ధనీయంగా, జీవిత వాస్తవాలుగ కన్పించినా, అన్పించినా, ఆచరణలో, అవి ఎన్నో యితర రూపాంతరాలు పొందుతున్నాయి. అదే క్రమంలో మూలానికి పూర్తి భిన్నమైన భాష్యాలు అర్ధాలు కూడ చోటు చేసుకుంటాయి. తత్ఫలితంగా అసలు, ‘**ఇజమే**’ దాని వునికే, సందేహాస్పదం ప్రశ్నార్ధకమవుతోంది. చివరికి అది చివికి పోయి, కాల ప్రవాహంలో కొట్టుకుపోయినా, ఆశ్చర్యంలేదు.

సిద్ధాంత పూరిత ‘ఇజం’ కంటె, వాస్తవంలో అది ‘నిజం’ కావాలి.

‘నిజమే నడిపితే మనిషిని
ఇజాలెందుకు భుజాల పైకి ?’

చదువుకుంటె, అక్షర పరిచయం కలుగుతుంది, విషయజ్ఞానం తెలుస్తుంది. అంతవరకు సరే! మరి సంస్కారం సంగతి? సంస్కృతి, వ్యక్తికి సంస్కారాన్ని యివ్వగలదా?

ప్రపంచవ్యాప్తంగా, అక్షరాస్యత, పెరిగింది. శాస్త్రజ్ఞానం వ్యాప్తి చెందింది. మానవ మేధస్సు ఉన్నత శిఖరాలకు ఎగబ్రాకుతోంది.

అయినా, వ్యక్తి సంస్కారం, సభ్యత, మానవత, మాయమై పోతున్నాయి. అందుకు బదులుగా, స్వార్థం, ద్వేషం, పగ, అన్నీ కలిసి, మానవతను మంటలో వేస్తున్నాయి.

'అసూయ కసువు – చేరితే మనసుకు
పశువే మిన్న – మనిషి కంటే దెన్'

సాధారణ ధర్మం ప్రకారం, 'మతం', మనిషికి మేలు చేయాలి. దాని ప్రారంభ ధ్యేయం అదే! మనిషిని, మానవజాతి ప్రత్యేకతకు ప్రతిరూపంగా, ప్రతివారూ గుర్తించి భావించినప్పడే, అది నెరవేరేది! మానవత్వం, అక్కడి నుండే ప్రారంభమవుతుంది. అందుకు భిన్నంగా, మనిషి తన ఆధిక్యతకు, స్వార్ధానికి, సంకుచిత్వానికి, ద్వేషానికి, మతాన్ని ఆలంబనగా చేసుకుంటె, హింస, వినాశనం, అనివార్యం.

దేవుడు(దేవత) స్థానంలో, దైవత్వం, మతానికి హృదయమై, మానవత్వం దానికి మనసుగా శరీరంగా మార్పు జరిగితే, మనిషికి, మానవజాతితో సహా సకల జీవులకు మతం, ఎంతో మేలుచేస్తుంది.

'మోక్షం వొక్కటే – లక్ష్యం కాదని
పరలోక ధ్యాసే – ప్రధానం కాదని
మానవత్వం – మానవ జాతికి
సహజత్వ – సాధారణ ధర్మమని
ధర్మ నిర్వహణే చూపుతుంది దారి – మోక్షానికని
బోధించాలి మతం – నిత్య సత్యాన్ని'

జనాభా ఎక్కువైతే, మానవ శక్తి పెరిగి పోతోందా? కావచ్చు, కాక పోవచ్చు. మందుల రకాలు పెరిగినంత మాత్రాన, రోగాల సంఖ్య, రోగుల సంఖ్య తరుగుతున్నాయా? శాస్త్రజ్ఞాన పురోభివృద్ధితో, మానవ జాతికి సుఖం, శాంతి లభిస్తున్నాయా?

నాగరికత ఎంతో పెరిగిపోతున్నా, మనిషిలో ఏమాత్రమైనా అనాగరిక ఆలోచనలు తగ్గుతున్నాయా? మతవిశ్వాసం, మతాలు, శాఖలుగా విస్తరిస్తున్నా, వాటి అధినాయకుల సంఖ్య పెరిగిన మేర, మనిషి మనసులో పవిత్రత యేర్పడుతోందా?

వీటన్నిటికీ-'**లేదు**, **కాదు**', అనే సమాధానమే లభ్యం.

నరమాంసం మృగానికి
అసూయా ద్వేషాలు – మానవునికి
శుచిగా లేకపోయినా – రుచిగా ఉంటాయి'

అభిమానం, వ్యక్తివరకే పరిమితమైతే, పెద్ద ప్రమాదం లేదుగాని, అదే, వర్గానికి, ప్రాంతానికి, జాతి వరకు ఎగబ్రాకినప్పుడు, అది దురభిమానంగా మనవత్వాన్నే మాఫీ చేస్తుంది. మనిషికి మానసిక సంకుచితత్వాన్ని పెంచి, హృదయ వైశాల్యతను తగ్గిస్తుంది.

అయితే మానవ నాగరికత మరింతగా ముందుకు సాగిపోతున్నదనుకుంటె, అందుకు విరుద్ధంగా, అది ప్రాచీన దశవైపు తిరోగమిస్తుందేమోననే సందేహానికి అవకాశం వుంది. మానవవికాసానికి బదులు వినాశనాన్ని ప్రోత్సహించడమే అందుకు తార్కాణం.

‘అభిమానం అభిజాత్యమైతే
అభిజాత్యం అహంకారమైతే
అహంకారం ఆటంకమవుతుంది – అన్నిటికీ’

వ్యక్తి స్వేచ్ఛకు-ప్రజాస్వామ్యానికి మధ్య, వుండి తీరవలసిన హద్దులు, ఆ వ్యవస్థ విజయానికి అవసరమవుతుంది. అభిప్రాయం, అభిలాష, ఆచరణ, నమ్మకం, విశ్వాసం-యిలా స్వేచ్ఛ పేరున వ్యక్తికి లభిస్తున్న అవకాశాలు.

అయితే, మరో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే హక్కు ఎవరికీ లేకపోయినా, దానిని గుర్తించనప్పుడు, అది నేరంగా చట్ట అతిక్రమణ జరుగుతుంది. శిక్షవుండాలి మరి! కాని..... లేదు.

స్వేచ్ఛ అనేది వ్యక్తికే కాక, రాజకీయపార్టీలు మతాలు, సంఘాలు, సంస్థలకు లభించినప్పుడు, దానిని అనుభవించే సమయంలో ఎక్కువగా అది దుర్వినియోగం జరిగే ప్రమాదం వుంది.

'వ్యక్తి స్వేచ్ఛకు – ప్రాధాన్యం
వృత్తి ఛాయిస్‌కు – అవకాశం
అర్హత, అవసరం – కండిషన్
టాలెంట్, గాలెంట్, గుర్తింపు – వర్తింప చేయాలి'

శరీర అంత:బాహ్యా స్పందన-ప్రతిస్పందననే, మనస్సు అనుకుంటె, దాని చలనశక్తి అయిన 'ఆలోచన', దాని క్రియారూపం ఆచరణ-ముగింపే-ఫలితం లేదా 'కర్మ' ఫలితం. శరీరము-మెదడు; మెదడు-మనసు; వీటి సంయుక్త క్రియనే, 'బుద్ధి'గా భావిస్తే, అలా అని అనుకుంటె, మనసు-బుద్ధి, ఒకటి కాదని స్పష్టత అవుతుంది. వీటితోపాటు, 'తత్వం', అని మరొకటివుంది.

శరీరానికి-బుద్ధికి, బుద్ధికి-మనసుకు-ప్రకృతి ప్రభావచలనం అంతర్గత శక్తిగా పనిచేస్తూవుంటుంది. పరిసరాలు-పరిస్థితులు, ఆశలు-అవకాశాలు, ఇవన్నీ, 'ప్రకృతి-పురుష',లోని భాగాలే! ప్రకృతి అంటే.....?

'శరీరం పెరగి – తరిగేది
తరగని బలం – మనో బలమే !'
'మమకారం – మనసును ఆవరించినా
మూఢత్వం – బుద్ధిని ఆక్రమించినా
ప్రవర్తన పోలికలే కాని
ఫలితాలు వేరుగా ఉంటాయా !'

# THE BITS

## 64

పతివ్రతలగూర్చి, పురాణాలు కథలుగా వర్ణించి చెబుతూ వుంటాయి. కలియుగం వారికి! కలియుగంలో మాత్రం లేరా పతివ్రతలు? మరి వారి మాట ఏమి?

పతివ్రత అంటె, త్రికరణశుద్ధిగా, పతినితప్ప, మరో మగ ఫిగరును గుర్తుకుతెచ్చుకోని భార్య! వివాహానికి పూర్వం కన్నెగాను, పతి గతిస్తే విధవరాలుగను, స్త్రీ వుంటుందిగదా! కన్య పవిత్రురాలనుకుంటె, నిత్యం 'పతి'వ్రతగానే బ్రతుకుతున్న (భర్తజ్ఞాపకాలతో) విధవను సమాజం యిష్టపడదు. ఇంతకూ, 'సతి'వ్రతుల సంగతి ఏమీ లేదా?

'శరీర కలయికకు – సుదూరమంటూ
మానశిక మమేకం – నిత్యం జరుగుతూ
మంచివాళ్లం మేము – మోహమే లేదంటే
అది మానసిక వ్యభిచారపు – మహాభిచారమే !'

ఉన్నత విద్యావంతుడై, మృగాన్ని తలదన్నే ప్రవర్తన కలిగిన వాడితో పోల్చినప్పుడు, 'విద్యలేని వాడు వింత పశువు' అని అనగలమా?

విద్యాశూన్యులైనా సంస్కారులు, సభ్యత తెలిసిన మర్యాదస్తులు, మానవత్వం ప్రస్ఫుటమయ్యే పెద్దమనుషులు ఎందరో వుంటారు. సమాజ సంస్కృతి కాపాడేది వారేసుమా!

విద్య వున్నా వివేకశూన్యులు, మూర్ఖులు, మూఢులు, సంఘద్రోహులు, వ్యక్తిత్వ శూన్యులు అనేకమంది, నాగరికతను, వికృతం చేస్తారు.

ఇంతకూ, విద్య ప్రత్యేక ప్రయోజనం, వ్యక్తిని బట్టి వుంటుందా?

'చదువు సాయం చేయాలి – సాపాటుకు
విద్య ఉపకరించాలి – విజ్ఞాన సాధనకు
బుద్ధి సహకరించాలి – సభ్యతకు
మనసు, మేధస్సు కావాలి – దేనికైనా !'

ఒక దేశ ప్రభుత్వం చేసిన చట్టం (శాసనం) ఆ దేశ ప్రజలందరికీ వర్తించడమే న్యాయమనుకున్నప్పుడు, ఆ దేశంలోని భూమి, సహజ సంపద, ప్రకృతి వనరులు వగైరా ఆ దేశ ప్రజలందరికీ చెందేవి కావద్దా? అలా జరగడం న్యాయం కాదా?

చట్టాన్ని అమలు చేయడంలో కార్యనిర్వహణ అధికారం వున్న ప్రభుత్వం, అందుకు భిన్నంగా ప్రవర్తించే వారిని నేరస్థులుగా పరిగణించి శిక్ష విధించే ప్రభుత్వం, ప్రజలందరికీ చెందవలసిన భూవసతిని, వనరులను, జాతీయ సంపదను, కొందరికే దఖలు పడుతోంటె, ఆ విషయంలో అన్యాయం జరిగిన వారిని ఆదుకుని, ఆదరించడం ప్రభుత్వ కనీసధర్మం కదా! పైగా ప్రజాప్రభుత్వం యిది!

'ఒకరి ఆస్థి మరొకరి నాస్థికి – కాకూడదు హేతువు
ఒకరి కలిమి మరొకరి లేమికి – కారాదు కారణం'

# THE BITS
## 67

రంగు-రుచి-వాసన, కలిగిన శరీరం, కోరికను రగిలించి, ఏదో కావాలనిపించడం సహజం! ఎందుకు? అనుభవించడానికి; ఆరగించడానికి కాదు. అనుభవించడమంటె? స్త్రీ పురుష రెండు శరీరాలు ఒకదానికొకటి, సమీపమై తాకడం, తాగడం (కామదాహం తీరడమంటె, అదేగామరి) ఆ యిద్దరి మర్మావయవాలు తాత్కాలికంగా మమేయం (కలిసిపోవడం) కావడం. దానినే చర్విత చరణంగా, కావాలనుకోవడం.

అందుకు ప్రోత్సహించే ఆకర్షణ, శరీరానిదా, లేక మనసుదా? లేక యీ రెండూ ఒకటేనా? స్థూల రూపం ఒకటయితే, సూక్ష్మం మరొకటి....... 'చాటు' శరీరానికి, మనసుకు, పోటూ, ఆటూ అవుతుంది. పోటెత్తిన పొటెన్సీ-పోగయిన కరెన్సీ-మనసును, శరీరాన్ని వాహనంగా మార్చుకుంటాయి.

కామం తీరి కామ్‌గా ఉంటుంది – కాసేపు మనసు
భారం తీరిన భావం – మారుతుంది మరోవైపు
వీర్యం ఊరి, బరువు పెరిగి – కూడితే కోరిక
చలో అంటూ – హలో అంటూ
తరుణి వేటకు తయారవుతుంది
ప్రాణం కల విగ్రహమా – ఇది నిగ్రహం గల ప్రాణమా!

# THE BITS

68

పాలించేవారికి, ప్రజలకు మధ్య దూరం ఎప్పుడూ వుంటుంది-అది సహజం కూడ!

అయితే, పాలనా విధానం, దాని స్వరూప స్వభావాలను అనుసరించి, యీ 'దూరం', హెచ్చుతగ్గులు వుంటాయి. రాచరికం-నియంతృత్వం-ప్రజాస్వామ్యం..... యిలా, ఆయా 'బ్రాండ్' తీరునుబట్టి, కూడ, యీ దూరం మారుతూ వుంటుంది.

కేవలం, ప్రజాస్వామ్యం ఒక్కటే యీ దూరాన్ని తగ్గిస్తుందని చెప్పడం ప్రజలను మోసగించడమే!

'రాచరికం బ్రహ్మాస్త్రం లాంటిది
ఎప్పుడైనా, ఎక్కడైనా రాచరిక ద్రవానికి
ప్రజాస్వామ్యం సీసా మాత్రమే !'

THE BITS



పెదిమల చాటున, పలువరస, కనురెప్పల మాటున కనుగ్రుడ్లు, వున్నట్లే వలువలు, (వస్త్రాలు) చాటున శరీరం, ముఖ్యంగా మర్మావయవాలు ఒదిగిఒదిగి వుండాలి. పెదవులమధ్య ఖాళీ (ఎడం) పలువరుస అందాన్ని, పెంచవచ్చు, లేదా వికారం చూపవచ్చు. అలాగే, కనురెప్ప కదలికలు, కళ్ళకు సోయగాన్ని, సౌందర్యాన్ని యివ్వవచ్చు. ఏదో భాషను మాట్లాడవచ్చు. అవే, వికృత, భయం బాధ, సంతోషం, దు:ఖం వగైరా మానసిక వికారాలను తెలియజేయవచ్చు కూడ! అలాగే, వస్త్రం (దుస్తులు) శరీరానికి, రక్షణతోపాటు, ఆకర్షణను కూడా యివ్వాలి.

ఏది ఎక్కువైనా, అదే మరీ తక్కువైనా, ఆకృతి వికృతం అవుతుంది సుమా!

‘వేషం వేస్తే – మేషానికైనా
ఉంటుంది హుందాతనం – వినోదంగా
ఆకృతిని చెరచి – వికృతం చేసేదే ఫ్యాషన్
ఉండాలి హుందాతనం – వేషంలో
సహజానికి సరిజోడిగా’

మతం, మనసు మీద మత్తుగనే పనిచేస్తుంది ఇది వాస్తవమే! మతాభిమానం మరింత ఎక్కువైతే, అది, వినాశనకర విచ్ఛిన్న కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దురభిమానం దుష్టత్వాన్ని ప్రోత్సహిస్తుంది.

మతం మత్తు, సమాజ జీవితానికి విపత్తును తెస్తుంది. అది వ్యక్తి పరిధి దాటకుండా వుంటే పర్వాలేదుగాని, వర్గతత్వాన్ని, కులతత్వాన్ని, జాతి అహంకారాన్ని, అది ప్రేరేపిస్తే, దేశహాని తప్పదు.

రాజకీయం దానిని అదుపుచేయవచ్చు. కాని, అధికార స్వార్థం కావలసి వుండడంతో, దానిని, వినాశనకారిగనే ప్రోత్సహిస్తోంది.

'రాజ్యాంగంలో ఉంది సెక్యూరిటీ – సెక్యులరిజానికి
అయినా మతాలు, కులాలు, వర్గాలు – రగులుతూనే ఉన్నాయి
ద్వేషాల కొలిమిలో – వర్గాల కుంపట్లో'

# THE BITS

## 71

అవినీతికి, అవకాశాలను అందకుండా చేసి, దానిని కొంత వరకైనా అరికట్టవచ్చు; ఆ మేరకు మంచిని పెంచవచ్చు. అలాకాక, చట్టాల చుట్టరిక 'చట్టా'వ్యాపారాలతో ప్రభుత్వ పాలనావిధానం సాగుతున్నంత కాలం, మనిషిలో, 'మంచి' సంగతి అలా వుంచి, చెడు పెరిగిపోతూనే వుంటుంది. అలాగే, మనిషిలో మంచిని, జ్ఞానాన్ని పెంచవలసిన మతం, మూఢత్వంతో, చాదస్తాన్ని స్థిరపరచి, ఆ అధిపతులు, హాయిగ బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు.

అధికార రాజకీయం, ఆర్థిక సాంఘిక దోపిడీకి వుపయోగపడుతూ స్వార్థాన్ని వ్యాప్తం చేస్తోంది. మతం అయితే, ఆర్థిక, సాంఘిక దోపిడీలతోపాటు, మనిషిలోని యింగిత జ్ఞానాన్ని కూడ హరించి, మానవులను, మానసిక బానిసలుగా తయారు చేస్తోంది ముందు తరాలకు కూడ.

'స్వతంత్రలేని వారికేముంటుంది – సొంతం
అంతా ఆధారితమే – అంధకారమే'

జీవితాన్ని గూర్చి, అవసరమైనదాని కంటె, అతిగా ఆలోచించడం అలవాటు చేసుకుంటు, అది అలా అలా పెరిగి పోయి, అవసరంతో నిమిత్తం లేకుండా, క్రియాశూన్యత వైపుకు తీసుకుపోతుంది మనిషి మనసును. ఫలితంగా, బ్రతుకు మాయగానో, మిధ్యగానో దర్శనమిచ్చి, పనికిమాలిన వైరాగ్యాన్ని ప్రబోధిస్తుంది.

కర్మ(కృషి)కి కావలసినంత పరిధిని మొదటిగా నిర్ణయించుకుని, దాని గమనాన్ని నాణ్యతను వృద్ధి, వ్యాప్తి చేసుకుంటూ, అదే రీతిలో మనసుకు 'భౌతిక విశ్రాంతినివ్వడం ద్వారా సుఖం-శాంతిని పొందవచ్చు.

నావలో ఉన్నా – యావ ఏటి మీదే ఉంటే
గాలివాటం, చేరుబాట – చేరిపోతాయి తెరచాప నీడలోకి
తృప్తి లేని జీవితం – తీరం తెలియని సాగరం'

'వస్తువు మనసును కోరుతుందా, లేక మనసే వస్తువును కావాలనుకుంటుందా? మరోవిధంగా చెప్పాలంటే, మనసు వస్తువును కోరుతుందా, లేక వస్తువే, మన మనసున కోరికను ప్రేరేపిస్తుందా? అనేది భౌతిక, తాత్విక సంబంధ ప్రశ్న!

అయినా దీని భావ భౌతిక తత్వాల మిమాంసగాకాక, నిత్య జీవిత వాస్తవికతను ఆధారంగా చేసుకుని, పరిశీలనా 'తర్కం'తో, నిర్మాణాత్మక సిద్ధాంతీకరణ చేయడం అవసరం. ఇజాల నిజాలు ఎలావున్నా, ప్రజల జీవితాలు, జీవన ప్రమాణాలు, ఆధారాలుగ స్వీకరించి, మానవ ప్రయోజనకరమైన ప్రణాళికాబద్ధ కృషి అవసరం. ఊహా వాదనలు ఉపయోగించవు దేనికీ.

సిద్ధాంత రాద్ధాంతాలను, అనంత దిగంతాల వరకు సాగదీయడం, కేవలం, కాలక్షేప నిక్షేప రాయుళ్ళకే బాగా పనికి వస్తాయి.

'వదిలి వాస్తవాన్ని – శోధిస్తాను సత్యాన్నంటే
పదార్థాన్ని వదిలి – ప్రయోగం చేస్తున్నట్లే'

రెలిజియన్‌కు, రీజన్‌తో పనిలేదు. పైపెచ్చు, అది అందుకు పూర్తి విరుద్ధంగా గణింపబడుతుంది. దైవధిక్కరణగా కూడా భావించబడవచ్చు.

సైన్స్‌కి, రీజన్ బేస్ తప్పనిసరి! ఇవెంట్ - కాజ్ - రీజన్ - రీసెర్చ్ - ఎక్స్‌పర్‌మెంట్ డిస్కవర్/ఇన్‌వెన్షన్ ఈ రీతిలో, లైన్‌లో, ఋజువు ప్రధానంగా, సైన్స్ పురోగమిస్తూ వుంటుంది. రెలిజియన్‌కి, యీ పురోగమన, మార్పు అసలే మింగుడు పడని పరిణామమే!

మతం నమ్మే దేవుడే, మరో అవతార మెత్తిగాని, మరో 'రాకడ', ద్వారాగాని, భూలోకానికి వచ్చి, మతానికి మరో రూపుయిచ్చినా, ఫలితంగా క్రొత్తరకం మతం అవతరిస్తుంది లేదా ప్రారంభమవుతుందిగాని దాని పూర్వస్థితికి చెందిన 'పాతది' పోదుసుమా!

'తుంచేస్తే దుష్టత్వాన్ని – సృష్టి ప్రారంభంలోనే
ఉండేది కాదుగా అవతరించే పని దేవుళ్ళకు'

# THE BITS
75

'దోషి'ని ద్వేషించేకంటె, అందుకు కారణమైన దోషాన్ని పూర్తిగ తొలగించే ప్రయత్నం చేయడం మానవ ధర్మం.

నేరస్థుణ్ణి, చేసిన నేరానికి శిక్ష విధించడం న్యాయమూ అవసరమే అయినా, నేరానికి స్థానం, అవకాశం లేకుండా చేయగలగడం ముఖ్యం.

పేదవారిని నిరసించి, అసహ్యించుకునేకంటె, వారి పేదరికాన్ని ఫ్యూడలిజం, ప్రజాస్వామ్యం తమ అధికార యోగ ప్రయోజనానికి వుపయోగించుకునేకంటె, సమాజంలో, పేదరికానికి చోటులేకుండా చేస్తే మేలుకదా!

దేనికైనా సమస్యకు గల మూలాన్ని సమూలంగా తొలగించి, దాని స్థానంలో మరో మంచి స్థాపన జరిగించడం ప్రగతి లక్షణం.

'తెలియక చేస్తే తప్పు - ఎప్పుడైనా
రద్దు చేస్తే అది - బుద్ధి 'చాతుర్యం'
దిద్దుతూనే ఉంటే అది - బుద్ధి 'చాంచల్యం'

పనికి(శ్రమకు) ఫలితం వుండాలి, ప్రతిఫలం (లాభం) వుండాలి. అందుకే పనిచేయడం-చేయించడం. అయితే, ఆ పని(శ్రమ) ఫలితాన్ని లేదా లాభాన్ని అందుకు సంబంధించిన వారు, పంచుకునే (లేక పంపకం) విధానంలోనే........... న్యాయం/అన్యాయం; క్రమము/అక్రమము; జరుగుతూ వుంటాయి.

పని (శ్రమ) చేయించుకునేవారు (దానికి సంబంధించిన యజమానులు) శ్రమచేసే వారి మధ్య న్యాయమైన శ్రమఫలిత (లాభం) పంపకం కోసం, సరియైన వాస్తవికత ఆధారంగ, స్పష్టమైన, స్థిరమైన '**ఇజం**', మానవజాతికి ఎంతో అవసరం.

'శ్రమించే వారికి . . . చేరకపోయినా సంపద
చేరదు కరువు . . . . సమీపానికైనా'

సాంఘిక - ఆర్థిక - రాజకీయ - న్యాయ - సాంస్కృతిక - ఆధ్యాత్మిక - మతం - యిలా వివిధ రంగాలుగ మనిషి జీవితం, సాగిపోతూ వుంటుంది. తరతమ బేధాలతో అది జరిగిపోతూనే వుంటుంది. అది తప్పనిసరి కూడ! ఇందులో వ్యక్తి, సమాజ ప్రత్యక్ష పరోక్ష ప్రమేయం, ఏ పరిమాణంలో వున్నా, మనిషి జీవితం, ఆ మేరకు, దానితో ప్రభావితం అవుతూనే వుంటుంది. దీనికి తోడు, అదనంగ, ప్రకృతి ప్రభావం, దాని ప్రాధాన్యతను కూడ గుర్తించవలసివుంది.

మనిషి జీవితాన్ని గూర్చి ఆలోచించేటప్పుడు, అందుకు సంబంధించి అభివృద్ధి కృషికి, పథకాలు వాటి అంచనాలను తయారించే సందర్భంలో, సాధ్యమైనంతవరకు, సాధ్యతకు, సహజత్వానికి ప్రాధాన్యతనివ్వాలి.

ఈ దృష్టి, దృక్పథంతోనే, మానవ జీవిత ప్రగతి సాగాలి.

'మనిషికి మనిషి సహకారం – మానవ నైజం అవ్వాలి
'ఒకరికొకరు' – 'అందరూ అందరికీ'
మానవ జాతికి అనుసరణీయమవ్వాలి

'మాయం-మిధ్య-నిమిత్త మాత్రం', వగైరాలను ప్రబోధించడం ద్వారా, మనిషి మనసుకు, ప్రాధాన్యతను లేకుండా చేస్తోంది వేదాంతం.

మనిషి మనసును, బ్రతుకును దైవాధీనంచేసి, జన్మ ప్రాధాన్యతను, దాని విలువను, విస్మరింపజేసి, మరణానంతర కోరికలను పెంచుతూ, మనిషికి బానిసత్వాన్ని, ఊహాజనిత జీవితాన్ని స్థిరపరుస్తుంది మతం. అలాకాక, జీవిత అవసరం-జన్మ ప్రాధాన్యత-మనసు, శక్తి దాని మేధస్సును కలిగి వుండడానికిగల రీజన్‌ను వివరిస్తూ, మనిషి భౌతిక, ఆధ్యాత్మిక వున్నతి పొందే రీతిలో, మానవ కృషిని ప్రోత్సహిస్తూ, ఆధ్యాత్మిక 'రుషి'గా మారేందుకు అవసరమైన 'యజ్ఞ' కార్యక్రమాన్ని, సైన్స్, మతమూ-రెండూ స్వీకరించి పరస్పరం సహకరించుకుంటూ, మానవజాతి ప్రత్యేకతను ఋజువుచేస్తూ, ప్రగతి మార్గాన్ని నిర్దేశించాలి. అలా నడిపించగలగాలి మానవులను.

'దేవుడి భావం కావాలి మనిషికి – మనసు నిలకడ కోసం
మనిషి విలువలు తెలియాలి వ్యక్తికి – మంచి సమాజం కొరకు
మనిషి ప్రాధాన్యత జరగాలి స్పష్టత – ధర్మ నిర్వహణకు
దైవత్వంలో మానవత్వ మమేకమే – మోక్షం అనాలి.'

# THE BITS

79

విశ్వం విస్తరిస్తోందా, లేక విశ్వాలు యేర్పడుతున్నాయా? అదే తీరులో 'డార్క్'మేటర్, స్పేస్ మాటర్‌గా మారుతోందోలేక, బ్లాక్ హోల్స్‌ద్వారా స్పేస్‌మేటర్, 'డార్క్' మేటరుగా అవుతోందా? పరిశోధించవలసిన ప్రశ్నలేగా యివి?

అయితే 'మార్పు'కు కారణమవుతున్న పదార్థసూత్రాలు ఎప్పటికప్పడు నూతనత్వాన్ని సంతరించుకోవడం జరుగుతోందా; లేక, విశ్వధర్మం శాశ్వత తత్వాన్ని కలిగివుందా! ఇవి పరిశీలించాలి.

అలాగే, విశ్వశక్తి(యూనివర్సల్ ఎనర్జీ) 'పదార్థ' (ఏదోరూపంలో) రహితంగా ఉనికిని కలిగి వుంటుందా? బాహ్య అంతర్గత స్థాయిలో పదార్థం-ఎనర్జీ దేని ఉనికిని అది కలిగివున్నట్లే! జడ, జీవ పదార్థ విభజన, విస్తరణ, నిర్వహణకు ఏ సూత్రాలు పని చేస్తున్నాయి?

మార్పులేనిదే శాశ్వతం, అనుకున్నప్పడు, విశ్వశక్తి దాని ధర్మాలు మారకూడదుగా! 'ధర్మం' పదార్థ లక్షణం, 'తత్వం', యిందుకు భిన్నం. పదార్థ నిర్మాణప్రారంభం-అందుకు హేతువును పరిశీలించాలి. అయితే, మనిషి జ్ఞానవిస్తరణ - ప్రశ్నార్థకమేనా?

ఆస్తికి వారసత్వం సాధారణ విషయమే! కాని, సోషలిస్టిక్ విధానంలో ఆస్తిహక్కు, ప్రశ్నార్ధకమే! వారసత్వ హక్కుకు అవకాశమే లేదు మరి! ఫ్యూడల్ విధానంలో గుత్తాధిపత్యం చలాయించడం, ఆస్తి, అధికారం వగైరాలకు 'పెద్దదొర'-'చిన్నదొర' వారసత్వాలు అమలులో వుంటాయి.

రాచరికంలో రాజకీయ వారసత్వం మాదిరే, ఆస్తి వారసత్వం కూడా సాధారణ విషయమే! ఆయాదేశాల సాంఘిక, ఆర్ధిక విధానాలను బట్టి, సాంస్కృతిక పద్దతులు, ఆచారాలను అనుసరించి, యీ విషయాలలో తరతమ భేదాలు వుండవచ్చు. నియంతృత్వంలో కూడ యిది వుంటుంది.

అయితే, సిద్ధాంతరీత్యా, ప్రజాస్వామ్యంలో, రాచరిక, ఫ్యూడల్ నియంతృత్వాల విధానాలు అమలు జరగకూడదు గదా! అయినా, స్వతంత్రభారత్‌లో రాజ్యాధికార, కుటుంబ వారసత్వం, రాచరికాన్ని మించి చలాయింపు జరుగుతోంది. ఆస్తి, అధికార వారసత్వాల సంగతి మామూలే!

ప్రజాస్వామ్యంలో రాచరిక నియంతృత్వ ఫ్యూడలిజమే, స్వతంత్ర భారత్ ప్రత్యేకత!

## THE BITS
81

న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని, సూత్రాలను అనుసరించి, ప్రయోగాలు, ఫలితాల సాధన చేస్తూనే వున్నారు, శాస్త్రవేత్తలు. అసలు 'గ్రావిటీ' అనేది ఎలా యేర్పడుతుందనేది ఒక సమస్య! చలనమే దానికి ఆధారమూలమా; లేక యిది చలన నిరోధకమా? గ్రహాలకు, ఉపగ్రహాలకు మాత్రమే యిది పరిమితమా? లేక నక్షత్రాలకు, గాలక్సీలకు, క్వాజర్లకు, కూడా యిది వర్తిస్తుందా? సూర్య నక్షత్రానికి దీని ప్రత్యేకత ఏమైన వుందా? గురుత్వాకర్షణ శక్తికి సంబంధించిన ప్రస్తుత సూత్రాలు మార్పు చెందుతాయి.

ఏమవుతుందో తెలుసు
ఏమయ్యిందో తెలుసు
ఎందుకు అవుతుందో తెలియటమే జ్ఞానం'

ఆత్మ (భౌతిక పదార్థ సంబంధంలో ఒకవేళ అది వుందనుకుంటె) శరీరంలో దాని నిర్మాణ క్రమంలో ఏ దశలో ప్రవేశిస్తుంది? ఎందుకు అలా జరుగుతుంది? శరీరంతోపాటే, మరణంవరకు సహవాసం చేసిన 'ఆత్మ', అంతకాలం అది నిర్వహించే కార్యమేమి? దాని వల్ల శరీరానికిగాని, మనసుకుగాని కలిగే మేలు ఏమైవుంటుంది? భౌతిక జీవితాన్ని అది ఎలా ప్రభావితం చేస్తుంది?

మృత్యువుతో, భౌతిక శరీరాన్ని వదిలి వేసిన ఆత్మ, మరోశరీర ప్రవేశం చేయడంలో, తన సంకల్పమా? లేక 'కర్మ' ఆదేశమా?

మూలం ఉంది – మనసుకు అతీతం
మారితే మనసే ఆత్మగా – ప్రస్థానంలో
విశదమవుతుంది – విశ్వ సత్యం
ఎరుక అవుతుంది – మానవ స్థానం

భావం భాషగ రూపు దిద్దుకున్న నాటి నుండీ, మనిషితోపాటే, 'దైవం' కూడ రూపాంతరం చెందుతూ, మనిషి ఊహాజ్ఞానాన్ని అనుసరిస్తూ, అందుకు సంబంధించిన వ్యవహార 'సరళి' కూడ, కాలానుగుణంగా, మార్పు పొందుతూ వస్తూనే వుంది. 'మతం', అందుకు ప్రధాన పాత్రను పోషిస్తోంది.

ఆస్తిక విశ్వాసం ప్రకారం, 'దైవం', సర్వశక్తి సమన్వితం, ఆయన/ఆమె, సృష్టించనిదే, ఏదీ కూడ, 'ఉనికిని' కలిగి వుండదు మరి, దైవంలో 'మంచి' తప్ప పాపంతో సహా మరోదానికి అవకాశమే వుండకూడదు. ఉండదు కూడ!

దైవసృష్టి అయిన మనిషిలో పాపం/చెడు ఎలా ప్రవేశించింది. అది ఎక్కడనుండి, అలా చేసింది. దాని పూర్వస్థానం ఎక్కడ? పాప ప్రవేశానికి, దానిసృష్టికి, ఉనికికి కారకులు (సృష్టికర్తలు) ఎవరు? దైవానికే తెలియనిదా యిది?

'సృష్టించాను సాతానును – రక్షిస్తాను ప్రార్థిస్తే . . .
దేవుడికి న్యాయమా – అలా అనడం, చేయడం ?

# THE BITS

84

శరీరం, దాని వివిధ అవయవాల రూపంలో రక్తం - మాంసం - అస్థిపంజరం - మలమూత్రం - వీటితోపాటు వివిధ హార్మోన్లు, స్థూలరూపంలో కన్పిస్తూనే వుంటాయిగదా!

అలాగే, రూపం తెలియని ప్రాణశక్తి-మనస్సు-(బుద్ధి) కూడ శరీరంలోనే వున్నట్లు 'అనుభవ' పూర్వకంగా స్పష్టమవుతూనే వున్నాయి.

కాని, 'ఉనికి' ఎంతకూ తెలియని, ఎవరికీ కూడ, ఛాయా మాత్రంగానైనా తెలియని 'ఆత్మ', శరీరంలో ఏ భాగంలో వుంటుందో, దాని కర్తవ్య కార్యరూపం ఎలా వుంటుందో, ఎంతకూ స్పష్టం కావడంలేదు. దానికి సంబంధించి, అత్యధికంగా భ్రమలోనే, మనిషి భావాలు వుంటున్నాయనేది స్పష్టం.

'మనిషికి తెలియదు మనసు రూపం
చూడలేదు ఆత్మను – సూచనగానైనా
ప్రాణం ఉనికి తెలుసు – శ్వాసకు
తెలిసిందేమిటి – మనిషికి స్పెషల్‌గా . . . .
తెలియదా ఎన్నటికీ – శేషం లేని జ్ఞానం ?'

# THE BITS

85

జనజీవితం చాలా ఖరీదయిపోయింది ధనం, దాని సప్లయ్ అండ్ సర్క్యులేషన్, క్వాంటిటీ, పెరిగి క్వాలిటీ తరిగిన ఫలితంగా, వస్తు వుత్పత్తి, వ్యయం-దాని వినియోగం, ప్రజల కొనుగోలు శక్తి-ఒకదానికొకటి పోటీపడుతున్నాయి మార్కెట్టులో!

పారిశ్రామికాభివృద్ధితో పాటు, టెక్నాలజీ అభివృద్ధి చెంది- నవనాగరికత మోడర్న్ పేరుతో అవసరాలు - జీవితావసరాలు - సరదాలు - వీటి మధ్య విభజన కష్టం అవుతోంది. నైతిక భావనకు చోటు లేకుండా పోతోంది. ఫలితంగా, క్వాలిటీ పోగొట్టుకున్న ధనం, అందుకు ధీటుగ క్వాంటిటీలో ఆర్జన లేనివారు పేదరికం - దారిద్ర్యం - గర్భదారిద్ర్యం - యిలా దశలవారిగా సంఖ్య పెరిగిపోతోంది.

ఈ తీరులో సమాజం తిరోగమన దారిలోపడింది. అదే మాదిరిగా, ధనవంతులు-కుబేరులుగా-వారివారి ఆర్ధికస్థాయి పెరిగిపోతోంది. సోషలిజం సోమ్మసిల్లిపోయింది.

నినాదాలు నిండుగా, విధానాలు వట్టిపోవడం, ప్రజాస్వామ్యంలో జరిగినంత వేగంగా-మరో పాలనా పద్ధతిలో జరగకపోవచ్చు. అవసరాలు, పెరిగిన వేగంలోనే, అవకాశాల అన్వేషణ, తత్ఫలితంగా అవినీతి, హద్దు తెలియని ఆకాశహర్మ్యాలను తాకుతూ వుంది. అవినీతిని అదుపుచేసి అరికట్టవలసిన బాధ్యతగలవారే, దానికి వాటా దారులయినప్పుడు - ఏ వ్యవస్థ అయినా, ఏ పాలనా విధానమైనా - వాటి గతి అంతే!

'కోరికలను చంపవద్దు
అవి అవసరాన్ని మించవద్దు
అభివృద్ధిని తుంచవద్దు
అదుపులో మనసు ఉంటే
అన్నీ సాధ్యమే మరి !'

కుల-మత-వర్గ-ప్రాంత, ప్రాతిపదికన, ప్రజలను వర్గాలుగ విభజించడంలో, వైషమ్యాలు పెరిగి-ప్రజల మధ్య దూరం, నానాటికీ పెరిగిపోతోంది. ఫలితంగా, సమాజాభివృద్ధికి అవి అవరోధాలుగ, విరోధాలుగ తయారవుతున్నాయి. అందుకు ఎక్కువుగా ప్రోత్సాహం లభిస్తోంది.

అలాకాక, అందుకు ప్రత్యామ్నాయ మార్గంలో, లేజిస్లేచర్ (ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణానికి) అవసరమైన ఎన్నికలకు, ప్రస్తుత పద్దతిలో నియోజక వర్గాలను, ప్రాంత ప్రాతిపదికగా కాక, 'శ్రమ', బేస్‌గా ప్రజలను వర్గీకరించడం-ప్రభుత్వ సహాయ సహకారం పొందడానికి వీలుగ ఆర్థిక స్థితిగతి ప్రామాణికంగా-అలాగే సాంఘిక సంస్కరణల కోసం, మరో పద్ధతిలో, ప్రజలను వర్గీకరించడం జరగాలి. ప్రాంతీయ ప్రాతిపదికన అది జరగరాదు.

ఈ వర్గీకరణలో మొదటి రెండు తరగతుల, అభివృద్ధి, బాధ్యత ప్రభుత్వానికి, చివరిభాగాన్ని సాంఘిక సేవా సంస్థలకు కేటాయింపు జరగాలి.

వ్యక్తి అలవాట్లు, అవసరాలను నిర్దేశించరాదు, నిర్ణయించరాదు. జీవిత అవసరాల నియంత్రణలో, మనిషి అలవాట్లు ‘ఒదిగి’ వుండాలి. అప్పుడే, వ్యక్తికి వేదన తగ్గుతుంది. విచక్షణ పెరుగుతుంది.

ఆర్థిక అవకాశాలను, అభివృద్ధి పరుచుకుంటూ, అవసరాలను గుర్తిస్తూ, నిర్మాణాత్మక కృషి ద్వారా, జీవితాన్ని, ప్రగతి మార్గంలో, ప్రశాంతంగా నడిపించుకోవడం, మనిషి సామర్థ్యానికి పరీక్షే కావచ్చు. అయినా,ఎదురైనసవాలునుస్వీకరిస్తూ విజయవంతంగా ‘కృషి’ సాగించి, ఫలితాన్ని సాధించగలగడమే, వ్యక్తి ప్రత్యేకత!

‘చీకటిలో వెలుగు – చిరుదీపమైనా కాని
చూపిస్తుంది – కాలిదారినైనా’

# THE BITS
## 89

'సమానత', అనేపదం, వ్యక్తిగతంగా ఒక భావాన్ని, సమాజభావంతో మరో అర్ధాన్ని, ఆర్థిక రంగంలో అది మరింత వేరుగ, తన నిర్వచనాన్ని స్ఫురింప జేస్తోంది.

ఇదే, రాజకీయం, ముఖ్యంగా అధికార దోపిడీ రాజకీయమైతే, కలిగే ఫలితం, వ్యక్తికి, సమాజానికి కూడ, తీరని చేటు తెచ్చిపెడుతుంది.

సమానత, 'నైతిక బేస్' అయినప్పడే, అది వ్యక్తి యిష్టానికి లోబడి వున్నప్పడే, ఘర్షణకు తావుండదు. ఏమైనా సమానత, సమానత్వం, ప్రస్తుతం అంతర్జాతీయమయం అయిపోయి, విషఫలితాలనిస్తోంది.

'సమానత – సహజ విరుద్దం
అందుకు వ్యతిరేకం – పదార్ధ ధర్మం'

## THE BITS

90

విద్యకి, విజ్ఞానప్రాధాన్యతే అయినప్పటికీ, కాలగమనంలో, అది బ్రతుకుతెరువుకు, జీవనాధార సాధనంగ భావించబడి, అందుకు తగినట్లుగా అది వినియోగమవుతోంది. కనుక విద్య జీవితావసరాలను తీర్చడానికి వుద్దేశింపబడినట్లు, ఆచరణలో వుంది కనుక, దాని నుండి జ్ఞానాన్ని, ప్రత్యేకంగా ఆశించడానికి, అవకాశం వుండదు.

అంతమాత్రాన, విద్యావంతులు వివేకశూన్యులని భావన కాదు. వివేకానికి, విచక్షణకు, సంస్కారానికి విద్యే పూర్తి కారణం కాకపోయినా, అందుకు అది ముఖ్యమే!

'ఉన్నవారు మిన్న – సున్న జ్ఞానం ఉన్నా
లేమి వారు సున్నా – ఎన్ని ఉన్నా మిన్న'

# THE BITS
## 91

జీవి మనసును శాసించి, తన అదుపులో వుంచుకోగలిగిందే '**ఆకలి**'! ఆహారము - దాహము - కామము - కోరిక, అలవాటు - ఆకర్షణ, యిలా వివిధ రూపాలుగా, విధాలుగ 'అది', తన ఉనికిని నిత్యమూ చూపిస్తూనే వుంటుంది.

ఈ 'ఆకలి', జీవపరిణామంలో, ఆయా జీవుల పరిణితిని బట్టి, మానసిక వికారం తీవ్రతను అనుసరిస్తూ, ఆకలి 'ఏకత్వ' ఆచరణ భిన్నతను కలిగి వుంటుంది. ఎంతకూ తీరని 'ఆకలి', మనిషి నైజం?

ఆకలిని అదుపులో వుంచుకోగలగడంపైనే, మనిషివున్నతి స్థితిగతులు చాలవరకు వుంటాయి. శాంతిసుఖాలకు యిది అవసరం.

'ఆకలిని తీర్చేది ఆహారమే  
ఆరోగ్యాన్ని కూర్చేది అదే  
రోగాన్ని చేర్చేది – భోగాన్ని మార్చేదీ అదే !

'**నా**'-'పర'-భేదం జీవికి సహజం. జీవపరిణామ శిఖరానికి చేరుతున్న మానవులలో, అది మరింత స్థిరంగా, బలపడివుంది. అదే, స్వార్థానికి సోపానమై ఆ స్థితిని గతిని, పతనానికి మార్గం చూపుతుంది. ఈ వాస్తవాన్ని గ్రహించి, గుర్తించి, దాని నిరోధానికి వీలు కలిగే విధంగా 'నా', 'పర'లను అదుపు చేయగలిగితే, మనిషిది ఉత్తమ జన్మే! అని సంతోషించవచ్చు.

అయితే, అందుకు భిన్నంగా, పైపెచ్చు మరింత విరుద్ధంగా, వయసు పెరుగుదలతోపాటు-దానితో నాగరికత, నైతికత వాస్తవమయ్యే వరకు, స్వార్థం-అవినీతి 'ఆక్టోపస్'గా రూపాంతరం చెందుతూనే వుంటుంది.

'పొదుపు చేసిన పైసలు
అదుపు చేసిన మనసు
ఆదుకొంటాయి అవసరానికి
వాడుకొంటే భద్రంగా'

# THE BITS
93

ఉపవాసమంటే, ఆధ్యాత్మిక వ్యవహారంలో దైవానికి దగ్గరగా వుండడమే! దైవం ఉనికి తెలిస్తేనే గదా, దగ్గర - దూరం అనుకునేది! ఉపన్యాసం అంటె, ఉప**విన్యాసం** కాదుమరి!

(ఆమరణ?) నిరాహార దీక్ష, రాజకీయ 'రిలే' నిరాహార దీక్షగా 'అభివృద్ధి' చెంది, ఆచరణలో వుంది. ప్రజాస్వామ్య భారతావనిలో! పూలదండలు ధరించి, (కావలసిన మేకప్‌తో), మెత్తని ఆసనాలు, ఆచ్ఛాదనలు యేర్పాటు చేసుకుని, చల్లటి గాలి, నీరు, వసతులతో సహా, సహచర వర్గాన్ని నియమించుకుని, పత్రికా సిబ్బంది సర్దుబాట్లతో, ఫోటో ప్రకటన పబ్లిసిటీ ఆర్భాటాలతో, అన్నీ యేర్పాట్లు పూర్తి చేసుకుని, రంగ ప్రవేశం చేస్తున్నారు, త్యాగమూర్తులు, ఉద్యమకారులు.

'భుక్తి లేనివారికి – ముక్తి దేని కోసం
భక్తి నిండిని వారికి – భయం దేని కోసం
విరక్తి కలవారికి – తీర్ధ యాత్ర  దేని కోసం'

ఎండి మోడువారి పోయిన చెట్టుకు నీరుపోస్తున్నా, దానికి చిగురు రాదు. కుళ్లిన శరీర భాగానికి, లేపనం (ఆయింట్‌మెంటు) పూస్తున్నా, మసాజు చేస్తున్నా, దానికి రక్త ప్రసరణ జరగదు.

అలాగే, నాగరికత ముసుగు పరిణామ విపరీతాలతో, వికృతాలతో, వెర్రితలలు వేసి, గుంట పూలు పూస్తున్న ఆధునిక సమాజానికి, సమూల చికిత్స (కాయకల్ప చికిత్స) భారీ ఎత్తున జరిగి దాని వేరులు తెంచితేనేగాని, అది మానవత్వ విలువలతో, నైతిక క్రమశిక్షణతో తిరిగి వికసించదు. అందుకు సమూల సంస్కరణల ప్రక్రియ అత్యవసరం.

ఇందుకు ముందుగా, అవినీతి రాజకీయం, సమాజం నుండి పూర్తిగా తొలగిపోవాలి. అప్పుడే ఏదైనా మంచి జరగడం సాధ్యమవుతుంది. అలా జరగనంత కాలం వ్యవస్థకు పతనమే, **వరం**!

'వ్యక్తి మార్పు – చేరుతుంది సమాజ గుండెల్లోకి
సమాజ ప్రభావం – సమిష్టిగా
అవుతుంది సర్క్యూట్ – వ్యక్తి మనసులోకి'

కమ్యూనిజం-సోషలిజం-రాడికలిజం-హ్యూమనిజం రాడికల్ హ్యూమనిజం-యిలా, 'ఇజాలు' అనేకం అమలులో, చాలా వరకు ప్రచారంలో వున్నాయి. అలాగే, ప్రముఖ వ్యక్తుల పేరున కూడ 'ఇజాలు' ప్రచారమవుతూ వుంటాయి. అయితే, ఇజాల నిజం, 'రాజకీయమే, అనే భావం ప్రజాస్వామ్య సూత్ర నిర్వచనంలోనే అంతర్లీనంగ వుంది. ప్రజాస్వామ్యం - రాజకీయం పరస్పరాధాలని వాటికి అవినాభావ సంబంధం వుందని ప్రచారం బహుళంగావుంది. రాజకీయమంటె అధికారం, రాజ్యాధికారం-పెత్తందారీతనం, సాంఘిక వ్యవస్థకి అది రౌడీయిజం. అందుకే, వ్యక్తి లేదా కుటుంబ స్వార్థమే కేంద్ర బిందువై, వైట్ కాలర్ దోపిడీకి స్వాగతం పలుకుతోంది.

రాజకీయాతీతమై, సమాజహితవు కోరే, వ్యక్తిగతంగా, సుఖశాంతులతో జీవితం గడిపే వీలు కలిగించే శక్తివంతమైన ఉత్తమ పరిష్కారం.

'ఇజాల భుజకీర్తులే
నిజాల – విజ కీర్తి కాదు
ప్రజా జీవితాలకు – ప్రగతి కాదు అవి'

## THE BITS
## 96

అల్పం-ఆధిక్యత, మనిషిలోనే వుంటాయి, ముఖ్యంగా, సాంఘిక, ఆర్థిక-రాజకీయ మానసిక స్థితి గతులలో- అలాగే, అబల-సబల అనేది స్త్రీలోను-సాధారణత అసాధారణత ప్రకృతిలోనూ సహజంగానే వుంటాయి.

మేధస్సను కలిగివుండే వీలు మనిషికే స్వంతం కనుక, దానిని గుర్తించి వర్తించడం ద్వారా మానవ సమాజ శ్రేయస్సకు కారణ కావచ్చు. 'ఉత్తమజన్మ' అని అనుకునే మనిషి, ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని సాధించడం ఉభయతారకం.

'స్త్రీ శక్తి స్వరూపిణి' అని కేవలం నినాదం వరకే మిగిలిపోయేకంటె, విధానంలో దాని నిరూపణ జరగాలి.

'శీల సభ్యత – సహన వ్యక్తత
సంసార, సంస్కార శిల్పతకు
శక్తి రూపిణిగా మారాలి – స్త్రీ'

పదవిని కోరేవారు-అదిపోయిన వారు, ప్రజాసేవ, ప్రజాస్వామ్యం గురించి, తెగమాట్లాడుతూ వుంటారు. ప్రజాసేవకై ఎంతో తపనపడి పోతున్నట్లు ప్రవర్తిస్తారు. నిజానికి, వారు చేసేది, తమ ప్రయోజనానికి ప్రతిరూపంగా, ముఖ్యసాధనంగా, పెట్టుబడిగా ప్రజాస్వామ్యాన్ని ప్రజాసేవను వాడుకుంటూ వుంటారు.

అధికారం తమ జన్మహక్కు, అన్నట్లుగా, ఎవరికీ అది లేదన్నట్లు 'అహం' చలాయిస్తూ వుండడం ప్రజాస్వామ్యమా? ప్రజలను దగా చేస్తూ, ప్రజాధనం దోపిడీకి దారులు తెరవడం, ప్రజాసేవేనా?

# THE BITS
98

జీతం/కూలిని, ఏ బేస్ ప్రకారం నిర్ణయించాలి? వ్యక్తి అవసరమా, పని ప్రాధన్యతా లేక ఆ పని లేక శ్రమ ద్వారా కలిగిన ఫలితమా/లాభమా? వీటిలో దేన్ని ప్రామాణికంగా గ్రహించాలి?

ప్రామాణికం ఏదైనాగాని, కార్మిక-కర్షక (పని/శ్రమ నిర్వహించే వ్యక్తి) జీవిత/జీవన ప్రాధమిక అవసరం-అది నెరవేరే విధానం ముఖ్యం. దేశ-కాల-సమాజ-ఆర్ధిక స్థితిగతులను అంచనావేసి, అందుకు తగినట్లుగా జీవితావసరాలు తీరే కనీస ప్రామాణికాన్ని నిర్ధారించాలి. ఇందులో, పని ప్రాధాన్యత-ఫలితం ముఖ్యంకాదు. ఆ తరువాతే, పని ప్రాధాన్యతను, నిర్వహణ తీరును నిర్ణయించి జీతం/కూలి హెచ్చుతగ్గులుంటాయి.

అలాగే, (1) కేవలం శారీరక శ్రమ (2) కొంత నిపుణత అవసరమైన శరీరశ్రమ (3) నిపుణత అవసరమైన శరీరశ్రమ (4)పూర్తిగ, నిపుణత (మేధస్సు) అవసరమైన శ్రమ, (5)పర్యవేక్షణ మాత్రవే అవసరమైన శ్రమ, (6)కేవలం విధాన నిర్ణయచాతుర్యంతో, నేర్పుతో నిర్వహణ జరిగే శ్రమ-స్థానం............... యిలా శ్రమ విధాన విభజనను నిర్ధారించి, డిపార్ట్‌మెంటల్ ప్రత్యేకత ప్రమేయంతో కాకుండ, శ్రమ శక్తికి ప్రతిఫలాన్ని అందించాలి...........

'***ఒకే రకం శ్రమకు ఒకే ఫలితం***', అనేది ప్రామాణికం కావాలి.

## THE BITS

## 99

'విజన్(Vision) ఆఫ్ హ్యూమానిటీ విత్ ప్రాక్టికల్ ఎఫెక్ట్', అనేది, మనిషి ఆలోచనా విధానాన్ని నిర్దేశించగలిగితే, 'ఆత్మ దర్శనం-మోక్షం', అనే శుష్క వేదాంతంకంటె, మానవజాతికి ఎంతో మేలు జరుగుతుంది. మానవ నాగరికత- జ్ఞానం- సంస్కార వంతంగా సాగిపోయే వీలు కలుగుతుంది.

వాస్తవికతను, వ్యర్ధమైనదిగా భ్రమించి, భావించి,.......... అలాగే, పూర్తి కల్పితాన్ని, ఊహను, మిధ్యను పూర్తి జీవిత ధ్యేయంగా, అదే మానవ జన్మ సార్ధకంగా బోధించడం........... ఘోరమైన, 'ఆత్మ'వంచనాయుతమైన నేరం. మిధ్యను, 'విద్య'గా నమ్మించడం నేరం కాక, మరేమవుతుంది?

'వ్యర్ధం – సృష్టి ధర్మానికే విరుద్ధం
కాదు విజ్ఞత బ్రతకడం – వ్యర్ధంగా, నిరర్ధకంగా'

'సైన్స్ ఓరియంటెడ్ స్పిరిచ్యువలిజం' (SOS)............ అలాగే, 'సైన్స్ ఓరియంటెడ్ యూనివర్సల్ లా' (Soul).... బేస్‌గా, నా ఆలోచనలు, భావనలు, భావాలు ప్రభావితం అవుతూవుంటాయి.

అదే తీరులో, 'రెలిజియస్ హ్యూమనిజం' (ReligiousHumanism) అనేది, ఒక సిద్ధాంత రూపకల్పనగా, కమ్యూనిజం వగైరా 'ఇజాల'కు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించడం కూడా, నా అభిలాష!

అభిలాషకు, ఆచరణే, క్రియారూపక వాస్తవికత మరి!

'పదార్థం దాని తత్వం – భిన్నం
పదార్థ బంధమే – భౌతికం
దానిని యాబ్‌స్ట్రాక్ట్ చేయడమే
స్పిరిట్యువాలిటీ – సింపుల్‌గా'

వ్యక్తిఆకర్షణ- ప్రజానుభూతి - వంశపారంపర్య ఆనవాయితీ -ధనబలం- భుజబలం -కులం -మతం - వర్గం-జాతి-వగైరా'మన'ప్రభావం-అభిమానం- పేదరికం - మానసిక బానిసత్వం - జీవితావసరాలు - అవకాశాలు - వగైరా వగైరా, ఎన్నికలను నిర్వహిస్తూ ప్రజాప్రతినిధుల నియామకం జరిపించడం, భారత్ ప్రజాస్వామ్యంలో, ప్రత్యేకమే!

'పెట్టుబడి-లాభం', విధానంలో ప్రజాస్వామ్య పాలన జరుపుతూ, అసలు సిసలు ప్రజాస్వామ్యమే అమలు జరుగుతున్నదని ప్రచారిస్తూ, ప్రజలను నిత్యనూతనంగా, వైట్‌కాలర్ మోసం చేస్తోంటే........... దేశంలోని మేధావి వర్గం, సంఘ శ్రేయోభిలాషులు, సచ్ఛరిత్రులు, తమవంతు బాధ్యతా నిర్వహణలో, పౌరులుగ ఏం చేస్తున్నట్లు? ప్రేక్షక పాత్ర వహిస్తూ, నిస్పృహ, నిరాశ నిస్సహాయులుగ, సారహీనులుగ, మిగిలిపోవలసిందేనా?

'మేలుకొంటే మేధావులు – కీర్తి నిద్ర నుండి
చేరుకొంటె వారి తెలివి – సామాన్యుల చెంతకు
కలుగుతుంది మేలు – కలకాలం ప్రజలకు
మిగులుతుంది ఎంతో – మనసు తృప్తి వారికి'

# THE BITS

## 102

ఆది మానవ దశ-బానిస వ్యవస్థ- భూస్వామ్య వ్యవస్థ- రాచరికం-నియంతృత్వం - ఫాసిజం..... ప్రజాస్వామ్యం(?)...... ఇలా, మానవ నాగరికత, పరిణామ క్రమ రాజకీయ పాలనాధికారం, ఆయాకాలానుగుణంగా దశలవారిగా మార్పు చెందుతూ వస్తోంది..... అయినా, పెత్తనం - పాలనాధికారం- కలవారిదే సుమా!

అలాగే, మానవ శక్తి-మేధాశక్తి, పారిశ్రామిక విప్లవంతో, సాంకేతిక పరిజ్ఞానంతో, యాంత్రిక శక్తిగా పరిణామం చెంది, మానవ మనసును ఏలుతోంది. తద్వారా మానవ జీవితం సుఖమయమైందా? లేక, శ్రమ శక్తి నిరాదరణయి, నిరుద్యోగం పెరిగిందా?

అయినా, పేదరికపు అభివృద్ధితో-సంపన్నుల సంఖ్య పెరిగిపోతోంది! ఫలితంగా, ధనిక-పేదవర్గాల మధ్య, వ్యవస్థ పరంగా దూరం, ఎత్తు పెరిగిపోతోంది.

‘కర్షక, కార్మిక న్యాయం – ఒకటి కాదు
పంచుకోవడం కాబోదు – ఆర్థిక న్యాయం
పరిష్కారం పరిశీలించాలి – ప్రజాస్వామ్యంలో’

# THE BITS
# 103

నవగ్రహాలలో(సౌరకుటుంబంలో, యింతకంటె ఎక్కువ గ్రహాల సంఖ్య భవిష్యత్‌లో తెలియవచ్చు) శనిగ్రహానికి ఒక ప్రత్యేకత వుంది. దానిని గురించి, మనిషికి (జ్యోతిష్యానికి కూడ) తెలిసింది చాలా స్వల్పమే! నిజానికి శనిగ్రహ ప్రభావం, సౌరమండలంలో తక్కిన అన్ని గ్రహాలు, ఉపగ్రహాల, పైనా వుంది. సూర్యుని అయస్కాంత క్షేత్రానికి, శని అయస్కాంత 'శక్తి' వ్యతిరేకతత్వాన్ని కలిగివుంది. దాని నిర్వహణ కూడ అలాగే జరుగుతోంది.

దాని చుట్టూ కన్పించే, వలయాలు, ప్రత్యేక శీతోష్ణ స్థితిని, వాతావరణం, పర్యావరణాన్ని కలిగిస్తున్నాయి, శనిగ్రహానికి! తత్ఫలితంగా శని గ్రహంపై '**నీరు**' పుష్కలంగా వుంది. అయితే, గ్రహవ్యాప్తంగా, యిది సమాన క్వాంటిటీని, క్వాలిటీని కలిగిలేదు. గ్రహానికి దక్షిణ నైఋతి భాగాలలో నీరు అత్యధికం దీని ఉపగ్రహాల తీరుతెన్నులు కూడ, మిగతావాటి కంటె కొంత భిన్నంగా వుంటాయి.

సాధారణంగా, నీరు వున్నచోట, 'జీవి' ఉనికికి, అవకాశం వుంటుంది. అయితే, గ్రహంపైగల ఆ నీరు, దాని వలయాల కారణంగా యేర్పడుతోంది. కనుక, ఆ నీటి గుణం, సంబంధించిన పరిశీలన అవసరం. దానికి అనుగుణంగానే అక్కడి 'జీవి' స్వరూప స్వభావాలు నిర్ధారించబడి వుంటాయి.

ట్రేడ్ యూనియన్, యేర్పాటు, శ్రామికులకు ఎంతో అవసరమైనది; విధాన పరంగా ఎంతో మంచి పద్ధతి. మానవత, మానవ హక్కుల స్ఫూర్తి యిందులో వుంది.

అయితే, రాజకీయం దాని ఆశయాన్ని, అవసరాన్నిస్వార్థానికి వుపయోగించుకోవడంలో-దాని ధ్యేయం, లక్ష్యమే దెబ్బతింటోంది. యూనియన్లు వాటి (రాజకీయ) నాయకుల అండదండలతో, ఉద్యోగులు లంచగొండులై, జనాన్ని చెండుకు తింటున్నారు. రాజకీయ నాయకులు, పాలకులు, వాటాదార్లు కావడంతో, దాని విజృంభణకు ఎదురులేకుండా వుంది.

పోలీసువారి 'గాడ్‌ఫాదర్‌షిప్'తో, 'షేర్', మార్కెట్టుతో, నేరస్థులు నిర్భయంగా, మర్యాదస్తుల మోడల్‌లో, వృత్తి నిర్వహణ చేసుకుంటూ, తప్పనిసరి, లాంఛన, మర్యాద పూర్వక శిక్షలతో, జైలు సుఖాలు, అనుభవిస్తున్నారు.

పాలకుల ప్రోత్సాహంతో, అధికార్లు, సర్వస్వతంత్రులై 'స్వదేశీ సంస్థానాధీశులై' ఉద్యోగాలు వెలగ బెడుతున్నారు. అవినీతి రాజకీయ ఆశీస్సులతో అధికార దర్పం వెంట నడుస్తోంటె, రాచరిక 'లీవి'తో మర్యాదలతో, రాజకీయ నాయకులు, పాలకులు 'ప్రజా' ప్రతి'నిధు'లు ముస్సోలినీ, హిట్లర్లను తలదన్నుతున్నారు..... ఓటు అధి'కారం' ప్రజలు, దిక్కుమాలిన చావుల పాలవుతున్నారు.

ఇది, స్వతంత్రభారత్‌లో, దేదీప్యమానంగ వెలిగిపోతున్న రాచరిక, కుటుంబ, వారసత్వ ప్రజాస్వామ్యం! కుల, మత, ఉన్మాద సెక్యులరిజం!! కుబేర సోషలిజం!!!!....... జై భారత్!

ప్రాణం తీరులోనే, మనసుకు కూడ స్పష్టమైన అర్ధం సులభం కాదు. అయినా, ఆలోచనకు కారణమై, భౌతిక ఆధ్యాత్మికంతో సహా, మరి దేనిని గురించయినా 'ఎరుక' చేసేది మనసేగదా! జీవి (మనిషి) ఉనికికి, ప్రాణం, కారణమైనా, జీవిత నిర్వహణకు మనసే ఆధారం, మనసులేక, మనిషికి మిగిలేది ఏముంది? సృష్టి-స్థితి-లయ-ప్రత్యక్ష పరోక్షానికి మనసే ముఖ్యం.

'మహాత్మునికైనా – మహా యోగికైనా
తెలియునా జ్ఞానం – మనసే లేక ?
కర్మలేని బ్రతుకు – కాంక్షలేని మనసు
సాధ్యమా జీవికి – మోక్ష ప్రాప్తికైనా ?
మనసు లేక జీవికి – సాగునా మనుగడ ?'

# THE BITS
## 106

ప్రజాస్వామ్యంలో పాలకులు, ప్రముఖులు, 'ఫ్రభు'వులవుతారు.... ప్రత్యేక హక్కులతో రాజకీయం రాచరికమవుతుంది అధికారం. విక్రయ వస్తువుగా మారుతుంది. అవినీతి, అధికార రాజకీయం అవస్థల పాలుచేస్తోంది నేటి వ్యవస్థను.

ఓటు హక్కును కలిగి వుండడవే, ప్రజాస్వామ్యమనుకుంటె, ఓటు మెజారిటీయే అధికార 'హక్కు' అనుకుంటె, ఓటు 'సంపాదన' పరులంతా పాలకులే అవుతారు మరి! ప్రజాప్రతినిధులా వారు-ఓటు సంపాదకులా?

'ఓటుకు ఉంది పవరు
నోటుకు ఉంది పొగరు
రెండూ కలిస్తే చెప్పాలా
అగ్నికి వాయువు జోడీయే !'

ఉత్పత్తి వృద్ధికి-పేదరిక రద్దుకు సంబంధం ఏమి? సంపద కేంద్రీకరణ కుబేరులను పెంచితే....... అధికార కేంద్రీకరణ నియంతృత్వాన్ని, హద్దులేని అవినీతిని వృద్ధి చేస్తుంది. ఫలితం....., పేదరికం పదిలం-రాచరికం స్థిరం............. ఉపాధి కల్పన - కొనుగోలు శక్తి  ప్రజలకు కలిగించడం ద్వారా, జాతీయాభి'వృద్ధి', పంపకం జరగాలి! ప్రజల జీవన జీవిత స్థాయే-ప్రగతికి ప్రామాణికం!

'ఉత్పత్తి ఉంటే చాలదు – పుష్కలంగా
పంపిణీ జరగాలి – దోపిడీకి దూరంగా
ప్రజలకుండాలి – కొనుగోలు శక్తి
అవసరం  ప్రభుత్వానికి – పాలించే శక్తి, యుక్తి'

# THE BITS

108

ప్రచారస్వామ్యమే - ప్రజాస్వామ్యం....
రాజకీయులకది - రాచక్రీడే సుమా!
రోటీపాట -రొటీన్ ఆటే - వారికది దినచర్యే!
అవినీతికి - అధికార కాంక్ష..........
నిక్షేప రాయుళ్లకు - అది అక్షయపాత్రే!
రాచమర్యాదలు - రాజభోగాలు.....
నాయకుల నటనలు - పేదవారి ఆశలు
ఇచ్చకాల డైలాగులు - పచ్చకామెర్ల ముచ్చట్లు
సుద్దులు చెప్పడమేనేరు - బుద్ధిని దాచి
వారసత్వ అర్హతలు - రాచరిక రివాజులు
అంతా ప్రజాస్వామ్యమే.... ప్రభువుల స్వంతానికి.
'ప్రజాస్వామ్యం - ప్రజాసేవ - పేదల పెన్నిధి'.....
సంపాదన స్వాములకు అది - 'వాడకట్టు వదినే'?
తెలుసువారికీ అవి - బోగస్ బోధనలని...
రాజకీయంగదా - వృత్తి ధర్మమది!
బ్రతికితేనేగదా పేదరికం - పదికాలాలు
ఉంటుంది గిరాకీ - ప్రజాసేవ నాయకులకు
రాజకీయ గారడీలు - ప్రజాస్వామ్య దోపిడీలు
వ్యక్తగత కక్షలు - వాటాల స్పర్ధలు....
వర్ధిల్లాలి కలకాలం - వారసత్వ రాజకీయాలు!

వ్యక్తి క్షేమం-సమాజ శ్రేయస్సు. అలాగే, వ్యక్తి సుఖం సాంఘిక శాంతి - ఇవి పౌర ధర్మంగా, ప్రభుత్వ బాధ్యతగా గుర్తింపు పొందాలి. ప్రజలు చైతన్యవంతులైనప్పుడు,........ పాలకులు నీతివంతులుగ - నిజాయితీపరులుగ వుండగలిగినప్పుడు మాత్రమే, ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. వ్యక్తిగత హద్దును గుర్తించక, అందరూ, అన్నీ చేయాలనుకోవడం, చేయబూనడం-అనేక అనర్థాలకు మూలమై, తద్వారా, సమాజ సమగ్రతకు ఐక్యతకు విఘాతం కలుగుతుంది.

ప్రజా క్షేమం – ప్రభుత్వ
దయా దాక్షిణ్యం కాదు
ప్రజాస్వామ్యానికి . . . .
అది కనీస బాధ్యత'

ఆహారము-ఆచారము-విహారము-వ్యవహారము, అదుపులో అనుకూలతలతో వుంటే, శరీర ఆరోగ్యం-మానసిక స్వస్థత హాయిగనే వుంటాయి. మానసిక స్థితి - దాని యిష్టత, అయిష్టతలే మనిషి జీవితానికి వ్యక్తిత్వాన్ని, వ్యక్తిగత రీతిని నిర్ణయిస్తాయి. అయితే అందుకు, అన్నివేళలా, అన్ని సందర్భాలలోనూ, వాస్తవమే ముఖ్యం కాకపోవచ్చు-నిజమే నిర్దేశితం కాలేదు.

పుట్టుక-దాని ప్రేరణ, దాదాపు ఒకే తీరుగ, రీతిగ, వున్నప్పటికి మరణ వేదన-దాని విధానం పలు రకాలుగ వుంటుంది. బహుశా, జీవిత-జీవన మార్గ స్వరూప స్వభావాలే యిందుకు కారణం కావచ్చు.

‘మనసు – జీవితం, మంచిగా ఉంటే
క్రాంతి – శాంతి, కలిగే ఉంటాయి’

# THE BITS
111

ఉన్నదాన్ని వాడుకోవడమే మనిషి(జీవి) చేయగలిగేది. (వస్తు) వినియోగ విధాన స్వరూప స్వభావాలకు అనుకూలంగ, ఆకారాలు వాటి పేర్లు అనేకాలుగ వుంటాయి. జీవిత ఉపయోగ ధ్యేయం, ప్రకృతి వనరులను వెతికి..... వాటినుండి ప్రయోజనం పొందడమే! ఇది సహజం కూడ.... అలాగే, స్పిరిచ్యువల్ (ఆధ్యాత్మిక) సోర్సెస్‌ను ఆశ్రయించి, తగిన స్థిర ఫలితాలను ఆశించడం అంతకంటే శాంతియుత, సుఖదాయకం.

'మనిషికి అవసరం – గాలీ, నీరు, ఆహారం
మనసుకు కావాలి – తెలివి, జ్ఞానం, ధ్యానం'

## THE BITS
## 112

విలేజీలలో, ఫ్యూడల్స్ (భూస్వాములు) పట్టణాలలో (కపట) క్యాపిటలిస్టులు (పెట్టుబడిదార్లు)..... వీరే రాజకీయులై, రౌడీయిజానికి అవినీతికి - రాజపోషకులై, (ప్రజా) పాలకులుగా - అధికారులు (బ్యూరాక్రాట్లు)గా సమాజంలో ప్రత్యేక, (ప్రివిలేజ్) వర్గంగా వేరుపడిపోయి, రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థకు అతీతంగా, ప్రజాస్వామ్యాన్ని వాడేసుకుంటూ, ప్రజాధనాన్ని పంచుకుంటూ, కుటుంబ సంపదను పెంచుకుంటూ, దేశ స్వాతంత్ర్యాన్ని హాయిగ అనుభవిస్తున్నారు.

రౌడీలు-రక్షకభటులు-రాజకీయ బ్రోకర్లు........., వీరికి రక్షక వలయంగా 'పారాహుషార్' చేస్తున్నారు,.............

ప్రజల బ్రతుకులు మామూలే - ప్రభుత్వ ఉద్యోగులు మామూళ్ళే!

మతం-మనసుకు మత్తు కలిగించరాదు. ఉత్తమ స్థాయికి దాన్ని ఉత్తేజపరచాలి. అయినా మానవ మనసు, మూఢత్వానికి ఒకసారి అలవాటు పడితే చాలు, అది అతిత్వరలో మూర్ఖత్వానికి - మొండితనానికి చేరుకుంటుంది. అప్పటి దాని విశృంఖలతకు - వినాశ విన్యాసాలకు అదుపు ఆంక్షలుఉండవు.

'కావాలి ప్రగతి మార్గం – మానవ జాతికి
వదలాలి మానవ మత్తు – మతానికి
మార్చాలి అది మనిషిని 'స్వయం జీవిగా'
మార్చేదెవరు ? మంచిని కూర్చేదెవరు ?
మనిషే ! మేధస్సు, మొరాలిటీ కల మానవులే'

వడ్డించిన విస్తరికంటె, సిద్ధంచేసిన 'బిస్తరి'కంటె, ఆ రెండింటినీ స్వయంగా అమర్చుకోవడమే ఉత్తమం.

వడ్డించిన విస్తరిలోని పదార్థాలు, మన యిష్టానికి తగినట్లుగ వుండకపోవచ్చు, పైపెచ్చు, మనకు వీలైన టైంలో, 'తాపీ'గా, విస్తరి ముందు కూర్చోడానికి వీలులేకపోవచ్చు...... వడ్డించిన వెంటనే వాటిని, ఆరగించే పని మొదలవ్వాలి మరి! ఆలస్యమైతే, అవి చల్లారిపోవచ్చు. అయినా తప్పదు వాటిని తినడం. 'బిస్తరి' విషయమూ అంతే మరి!

ఏదైనా స్వార్జితం-స్వయంకృషి చాలా చాలా విలువైనది. గౌరవనీయమైనది కూడ. పరాన్నభోక్తది, పరాధీన బ్రతుకే గదా!

'కృషిలేని బ్రతుకు – రుచిలేని భోజనమే
మనసు లేని మాట – వాసన లేని కుసుమమే!'

విద్య జీవిత వినియోగానికి; బుద్ధి వికాసానికి అన్వయం కావాలి. అలాగే రాజకీయం, అవినీతికి రాజబాట (హైవే) వేయకూడదు. వ్యక్తి పూజ, పరస్పర ద్వేషం - వ్యక్తిగతం - యిందుకు విరుద్దం..... ప్రజాస్వామ్యం-ప్రజల క్షేమానికి; రాచరికం పాలకుల స్వార్ధానికి అధికారానికి; యిది సాధారణ ధర్మం. అయినా ప్రజాస్వామ్యం మేలిముసుగులో, రాచరికం రాజ్యం చేస్తూ వుండడం, నేటి భారత్ అనుభవం. ప్రజాపాలకులు ప్రభువులై, ప్రయోజనాలను స్వంతం చేసుకుంటూ, ప్రజాసేవకులుగ నటిస్తున్నారు.

అలాగే........ లౌకికరాజ్యం... 'లౌ' (Love) కిక్ రాజ్యమైంది.

## THE BITS
## 116

ద్వేషిస్తే చెడ్డవారిని ప్రతీకారేచ్ఛతో వారు మరింత చెడ్డవారు కావచ్చు, ద్వేషించి చెడును - దూరం చేస్తే దానిని, మేలు కలుగుతుంది. అలాగే - మంచి వారిని మరింతగా, అవసరానికి, అర్హతకు మించి, స్థాయినిపెంచి, మెచ్చుకుంటూ, పొగిడేస్తోంటె వారిలోని 'మంచి' నానాటికీ ముదిరిపోయి, వారికది 'బోర్'కొట్టి, చెడును స్వాగతించవచ్చు. ఏమో మరి?

'కొవ్వు కావాలి కొలెస్ట్రాల్‌గా శరీరానికి
పువ్వు కావాలి మనసు ఉల్లాసానికి
పువ్వు రేణువులు అయితే ఎలర్జీ
కొవ్వులో శాతం అయితే బ్యాడ్ కొలెస్ట్రాల్
కొవ్వు–పువ్వు పగబట్టినట్లే అవుతాయి'

## THE BITS
## 117

కత్తి-కలం, వాటిని పట్టుకున్నవారికి బానిసలే. తప్పదు, వారి మనసు చెప్పినట్లు చేయడం. వ్యక్తి సంస్కారం - సభ్యత - మానవత - ఆ రెండిటినీ ఆపరేట్ చేస్తాయి.

కాని, ఒక్కోసారి, కలం-కత్తి పట్టినవారే, యితరులకు అమ్మకమైపోతే...... వ్యక్తిగతం-అది ఏదైనా, ఎటువంటిదైనా, స్వంతానికి, స్వతంత్రంగా పనిచేయలేదు సుమా!

'వ్యక్తిత్వ వృద్ధికి – వ్యవస్థ మార్పిడికి
సైలెంట్ ఆయుధం – సాహిత్యం'

ఆశ-జీవితానికి కార్యరూపవేం! 'కర్మ' నిర్వహణకు అది కారణమేగదా! అది కాస్తలేని స్థితిలో-జీవిత గతి ఏంకానూ......? కారణ-కర్మ-కార్య ఫలితం మనిషితో సహా ప్రతి జీవికి ప్రకృతి అవసరమే! పరిమితి ప్రకృతి ధర్మం. దానిని గుర్తించడం మనిషికి ధర్మం - కాకపోతే విరుద్ధ ఫలితం తప్పనిసరి - అయితే - సాధారణం-మనిషి మినహా ప్రతి జీవి, ప్రవృతి హద్దను దాటిపోవు సుమా! అది అలవాటు'కావచ్చు'-ఆలోచన కాకపోవచ్చు.

'జీవకోటి తీరులో కాక
జన్మ ప్రత్యేకత కలిగిన జీవిగా
మనుగడ సాగించాలి – మానవ జీవితం'

## THE BITS
119

తాను కోరింది జరిగినప్పుడు, తన గొప్పతనాన్ని, సమర్థతను భూతద్దంలో చూచుకుని మురిసిపోయేకంటె..... అందుకు విరుద్ధం అనుకున్నది జరిగినప్పడే, చిత్తశుద్ధిగా, అందుకు కారణ లోపాన్ని గుర్తించాలి-కార్యసాఫల్యత మనసుకు తృప్తినిచ్చినా-కార్య విఫలత, ఆత్మపరిశీలనకు, వాస్తవ గుర్తింపుకు ఉపయోగపడాలి - స్వయంక్రమశిక్షణ, మనసుకు మేలుచేస్తుంది.

‘కాదు మార్గం దేనికీ – నైరాశ్యం, వైరాగ్యం
జీవించుటే ధర్మంగా – అదే జీవిత ‘కర్మా’ర్థం. . .

ప్రేమికుల మనసులు ఒకటవుతాయంటారు. ఇది సాధారణ ఉవాచ-ఊహ మాత్రమే, అది తప్పు, ఆ యిద్దరి మనసులు, పరస్పరం పలకరించుకోడానికే పోతూ వుంటాయి. వాటి తిరుగుటపా తప్పదు. ఇది షంటింగ్ సూత్రమే! 'స్వార్థం' అదుపు తప్పితే, శరీరాలు రెండూ కాసేపు చేరువు అవడం-వేడి చల్లారడమే జరిగేది ఆ యిద్దరికీ.....!

'కళ్ళు వొళ్ళూ కలిగిస్తాయి కామాన్ని – మోహాన్ని
ఏకాంత సమీపత – ఏకం చేస్తుంది ఇద్దరినీ ఒకరిగా
వేడి తగ్గి విడిపోయి – వద్దనుకొంటారు అప్పటికి
చర్విత చరణం అది – మంచికి మరణం, శరణం'

సృష్టి ఏకత్వం దాని నిర్మాణ సూత్రంలో! భిన్నత్వం, దాని నిర్మూల(స్థితి మార్పు) నానికి కారణం అవుతుంది. వస్తువు (పదార్ధం) భిన్నతను సహజంగానే కలిగి వుంటుంది, దాని చేరిక/తయారీలోనే - ఆకృతి భిన్నత, వినియోగ వికృతి సహజం. అయినా, దాని తత్వం (నిర్మాణ మూల సూత్రం)లో, ఏకతే వుంటుంది. దాని గుర్తింపే జ్ఞానం......

కూడేది పదార్ధం – కూర్చేది యదార్ధం
కారణం ఆధ్యాత్మికం – కనుగొనేది సైన్సు
ఇదే సత్య జ్ఞానం !’

సుకర్మ నిర్వహణ సుఖాన్నిస్తుంది ప్రాణికి; దాని జీవితానికి. ధర్మనిర్వహణ, విధిపాలన, ధన్యతనిస్తుంది జీవిత సార్ధకతకు.  వ్యర్థత జన్మ విరుద్ధతే మరి!

ధర్మం, కార్యనిర్వహణకు తోడ్పైతే, అది జీవిత జ్ఞాన పరిపూర్ణతకు-మానవ జన్మ ప్రత్యేకతకు, సార్ధకతకు ఆధారమవుతుంది.  తద్వారా సుఖం - సంతోషం - శాంతి - ఆనందం వ్యక్తికి స్వంతం అవుతాయి.

‘తోడైతే ధర్మం కర్మకి – అదే ‘కర్మ యోగం’
లోనైతే కర్మకి ధర్మం – అది ‘తమో యోగం’
సత్యం, ధర్మం సమైక్యతే – ‘జ్ఞాన యోగం’
ఉంది మతం, మరో మార్గంగా – ‘భక్తి యోగంగా’

నిత్యం పోరే యిల్లాలితో కాపురం....... నల్లుల మంచంలో నిద్రలాంటిదే! అనుమానం మొగుడి అనురాగం, ఆరాటం - ఏటి ఒడ్డు కాపురమే! అవసరాలే జీవితాలకి తెరచాపలైనప్పుడు - అందులో ప్రయాణం ఎవరికోసమో కాబోదు. అవసరం - అవకాశం - సాధారణంగ, ఈ రెండే జీవి/ముఖ్యంగా మనలో మనసులను నడిపిస్తూ వుంటాయి. ఇది కాదనుకోవడం, ఆత్మవంచనే కావచ్చు.

‘ప్రేమించిన స్త్రీ ప్రవేసిస్తే – జీవితంలో
కామించిన పురుషుడు కాలదన్నుకొంటాడు
కావల్సింది లేదని
కోరికల గూటిలో కాపురం కోరే కోమలాంగికి
మగవాడి ప్రేమ – పగవాడి నీడగా ఉంటుంది’

# THE BITS

124

లైఫ్ (జీవం) సెల్ఫ్ (Self) గా, సెల్ఫ్-మనసుగా మారినట్లే, పరిణామం చెందినట్లుగనే - ధ్యానం ద్వారా మనసు కూడ, అంతరాత్మగ.... ఆత్మగ, ప్రస్థానం జరిగితే,...... అది పరమాత్మను చేరడం, చేరిపోవడం సులువే!

ఈ స్థితినే జన్మరాహిత్యం/మోక్షం/నిర్వాణంగా, వివిధ తాత్విక చింతనతో అనుకోవడం వుంటుంది.

ప్రాణశక్తికి శరీరం – జీవ కణం
కణాల కూర్పు – జీవి శరీరం
శరీర స్పందన ప్రకృతిలో – మనసు
మనసు ప్రస్థానంలో మరో మజిలీ – చేతన
చేతన ఉన్నతి – అంత:కరణ
అంత:కరణ అత్యున్నతి – ఆత్మ
ఆత్మ మాత్రుక – విశ్వాత్మ
జీవాత్మ ప్రస్థానమే . . . . . . . . . . . . .
పరమాత్మ సాన్నిధ్యం (మోక్షం)'

ది రివల్యూషనరీ వాక్ ఆన్ యాన్ ఇవల్యూషనరీ ట్రాక్ (The revolutionary walk on an evolutionary track) . ఇట్ ఆట్ టు బి ది మోటో ఆఫ్ ది హ్యూమన్ (It ought to be motto of the human). ది హ్యూమానిటీ యీజ్ ది గాడ్ ఆర్ టు బి కన్సిడర్డ్ యాస్ ది గైడ్. అలాగే, మనిషి మనసుకు, మంచిగా ఉద్దీపనను (ఇన్‌స్పిరేషన్) కలిగించే సాధనంగా మతం పనిచేయాలి; అదే దానికి ధ్యేయం కావాలి. అందుకు భిన్నంగా, ఉద్రేకాలను రెచ్చగొట్టి, ఉపద్రవాలను తెచ్చిపెట్టేది మాత్రం, మతం కాదు.

‘దైవ భావానికి అంకితమై
తనలోని మానవత్వాన్ని
మరింత వృద్ధి చేసుకొంటూ
దివ్యత్వాన్ని పొందటం
మానవ జాతి ధ్యేయం కావాలి’

ది సివిలిటీ ఆఫ్‌ది ఫెసిలిటీ అండ్ ఇట్స్ ఫెలిసిటి ఈస్ టు బి లిమిటెడ్ బైది హ్యూమానిటీ! (The civility of the facility and its felicity is to be limited by the humanity)

వల్లించే నీతి సూత్రాలు సహస్రమైనా - శతసహస్రమైనా....., ఆచరణ పరిణామమే వాటికి ప్రమాణం కావాలి....... అలాగే, ఆరోపణకు, దాని నిరూపణ మేలు. నిరూపణలేని ఆరోపణ ఆ వ్యక్తి స్థాయిని తగ్గించి వేస్తుంది. చెప్పి ఒప్పించడంతోపాటు, చేసి మెప్పించడం ముఖ్యం కదా! ఆత్మపరిశీలన ఆచరణను దాని, సవ్యతను గుర్తు చేస్తుంది.

'అడిగే తీరు – ఆలకించే పద్ధతి
తెలియాలి తేటగా !
వాదనకు లేదు వీలు – నమ్మకంలో
జ్ఞానానికి లేదు తావు – మూఢత్వంలో'

పాలలో కలిసిపోయిన నీటిని, ప్రత్యేకించగలదు(ట) రాజహంస. ఆ విధాన మూలం పూర్తిగ సందేహ నివృత్తి కాదు. అయితే, ధ్యానం ద్వారా మనసును, భౌతికం (శరీరం)లో నిక్షిప్తమైన దివ్యత్వాన్ని/ దైవత్వాన్ని వేరుగ దర్శించవచ్చు. మరి, ఇందుకోసం మనసు రాజహంసగ కావాలిగదా మరి!..... మతం యిందుకు తోడ్పడితే మంచిదే!

మానస సరోవరం, జీవనదులకు జన్మనిచ్చినట్లే; మానవ మనసు, దివ్య జీవితానికి కారణం, మూలం కావాలి.

'ప్రారంభిస్తే ధ్యానం – వస్తుంది ప్రశాంతత
నేర్చుకొంటే – అక్షరాలు, గుణింతం
అదే వస్తుంది చదవడం – గణితంతో సహా
పాండిత్యానికైనా ప్రాధమికం ఇదే
ప్రశాంత చిత్తం – పురోగమిస్తుంది ప్రస్థానమ్‌గా !'

మనసు-శరీరము....., యీరెండిటి సమన్వయితే జీవితం అని అనుకుంటె,... శరీర బాధ-మానసిక వ్యధ, దేనికదే భరించడం కష్టంగా వుంటుందనుకున్నప్పుడు...., ఆ రెండిటినీ ఏక కాలంలోనే అనుభవించాలంటే............ సాధారణ స్థితిలో జీవిత విరక్తి కలుగుతుంది..... ఆ స్థితిలోనే మనసుకు అవసరమవుతుంది నిగ్రహం!

'నిగ్రహం వుంటే (మనసుకు)
విగ్రహం (పూజ) అవసరం ఉండదు'

## THE BITS
## 129

మనిషి మనసు కుచ్ఛితము-సంకుచితము, కారాదు సుమా! అది అన్నివేళల ఖచ్ఛితంగానూ-ఉచితమైనదిగానూ వుండాలి.... మనసంటె దాని అర్ధం తెలియకపోయినా, జీవిత, జీవన గమనం దానితోనే వుంది. మంచి / చెడుల విచక్షణ దానికి అలవాటు చేస్తే-గాలి వాటంగా అది పనిచేయ లేదు. మనసు అదుపులో వున్న మనిషి జీవితం, తృప్తిగనే వుంటుంది.

'మంచి చెడుల మమేకమే మనిషంటే
చీకటి వెలుగుల చేరికలా
మంచిని తేవాలి పైకి – చెడుని తొలగిస్తూ
అందుకు కావాలి వివేకం, విషక్షణ'

నినాదాలు, వివాదాలు మాత్రమే, విధానాలను వ్యవహారాలను మార్చలేవు-పరస్పర అవగహానతో సామరస్యతే, సమస్యలకు పరిష్కారాన్ని చూపగలదు. ఆ మేరకు మనిషి సమర్ధతను కలిగిన వ్యవహార్త కావాలి.

ద్వేషించడం దోషమే సుమా మానవతకు. అసూయ, మనసును మంటపెడుతూ, మనిషికి ఎన్నోతంటాలను తెచ్చిపెడుతుంది. ఆ స్థితిలో, తన మనసే తనకు శతృవై, శతృత్వాన్నే చూపిస్తుంది ప్రతిచోట-ప్రతివారిలోనూ. మిత్రత్వమే మనిషికి మంచిది. 'ప్రేమ' యిందుకు భిన్నం.

బీజంలో జీవం వుంటుంది; మొలకెత్తడం ద్వారానే, దాని వ్యక్తత వుంటుంది; ఆ తరువాత మాత్రమే, దాని స్థితికి భవిష్యత్ వుంటుంది; అయినా, అది, దానికి లభించే భద్రత మేరకే సుమా!

అలాగే మానవ మనసులో నిక్షిప్తమైయున్న సూక్ష్మాతి సూక్ష్మ దైవాంశ / దివ్యాంశ, మనిషి ఆత్మానుభూతిని పొందడం ద్వారానే, అది వ్యక్తమవుతుంది. అవ్యక్తత అజ్ఞాతమే!

'విశ్వాత్మ ఒక్కటే – వ్యాప్తం, సర్వం
నిక్షిప్తం కాదు – మనిషిలో అది
సంక్షిప్త సూక్ష్మం – అది మనసు హృదయంలో
ధ్యాన సాధనలో ఉంది – అది
సర్వాత్మను చేరుకొనే – ఆత్మగా !

'యోగా' అంటె లీనం; ధ్యానం, దానికి దారి. 'భోగా' యిందుకు విరుద్ధం. అనవసరతను 'అతి'గా అనుభవ వుపయోగమే భోగం అనాలి.

యోగం-ఉపయోగం ఒకటికాలేవు. ఒకటి శాశ్వతం, మరొకటి...... అప్పటికే పరిమితం. అయితే, ఆధ్యాత్మిక యోగం మాత్రమే శాశ్వతను కలిగి వుంటుంది. గ్రహయోగం వగైరాలు యిందుకు సంబంధించినవి కావు. జీవితావసర అనుభవం (ఉపయోగం) భోగం కాబోదు.

'కలిస్తే కర్మయోగానికి – జ్ఞాన యోగం
కలుగుతాయి భౌతిక సుఖం – ఆధ్యాత్మిక ఆనందం
సిద్ధిస్తాయి జన్మసార్ధకత – జీవిత పరిపూర్ణత
తెలియాలి మనిషికి – యోగమంటే, జ్ఞానమంటే !'

ఆత్మవిశ్వాసం ఆచరణ సాధ్యతకు సమీపంలోనే వుండాలి..... వ్యక్తిగత ప్రాధాన్యతకంటె, విషయ సాఫల్యతకే అవకాశం ఎక్కువగా వుండాలి. అలవాటు మనసును బానిసను చేస్తే, జీవితం యాంత్రికమై వ్యక్తి నియంత్రణను కోల్పోతుంది. దానికే మనసుకు నిగ్రహత అవసరం. అలాగే, 'నిజం' ఏమిటో తెలిస్తేనే, నిజాయితీగా వుండడం సులభం. 'పాపం' అంటే ఏమిటో, ఎందుకో తెలిస్తే దాని జోలికి దూరంగ వుండగలం.

# THE BITS

## 134

సనాతనము-నూతనం, యీ రెండూ పరస్పర విరుద్ధాలు కాకపోయినా, వీటికి ధృవాల భేదం వుంది. మార్పును కోరనిది. (అది ఎలాగూ తప్పదు) సనాతనమనుకున్నా. దానికి శాశ్వత లేదు.

'కలిగించడం' ద్వారా యేర్పడేది సానూతనత. (నూతనం) ఇది పదార్థ సహజతే! మార్పు దానికి ఉనికి. నిత్య మార్పు దీని తత్వం..... ఇది వస్తువాకృతిని కలిగివుంటుంది. అలాగే భిన్న రూపం, వివిధ ప్రయోజనం, దీని గుణం.

వినియోగంతో ఏర్పాటు, వియోగం(దూరంకావడం) దీని లక్షణం. దీనిని జీవ పదార్థ ప్రకృతి సహజతగా భావించవచ్చు. సమీపత సహజమైనది, దూరం కావడాన్ని ధరించే వుంటుంది.

## THE BITS


పిచ్చి పిచ్చిగా పాడుతూ... పచ్చి పచ్చిగా వాగుతూ......... 'నిక్కచ్చిగా నీ వాడినే'; అన్నంత మాత్రానే, నమ్మి గుమ్మైపోవడానికి, ఆడవాళ్ళు అంత పిచ్చివాళ్ళా-చచ్చువాళ్ళా-రెచ్చిపోయి ఉచ్చులో పడడానికి, రొచ్చులో జారడానికి?

మనసుకి ఆడతనం-మగతనం హార్మోన్ల ప్రభావమేగాని, ఆకార ప్రకోపం కాదు. 'ఇష్టం' మనసుకు బలహీనత కావచ్చు. కాని, అది హీనతను జీవితానికి తెచ్చి పెట్టరాదు.

వ్యక్తిత్వం ముఖ్యం - దీనికి జండర్ లేదు.

'ఆకర్షణ – దాసోహానికి, బానిసత్వానికి
కారణం, మూలం – కాకూడదు
ప్రేమించి కామించగలదేమో కాని – మనసు
కామించి మాత్రం ప్రేమించలేదు – హృదయపూర్తిగ'

రాచరికం, ఎప్పుడు ఎలా ప్రారంభమైందనేదానికి, స్పష్టమైన ఆధారాలు లభించినప్పటికి, దాని స్వరూప స్వభావాలు తరతమ భేదాలతో మానవజాతిని, నేటికీ వెంటాడుతూనే వుంది; వేటాడుతూనేవుంది.

కాలానుగుణంగా అప్పటికి అవసరమైన పేర్లు మార్చుకుంటూ, ఆ రాచరికమే-అవిచ్ఛిన్నంగా ప్రజలపై నియంతృత్వ పాలనను సాగిస్తూనే వుంది. రాజభక్తి, ప్రభు భక్తిని తెలియచేసుకుంటూ, సామాన్య ప్రజలు, తమను ఏలేవారిని దొరలుగ, ప్రభువులుగ కొలుచుకుంటూనే వున్నారు.

దర్బారు భోగాలు, దర్జాలు పాలించేవారికి, గర్భదరిద్రం ఏలబడే కోట్లాది ప్రజలకు నిత్యవారసత్వమై, సాగిపోతూనే వుంది ప్రగతి మార్గంలో! ప్రజలను మోసం చేయడమే, ప్రజాస్వామ్యమా!

# THE BITS
137

మతం-రాజకీయం; మనిషికి శాంతి సుఖాలను కలిగించాలి; అసలు అవి అందుకే ఉద్దేశింపబడినాయి. కాని, అందుకు భిన్నంగా, ఆ రెండూ పరస్పరం రాజీ కుదుర్చుకుని, ప్రత్యక్ష-పరోక్ష రీతిలో ప్రజలను దోపిడీ చేయడం, మానసిక బానిసలుగా తయారుచేయడం స్వతంత్రభారత్‌లోనూ జరుగుతూనేవుంది.

ప్రజాశ్రేయస్సే ప్రధానంగ ఎంచి, నైతిక స్థాపన, ఆర్థికవృద్ధి. ఆధ్యాత్మిక ఉన్నతికి ఆ రెండు సమైక్యంగా కృషిచేస్తే; ఎంతోమేలు మానవులకు.

మంచి మనస్సులైతే – మతమూ, రాజకీయమూ
మరీచక (ఎండమావి) కాదు – శాంతి సామరస్యం

రోడ్లన్నీ 'రోమ్'కు చేరేసంగతి ఎలావున్నా......, స్వతంత్ర భారత్ లో, ప్రభుత్వ పాలనాధికారాలన్నీ, ప్రధానమంత్రి చేతికి చేరిపోయాయి. అధికారపార్టీ ఆధిపత్యం-ప్రభుత్వాధికారం, యావత్తూ ప్రధాన మంత్రికే దఖలు చేసింది రాజ్యాంగం. రాజకీయ 'పార్టీ'ల విషయంలో రాజ్యాంగానికి ప్రత్యక్షజోక్యం లేక పోయిన, ప్రభుత్వ యేర్పాటు ద్వారా జరుగుతున్నది అదే!

వలస పాలనలో ప్రభుత్వాధికారం, వైస్రాయి చేతిలో వున్నప్పటికి, చక్రవర్తి అధికారానికి లోబడి వుండేది; అలాగే న్యాయవ్యవస్థ, ఫెడరల్ కోర్టు కోర్టుతో పూర్తికాకుండ, ప్రివీకౌన్సిల్ ఆఖరి మెట్టుగావుండేది. అయితే స్వతంత్రభారత్‌లో దేశపాలనాధికారం-ప్రజాస్వామ్య ముసుగులో - ప్రధానమంత్రికి వ్యక్తిగతమైపోయింది ప్రత్యక్షంగా - న్యాయ వ్యవస్థ స్వరూప స్వభావాలను నిర్ధేశించే అధికారాన్ని కలిగి వుండడం - దాదాపు న్యాయ వ్యవస్థపై అధికారాన్ని కూడ, పరోక్షంగా ప్రధాన మంత్రికే దఖలుపడింది. ఇదే.... భారతరాజ్యాంగ ప్రత్యేకత!!!

THE BITS



సమాజంలో 'స్త్రీ' జాతి అన్యాయమైపోతోందని, పురుష అహంకారంతో అణగద్రొక్కబడుతోందని, వరకట్న పిశాచానికి బలైపోతోందని, వ్యాసాలు వ్రాయడం-ఉపన్యాసాలు దంచడం, అడపాదడపా ఉద్యమాలను లేవదీయటం, రాజకీయ ఫాషన్ అయిపోయింది.

స్త్రీకి జరిగే అన్యాయంలో 'స్త్రీ'పాత్ర ఎంత? తమవంతుగా, ఆ విషయంలో జరుతున్న 'న్యాయం' ఏపాటిది? అనేరీతిలో, ఆత్మపరిశీలన చేసుకోవడం, ఉద్యమకర్తలు, అలవాటు చేసుకుంటే, తద్వారా స్త్రీజాతికి ఎంతో మేలు కలుగుతుంది. అందుకు భిన్నంగా మీడియా పబ్లిసిటీకే మోజుపడిపోవడం, ఉద్యమలక్ష్యం, లక్షణం కాబోదు. మానవతా సమానతను ఆదరించాలి; ఆచరించాలి.

'ఉబుసుపోక తీర్మానాలు – పోచుకోలు ప్రసంగాలు
కట్నాల రాట్నాలు – పట్నాల పొట్లాలు
స్త్రీ భుక్తికి, ముక్తికి, విముక్తికి
వర్తిస్తాయా – ఆర్తిని గుర్తిస్తాయా ?
స్త్రీలేని సమస్య – స్త్రీలకు ఉంటుందా ?

భూగోళం (ప్రపంచం) దృష్టితో చూస్తే....., మానవుడుగాను, (ఖండం) దేశం పేరుతో అనుకుంటె పౌరునిగాను - దరిమిలా, కులం - మతం - వర్గం - పార్టీ - ప్రాంతం - కుటుంబం (రిలేషన్‌తో) వరుస వావి-మొదలైన విభాగాల పేర్లతో, మానవ సమాజం, ఏకత్వ భిన్నత్వాలతో వుంది. అయితే, మానవత్వం - మానవ ధర్మం ప్రకృతి-దాని సహజత...... ఇలాంటివి మానవజాతి అంతటికీ చెందిన విషయాలే!

నాగరికత-సంస్కృతి-విజ్ఞానం, మొదలైనవి మానవాళి భిన్నత్వాన్ని సూచిస్తున్నా..... అన్నింటిలోనూ అంతర్గతంగా వున్న మానవత్వం-(మానవ) జాతి, (మానవ) లక్షణం, తరతమ భేదాలతో, ఒకటిగనే వుంది.

ఈ ఉమ్మడి ధర్మాన్ని, వాస్తవాన్ని, సహజతను గుర్తించి వర్తించడం, మనిషికి అతి ముఖ్యమైన విషయం-మానవ జన్మ ప్రత్యేకత, భిన్నత్వంలోని

# THE BITS

141

పురుషుడు, లోని కామం, కోరికను తీర్చి, తృప్తినివ్వగలగినది శక్తి రూపిణి స్త్రీయే కనుక, ఆడదానిని కోరడం; చేర్చుకోవడం అందుకు మగవాడి ప్రయత్నం సహజమేమరి, సక్రమరీతిలో!

ప్రకృతి స్వరూపిణి అయిన స్త్రీలో, పునరుత్పత్తి - ఋతు ధర్మం కనుక, దానికి అవసరమైన 'కార్యం'కోసం, స్త్రీ; పురుషుణ్ణి చేరుతుంది...... 'ఆశ', స్త్రీకి సహజం-కోరిక దాని ఆరాటం, పురుషునికి సహజమే! కేవలం భాషాపరంగాకాక, విస్తృత పరిధిలో యీ మాటలను అర్థం చేసుకోవాలి.....

ప్రకృతి(స్త్రీ)-పురుష సహజ సంబంధంలో, సంసార యేర్పాటు ఒక ముఖ్యమయిన భాగం. ఒక విధంగా, ఇది మానవజాతికే పరిమితం కాదు. సృష్టిలోని జీవులలో, అధిక భాగం యిదే బంధాన్ని, ఏదోరూపంలో కలిగివుంది; అయినా, జీవులలో ప్రత్యేకతను కలిగియున్న మానవజీవికి న్యాయబద్ధ సంసారవిధి,తప్పనిసరి.....అయితే బ్రహ్మచారులు-ఒంటరివాళ్ళ సంగతి ఎలాగోమరి!

'కారాదు అవసరం – కాపరానికి ఆధారం
చేరిన జీవులు రెండూ – భార్యా భర్తగా
కలసి పోవాలి – మనసులు రెండూ ఒకటిగా'

# THE BITS

142

'పరిణామం', పక్వానికి, పతనానికి చేరువచేస్తుందా? ప్రారంభానికి పూర్వం కూడ, పరిణామక్రమం ఏదో రూపంలో వుండాలికదా! అలా కాకపోతే, పరిణామ సూత్ర ధ్యేయం, వాస్తవికత, ప్రశ్నార్ధకమవుతాయి.

పరిణామం, వస్తు పతనంతో పూర్తవుతుందా? అలా కాకూడదు మరి! అదే అయితే, దానికి ప్రారంభం వుండే అవకాశం సందేహమే! కనుక, 'పరిణామం', నిరంతర ప్రక్రియ. క్రియ-ప్రక్రియ దాని ప్రారంభం లేదా పుట్టుక, పక్వం-పతనం అంటూ 'హద్దు' వుండడానికి వీల్లేదు. అయితే, పరిణామ ప్రభావంలో చేరే పదార్ధం, దాని వికార విశేషాల తత్వం, అలా పదార్ధ సంబంధమైన ప్రతి అంశం, మార్పుకులోను కావడం తప్పనిసరి!

అయితే, పరిణామం-మార్పు, ఒకటి కాదు. పరిశీలన, కారణం-కార్యం-మార్పు-దాని ఫలితం-వస్తు వాస్తవానికి యిది అనివార్యం. పరిణామం-పదార్ధం అవినాభావ సంబంధాన్ని కలిగి వున్నాయా? తత్వం యిందుకు భిన్నమా అనేది తాత్విక చింతనే!

వస్తువాస్తవం భౌతికం-ప్రకృతి, ప్రపంచం......... దాని తాత్విక సత్యత ఆధ్యాత్మికం-ఈ రెండిటి సన్నిహితం-సమీపత కాదనలేనిది. ఒకటి విషయుజ్ఞానం-వినియోగం, అస్థిరంరెండవది సత్యజ్ఞానం, శాశ్వతం-అనుభూతియుతమైన ఆనందం.

పదార్థ సూక్ష్మత-దాని 'శక్తి' వ్యాప్తత....... అలాగే, జీవాత్మ సూక్ష్మత-పరమాత్మ(విశ్వాత్మ) సర్వత, సంపూర్ణత (Absolute) అత్యంత సమీప ఉనికినే కలిగివుంటాయిశరీరము-ప్రాణశక్తి మనస్సు-దీనిలోని విశ్వాత్మ సంబంధ జీవాత్మ, పదార్థసూక్ష్మత, దానిలోని న్యూక్లియస్ పేరున శక్తి (ఎనర్జీ నిక్షిప్తత......,) అంత: బాహ్యతలను కలిగి వుంటాయి. ఇది తెలియడం జ్ఞానం.

'పదార్థం ఏ రూపంలో ఉన్నా
అది పరిమితిని కలిగి ఉంటుంది – ఫినిట్
ఎనర్జీ ఏ రూపంలో ఉన్నా
అది అనంతం, సర్వవ్యాప్తం – ఇన్‌ఫినిట్
ఆలోచన మొదటి తరహాకి
ధ్యానం రెండవ దానికి చెందుతాయి'

# THE BITS

144

అంతరాత్మ ప్రబోధిస్తే-'ఆత్మ' (Self) ఆలోచిస్తే....... మనసు మాట్లాడితే.... మానవత్వం, మానవసమాజంలో 'ప్రసార'మవుతుంది. అయితే, ఇంద్రియప్రేరిత 'బుద్ధి', అనేది మనసుకు మరో పార్శ్వం. అవసరం, దీనికి నేస్తం. అయితే, వీటి సహవాసం అన్ని వేళలలో ఒకే తీరులో వుండదు. ఒక్కోసారి, యీ స్నేహమే శతృత్వంగా మారి, ఒకదాన్ని మరొకటి లొంగదీసుకుని, ఆధిపత్యం కోసం పరస్పరం ప్రయత్నిస్తాయి; ఏదో ఒకటి, గెలుస్తూనే వుంటుంది. అయితే మరో సందర్భంలో యీ రెండూ, 'రాజీ, వ్యవహారం నడుపుతాయి; వేరొకసారి, వంతుల వారీ, అవకాశాన్ని వాడుకుంటూ వుంటాయి.

ఈ రెండిటి చెలిమి-బలిమి. ఒక్కోసారి, ఆత్మను-అంతరాత్మను, 'సెల్'లో పెట్టి, గొళ్ళెం వేస్తాయి; ఆ కాసేపు అవి రెండూ 'తాండవం' సాగిస్తాయి. ఫలితంగా, మానవత్వం, దైవత్వం మంచితనం, వగైరా సత్ సంబంధమైన 'గుణాలు', తాత్కాలికంగా, వాటి పాదాల క్రింద నలిగిపోతాయి; రాక్షసత్వం, రాజ్యమేలుతుంది.

మనలోమాట! ఇంతకూ, అంతరాత్మ-'ఆత్మ'-మనసు, బుద్ధి...... యిలాటివి, దేనికదే ప్రత్యేక ఉనికిని కలిగివున్నాయా?

హార్మోన్ల ఉద్రేకం-మానసిక ప్రేరణ-యిష్టం, శరీర ఓపిక-వెరశి, 'కామం' అనుకుంటె, దీనిలో స్త్రీ పురుష జండర్ సంబంధమైన భేదం వుంటుంది. ఋతువు (మూడ్/అవయువ సంసిద్ధత) సెక్స్ కలయికకు, ఆడవారికి ఎంతో అవసరం- కోరిక తీరడం మగవాడికి, 'తృప్తి' చెందడం స్త్రీ కి, సెక్స్ సుఖాన్నిస్తాయి. అయితే, మగవారి కోరిక (అవసరం) తీరడం కంటె, ఆడవారి తృప్తే, ఆడమగ వ్యక్తిత్వ మానసికబంధ స్వరూప స్వభావాలను నిర్ణయిస్తాయి.

అనురాగం-ప్రేమ-ఆదరణ-ఆప్యాయత, ఆత్మీయత.... ఇవి కామం-కోరిక-తృప్తి,...... వీటికి అతీతం సుమా!

'కామం ఉంటుంది – కళ్ళలో
అది క్షణ కాలం – కోరిక
ప్రేమ ఉంది – హృదయంలో
అది చిరకాలం – చేరిక'

# THE BITS

146

పారిశ్రామిక ఉత్పత్తి-వ్యవసాయ ఫలసాయం, ఆధునిక విజ్ఞానం-అధికం, అత్యధికం అవుతున్నప్పడు...., పేదరికం-అజ్ఞానం ఎందుకు వృద్ధి చెందుతున్నాయి, పోటీపడి? ఆ మేరకు బూర్జువాలు-పెట్టుబడిదార్లు, వలస విధానం-ఫ్యూడల్ పద్దతులు మరింత పెరిగిపోయి బలసిపోవడానికి కారణం ఏమి?

నాయకులు - ఉద్యమాలు - సమ్మెలు - ధర్నాలు - సత్యాగ్రహాలు - నిరాహార నిరసన దీక్షలు - అమాంబాపతు దినవారీ పబ్లిసిటికి ఎన్నో జరిగిపోతున్నా - పీడితులు - బాధితుల పరిస్థితులు మెరుగపడలేదేమి?

నాయకత్వలక్షణం లేని నాయకులు-సమాజాన్ని చదవలేని వాజెమ్మలు-ప్రజానాడిని-దోపిడీ విధానాన్ని అంచనా కట్టలేని జేజెమ్మలు-స్వార్ధజీవులు-అవినీతి మూర్తులు-కలవారికి అమ్ముడైపోయే తొత్తులు-నాయకత్వ స్థానాలను ఖరీదు చేసుకుని, సంపదను సొంతం చేసుకుంటూ; వారసత్వాలు స్థాపించుకుంటూ-రాచరికాన్ని పోషిస్తున్నారు కనుక......... వెనక నడకతో ప్రగతి సాగుతోంది వ్యవస్థకు.

## THE BITS

147

మించిన స్వార్థం మనిషిని వంచనలోకి తోస్తుంది. అవసరం-దాని స్వరూప స్వభావాలు; మనిషి నిజాయితీకి పరీక్షవంటివి. వైరాగ్యంలో....., వాస్తవం కంటె, వ్యక్తి అపజయం, అలసత్వం-ఆశాభంగం-వీటికే ఎక్కువ పాలుంటుంది. బ్రతికించ లేకపోవడం అలా వుంచితే, వ్యక్తిగా బ్రతకలేక పోవడం నిజమైన చాతగానితనమే!

జీవితం వాస్తవం. జీవించడం ధర్మం. అనుభవ జీవితాన్ని వదిలేసి, 'ఊహ'లోకాల్ని సృష్టించుకుంటూ, కల్పనా జగత్తులో కలిసిపోయి, ఆధ్యాత్మిక ముసుగు వేసుకోవడం, పాపమే!

మతంగాని-ఆ బాపతు మరేదైనాగాని, కర్తవ్యం వైపు, మనిషిని కదిలించి, అదిలించి, కల్పనాజగత్తు మత్తు మైకంలోనుండి, బయటికిలాగి, వాస్తవ జీవితంవైపు మళ్ళించి, నడిపించడం - ధర్మాచరణేసుమా!

'వేదాలు తీర్చలేవు – పేదవారి వేదనలు
పురాణాలు కాలక్షేపం – బ్రతుకు భారం లేనివారికి
మతం ఉంది మనసు కోసం – మత్తు కప్పి నిద్ర చేయ
మనషి పరిపూర్ణతకు మార్గమే లేదా ?'

మానవులలో 'దాహం' అధికమైపోతోంది. ధనదాహం - అధికారదాహం - మత్తు పానీయ దాహం-వ్యభిచార దాహం - యిలా 'దాహం' విస్తరిస్తోంది. ప్రజలలో 'అన్ని'రకాల మోతాదు పెరిగిపోయి నోరార్చకు పోతుంది. రాజకీయ-అధికార దాహం... అన్ని దాహాలకు మూల విరాట్టు!

విశ్వవ్యాప్త దైవశక్తి సంగతి ఏమోగాని, సర్వరంగ ప్రవేశంలో సర్వవ్యాప్తంగా వుంది రాజకీయ అవినీతి-దోపిడీ! నరసంచారం కలిగిన దేనినీ వదలడం లేదు ఆ పిశాచి! విషవృక్షంలా విస్తరిస్తూ-మానవ విలువలను, నైతిక స్థాయిని నానాటికి నాశనం చేస్తోంది యిదే!

'మారని మనసుకు – తీరని కోరిక తోడయితే
ప్రగతి మార్గమే – పతనానికి దారి తీస్తుంది'

చట్ట సభల్లో, మెజారిటీ సీట్లు గెలుచుకున్న రాజకీయ పార్టీ, పాలనాధికారాన్ని పొందుతోంది. ఈ విధానాన్నే 'ప్రజాస్వామ్యం' అని అనుకుంటున్నాం. అది అలాగే పిలవబడుతోంది.

అయితే మెజారిటీ సీట్లు గెలిపించిన ప్రజలు (ఓటర్లు) మాదిరే, మైనారిటీ సంఖ్యలో సీట్లకు ఓట్లు వేసిన ప్రజలు కూడ, చాల హెచ్చు సంఖ్యలోనే వుంటారు. 'ఒక్క ఓటు' అయినా, మెజారిటీని నిర్ణయించే ప్రస్తుత విధానంలో, మెజారిటీ సీట్ల సంఖ్యను గెలిపించిన ఓటర్ల (సంఖ్యలో స్వల్పభేదమున్నా), మైనారిటీ సీట్లను గెలిపించి. ప్రజలను, (వారి సంఖ్య ఎంత హెచ్చుగవున్నా), పరిపాలించ గలుగుతున్నారన్నమాట! ప్రపంచవ్యాప్తంగా యిదే, ప్రజాస్వామ్యంగా చలామణి అవుతోంది.

పార్టీ ప్రజాస్వామ్యం స్థానంలో, ప్రజల ప్రజాస్వామ్యం రావాలి. రావాలన్నా-రానీయరు స్వార్థపరులు.

సాధారణంగ, పుట్టుక-చావు అనేవి, జీవి స్వాధీనంలో వుండవు. అయితే, జీవిస్తూ, జీవితాన్ని గడపడం కూడ జీవి స్వంతంలో వుండదా? కర్మ(ఖర్మ) నియంత్రణలోనే అది వుంటుందా?

ఈ ప్రశ్న మనిషి కోసం వేసుకుంటె, విషయ విస్తరణ ఎక్కువుగా వుంటుంది. శరీరము, మనసు, వాటి ఫంక్షన్సు, బ్రతకడానికి, సరిపోవచ్చు, యే జీవికైనా! అయితే, మేధస్సు, విచక్షణా జ్ఞానం కలిగించే ఆలోచన, మనిషిలో వుండడంతో, బ్రతికే విధానాన్ని మరింత అర్ధవంతంగా, సార్ధకంగా, ప్రయోజన కారిగ, చేసుకోవచ్చు......... ఒక వేళ, మేధస్సు, నాశనాన్ని శాసిస్తే?........ అలా జరగగూడదనే ఆశించాలి మనం.

‘తుచ్ఛ శరీరపు రొచ్చు – ఆత్మకేల ఉచ్చు ?
కోరుటేల ఆత్మ – కోరికల కంప్యూటర్‌ను ?’

ఇష్టం, కావాలనుకోవడం, పొందాలనుకోవడం, దూరం, లేక ఎడబాటును, భరించలేకపోవడం, అందుకు, ప్రాణ త్యాగానికి సిద్ధపడడం- ఇవేవీ 'ప్రేమ' చిహ్నాలు కాదు. అవి, కేవలం శారీరక, మానసిక, బలహీనతల వికారాలు.

'ప్రేమ', నిర్వికారం. రంగు-రుచి-వాసనలకు అది, అతీతం. 'అనుభవం', ప్రేమకి పూర్తి విరుద్ధం. బహుదూరం కూడ! 'అనుభూతి', ప్రేమ లక్షణాలలో ఒకటి మాత్రమే! ప్రేమ; మనసుకు కూడా, అతీతమైంది కనుక, పంచేంద్రియాలకు కూడ, అది అతీతమే! కేవలం, తల్లి వాత్సల్యంలో మాత్రం; అతి సూక్ష్మంగా ప్రేమ మిళితమై వుంటుంది. ఇంతకూ, ప్రేమంటే? మళ్ళీ మొదటికొచ్చిందే, ప్రశ్న!!!

'మత్తు, గమ్మత్తులూ ఉండవు – ప్రేమలో !
మత్తులో ఎన్నడూ – ఉండదు ప్రేమ
మనసు బలహీనతే మత్తు – దేనిలోనైనా'

# THE BITS
## 152

'వెూజు' వెూసం చేస్తుంది, మనిషిని సాధారణంగ. మనసు, సమయానుకూలంగ, మాటను మారుస్తూ వుంటుంది. హెచ్చరిక చేయవలసిన మనసు, మరింత రెచ్చగొట్టి, రొచ్చులోకి తోస్తుంది మనిషి జీవితాన్ని!

బుద్ధికి-మనసుకు గల సంబంధం, ఏమిటో గాని, యీ రెండూ, తోడు దొంగల్లా వ్యవహరిస్తాయి; వేధిస్తాయి, బాధిస్తాయి. ప్రమోదము, ప్రమాదమూ, యీ రెండిటి పనే! ద్వంద్వం, వీటి వ్యవహారం.

అనుకూలంగ వుంటె, తమ తెలివంటాయి. ప్రతికూలమైతే, పొరపాటో, గ్రహపాటో అని, తప్పించుకుంటాయి. పచ్చి అవకాశవాదులే, యీ రెండూ!

'బుద్ధి చిత్తాన్ని సతాయిస్తోంటే
చిత్తానికి మనసు చిత్తం అంటుంటే
మనిషి చేయగలిగింది ఏమిటి ?
మనిషంటే ? మనసు, మనిషి ఒకటి కాదేమో !'

యుగ ధర్మాన్ని నిర్ణయించేది, 'నీతి'! దానికి వ్యతిరేకమైంది, అవినీతి, లేక 'పాపం'గా, పరిగణింపబడుతుంది.

అయితే, కుల-మత-వర్గ-జాతి, తెగ, ప్రాదేశిక భేదాల నీడలో, యీ సాధారణ నీతి-పాపం, వాటి వాటి అర్థాలను, భాష్యాలను, భావాలను, మార్పుచేసుకుంటూ వుంటాయి.

వ్యక్తిగత, సమాజపరమైన, నీతి, అవినీతి, పాపపుణ్యాలు కూడా, వాటివాటి, స్వరూప స్వభావాలలో, స్థాయీ క్రమంలో వేరు వేరుగ వుంటూ, ఏకత్వ భిన్నత్వాలను, పోషిస్తాయి. ఏవైనా, మనిషి క్షేమం, సంఘశ్రేయస్సు, అన్నిటికీ ప్రమాణం.

'నీతి శాస్త్రాలు – మత బోధనలు
నిలదీయలేవు మనిషిని – నిలువరించలేవు నేరాన్ని
అడ్డుకోగలదు మనసును – అంతరాత్మ ఒక్కటే'

## THE BITS
154

స్త్రీ అందాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని, అనుభవించి, ఆనందించి, అనుభూతి అనుభవాన్ని పొందడం పురుషార్ధమేనా? అలా అయితే, స్త్రీ, తానుగా, తనకోసం చేయవలసింది ఏమీ లేదా? పురుషునికి కావలసిన వాటిని అందించి, లేదా ప్రసాదించి, తరించినట్లు అనుకోవడమేనా స్త్రీ చేయవలసింది. తనకోసం స్త్రీకి ఏమీ అక్కర్లేదా అంటె, స్త్రీ ప్రేమ స్వరూపిణి, కనుక, త్యాగమే ప్రేమ తత్వం కనుక, స్త్రీకి యివ్వడంలోవున్న తృప్తి, తీసుకోవడంలో వుండదనే, అర్ధం చెప్పి, స్వార్ధాన్ని సాధించుకోవడం మాత్రం పురుషన్యాయం కాదు.

స్త్రీ ఆకారం ప్రకృతి; అహంకారం ముఖ్యంగా పురుష వికారం. వీటికి అతీతమైనదే ప్రేమతత్వం. అదే ప్రేమానుభూతి!

కాదు ప్రేమ – కాముకలకు
ఉంటే మనసు – అది కోరికే
లేదు కోరిక – ప్రేమలో’

కిరీట ధారియై, సింహాసనాన్నధిష్ఠించిన వ్యక్తి తన యిష్టానుసారం ప్రజలను ఆజ్ఞాపించగలిగినట్లు.

ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థికి, లభించిన లేక లాభించిన ఒకే ఒక ఓటు, మెజారిటీ అయినా, ఓడిపోయిన వ్యక్తికి పోలైన వేలు లేదా లక్షల ఓట్లు ప్రజాసమ్మతిని వమ్ము చేయగలిగినట్లు..........

ఒక పార్లమెంటు నియోజకవర్గంలో (వచ్చిన మెజారిటీ ఎంతైనా కావచ్చు) గెలుపొందిన వ్యక్తి, ప్రధాన మంత్రి పదవి లభిస్తే, దేశ ప్రజలందరికీ వర్తించే (శాసించే) చట్టాలను చేయించగల అధికారం లభిస్తోంది, ప్రజాస్వామ్యంలో! రాచరిక బ్రాండ్ ప్రజాస్వామ్యమా యిది, ప్రజల ప్రజాస్వామ్యమా.

'ఒకరి హక్కు మరొకరిని తక్కువ చేయదు, చేయరాదు

బాధ్యత తప్పుదారి తుప్పల మార్గం చూపదు
బాధ్యతలేని హక్కు – నీరులేని బావి
హక్కులేని బాధ్యత – తావిలేని పూవు'

# THE BITS
## 156

సినిమాలు (మీడియా) చెరిచాయి, సభ్యతా సంస్కృతులను! హైటెక్ పెంచుతోంది 'తిక్క' మెంటాలిటీని.....! వెరిశి వ్యవస్థ చేరుతోంది విచ్చల విడి రొచ్చు నాగరికతలోకి. ఆడ మగ (వయసు వావి వరుస వదిలేసి) మత్తుతో మనసులను మొద్దుపరచుకొని, మానవ లక్షణాలను వదిలేసి, పశుమృగాలే మెరుగనిపించే రీతిలో, భావి పౌరుల తయారీ జరుగుతోంది; వ్యవస్థని, ఆది సమాజం వైపు నెట్టివేయడం జరుగుతోంది?

'కుర్రకారు – కట్టుతప్పి<br>
ముసలితనం – పట్టుపోయి<br>
నడిమికారు – సడలిపోతే<br>
సమాజ సత్తువ – సత్తుగిన్నె తూకమే !'

# THE BITS

157

ప్రతి జీవికి 'ఆకలి' జన్మ సహజతే! అలాగే, దానిని తీర్చుకునే ప్రయత్నం కూడా అంతే తప్పని సరి! అయితే, అందుకు జరిగే కృషి కర్మలో, ఆయా జీవుల భిన్నత వుంటుంది.

జీవి పుట్టుకకు కారణమైన ప్రకృతి, దాని 'ఆకలి'ని తీర్చడానికి (బ్రతుకు అవసరమైన) కావలసిన సహజ వనరులను కలిగివుంది. పుట్టడానికి స్వేచ్ఛ వున్నట్లే (కుటుంబ నియంత్రణ సంగతి అలా వుంచితే) ప్రకృతి వనరులను ఉపయోగించుకునే స్వేచ్ఛ (నియంత్రణకు లోబడి) మానవులందరికీ వుంటే, ఆకలి సమస్య అంతగా వేధించదు.

మానవుల స్వార్థం అతిగా హద్దు మీరి, ఆస్తి, సంపద పేరుతో, ప్రకృతి వనరులు వ్యక్తి స్వామ్యం కావడంతో, అలా చేయలేని, అత్యధికులు 'ఆకలి'తో, దారిద్ర్యంలో, అజ్ఞానంతో, బాధపడవలసి వస్తోంది; కమ్యూనిజం-సోషలిజం-వగైరా ఇజాలు యిందుకు ఎంత వరకు ఉపకరిస్తాయో మరి!

'అందరికీ జరగాలి – ఆర్థిక న్యాయం
అందరికీ చెందాలి – దేశ సంపద
అది అవసరాలు తీర్చాలి – ఆసరాగ నిలవాలి
తరాల కోసం తరగని ఆస్థి – వద్దు
హద్దు ఉండాలి – వారసత్వానికి'